

నేటి దినపత్రిక
# సూర్య

శనివారం
10 ఫిబ్రవరి
2024
పేజీలు 12

ప్రకాశం
బాపట్ల




# ఆఫీస్ బాయ్.. దర్శి ఇన్‌ఛార్జా?!

**దర్శిలో ఓటమికి కేరాఫ్ అడ్రస్ టిడిపి - క్యాడర్‌ను పట్టించుకోకపోవడం శాపమే - అయ్యో.. ఆఫీస్ బాయ్ పర్యవేక్షకుడా..**

**యువగళం పేరిట భారీగా డబ్బు వసూళ్లు - మేం స్వచ్ఛందంగా వస్తే డబ్బులెందుకు వసూళ్లు - అడిగితే సమాధానం కరవు**

**దర్శిలో ముక్కచెక్కలుగా టిడిపి - మీటింగ్‌లకు పిలవరు.. వస్తే ఎందుకొచ్చారంటారు - పార్టీ బలోపేతం లేదు.. భవిష్యత్తు గ్యారంటీ లేదు**

**బీసీ నాయకులు, ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు నూకసానిపై చిన్నచూపు - టిడిపిని నమ్మి బరిలో దిగితే జనసేనకు తూర్పు దిక్కే**

**టిడిపి కేంద్ర కార్యాలయం నియమించిన వ్యక్తులతో పాతాళానికి దర్శి టిడిపి - 30 ఏళ్లుగా తెదేపాకు అండగా నారపుశెట్టి కుటుంబం**

**ఏమాత్రం పట్టించుకోని తెదేపా అధినాయకత్వం**

దర్శి, మేజర్‌న్యూస్: అతను రాజకీయ నాయకుడు కాదు.. ఆ నియోజకవర్గంతో ఎలాంటి సంబంధాలు లేవు.. అక్కడ ఎవరితో పరిచయాలు లేవు.. కానీ పెత్తనం చేస్తాడు.. అడిగితే సెంట్రల్ ఆఫీస్ అంటాడు.. అంటే ఆ ఆఫీస్‌లో బాయ్ అని అర్థం.. టిడిపి అధిష్టానం అసెంబ్లీలో అడుగుపెట్టేందుకు యుద్ధమే చేస్తుంటే.. ఇక్కడ టిడిపి అధిష్టానం తమ క్యాడర్‌ను పట్టించుకునేందుకు నాయకుడిని కాకుండా ఆఫీస్ బాయ్‌ను నియమించారు.. టిడిపికి బాస్‌లేని ప్రాంతంలో తమకు టిడిపి అండ ఉందని జనసేన దర్శి నియోజకవర్గంపై ఉగ్రూతలూగుతుంది. వాస్తవాన్ని గ్రహిస్తే దర్శిలో టిడిపికి క్యాడర్ ఉన్న వారిలో గ్రామగ్రామాన గ్రూపులున్నాయి. 30 ఏళ్లుగా నారపుశెట్టి కుటుంబం టిడిపికి అండగా ఉన్నా అధిష్టానం పట్టించుకోవడం లేదు. ఎవరున్నా లేకపోయినా ఏ సమస్య వచ్చినా అందుబాటులో ఉంటూ పార్టీ క్యాడర్‌ను నారపుశెట్టి కుటుంబమే కాపాడుకుంటూ వస్తోంది. బయటి వ్యక్తుల ప్రమేయంతో టిడిపిపై ప్రజల్లో నమ్మకం లేకపోవడం.. ఎన్నికలకు ఒక నెల ముందు టిక్కెట్ కేటాయిండం వంటి సమస్యలతో టిడిపి దర్శిలో నిత్యం ఓటమికి అలవాటు పడిపోయింది.

### దర్శిలో ఓటమికి కేరాఫ్‌గా టిడిపి

దర్శి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ పరిస్థితి దిగజారుడుగా మారింది. టిడిపిని నమ్ముకున్న జనసేన నష్టపోయే పరిస్థితులు ఏర్పడ్డాయి. దర్శి నియోజవకర్గంలో టిడిపికి క్యాడర్ ఉన్నప్పటికీ టిడిపి



అధిష్టానం ఏనాడు అక్కడి వర్గీయుల సమస్యలు తెలుసుకోవడం కానీ వారిని సమన్వయం చేసి ముందుకువెళ్లడం చేయకపోవడంతో అనేక సార్లు ఓటమిని టిడిపి చవిచూడాల్సి వచ్చింది. దీనికి కారణం స్థానిక నాయకులకు అధిష్టానం నుంచి ఆదరణ లభించకపోవడంతో నెలల వారీగా ఇన్‌చార్జ్‌లు మారిపోతుండటంతో దర్శి టిడిపిలోని నాయకులు, కార్యకర్తల పరిస్థితి సంకటంగా మారింది. చివరికి టిడిపి కేంద్ర కార్యాలయానికి చెందిన వ్యక్తిని ఇన్‌చార్జ్‌గా నియమించారంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థమవుతుంది. ఇదే సమయంలో సామాజికవర్గంగా కాపులు అధికంగా ఉండటంతో దర్శి తమకు కావాలని జనసేన అడుగుతున్న తరుణంలో జనసేన నష్టపోయే పరిస్థితులు ఉన్నాయి. దీనికి కారణం తొలి నుంచి టిడిపిని బలోపేతం

మిగతా 3లో



**పోర్టు నిర్వాసితుల కోసం**

# ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డి నిరాహార దీక్ష

**ఆదివారం నుంచి నిరాహార దీక్షలు**

**సోమవారం నుంచి దీక్షలో పాల్గొననున్న ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డి**

**అధికారులు నిర్లక్ష్యం, మొండివైఖరిని ఖండించిన ఎమ్మెల్యే**

**ఇది ఒక గ్రామ సమస్య కాదు మన ప్రాంత అభివృద్ధికి చెందినది**

**రోజుకో గ్రామం చొప్పున దీక్షలకు మద్దతు ఇవ్వాలి**

కందుకూరు, మేజర్‌న్యూస్: రామాయపట్నం పోర్టు నిర్వాసితుల ఆందోళనకు మద్దతుగా నిరాహార దీక్షలో కూర్చుంటానని ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి పేర్కొన్నారు. గత ఐదు రోజులుగా పోర్టు నిర్వాసితులు తమ సమస్యల పరిష్కారం కోసం ఆందోళన చేస్తున్నారు. ఇందులో భాగంగా శుక్రవారం వారి ఆందోళనకు మద్దతు తెలిపిన ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డి మాట్లాడుతూ ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో అధికారులు చూపిస్తున్న నిర్లక్ష్యానికి నిరసనగా, అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన కర్లపాలెం వాసుల న్యాయపరమైన డిమాండ్లను, హామీలను అధికారులు తుంగలో తొక్కి తప్పిదాలు చేయడం వలన గ్రామస్థుల నిరసనకు దిగేలా చేసిందన్నారు. నిర్వాసితుల సమస్యలను వెంటనే పరిష్కరించని పరిస్థితుల్లో శాంతియుతంగా జరుగుతున్న కార్యక్రమాన్ని మరో విధంగా మరలించే విధంగా అధికారులు చేయవద్దని కోరారు. ఐదు రోజుల నుంచి నిరసన తెలుపుతున్న అధికారులు వారికి ఏమీ పట్టనట్లుగా పనిబాగా జరిగితే ఇది తమ వల్లే జరిగిందని పని జరగనప్పుడు వారి అసమర్థత, నిర్లక్ష్యం వలన పనులు వేరొకరిపై నెట్టే విధానాన్ని విడనాడాలని చెప్పామన్నారు. ఆదివారం నుంచి దీన్ని తీవ్రతరం చేసేందుకు ఎంపిపి ఆధ్వర్యంలో నిరాహార దీక్షను చేపట్టడం జరుగుతుందన్నారు. సోమవారం నుంచి తాను కూడా నిరాహార దీక్షలో పాల్గొంటానని ఎమ్మెల్యే తెలిపారు. ఇది గ్రామ సమస్య కాదని ఈ ప్రాంత అభివృద్ధికి చెందినదని తెలిపారు. ఈ నిరసన కార్యక్రమానికి అందరు భారీ ఎత్తున తరలిరావాలని దీనికి సంఘీభావం తెలిపి పనిని సాధించుకునేలా ముందుకు రావాలన్నారు. కేవలం కర్లపాలెంవాసులే కాకుండా ప్రతిరోజుకొక గ్రామం చొప్పున ఈ దీక్షకు మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. అధికారులు నిర్లక్ష్యాన్ని, మొండి వైఖరిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు.

## వైకాపా నుంచి తెదేపాలోకి భారీగా వలసలు

**అరుంధతికాలనీ నుంచి భారీగా చేరికలు**

**పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే స్వామి**



**జగన్ ప్రభుత్వం అరాచకంపై**

# లోకేష్ 'శంఖారావం'

**11 నుంచి ఉత్తరాంధ్రలో యువనేత పర్యటన**

**రోజుకు 3 నియోజకవర్గాల్లో క్యాడర్‌తో సమావేశాలు**

**యువగళం స్ఫూర్తితో శంఖారావయాత్ర**

**తెదేపా బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, ఎమ్మెల్యే ఏలూరి**

పర్చూరు, మేజర్ న్యూస్: సీఎం జగన్మోహన్ రెడ్డి అరాచక పాలనపై ప్రజా చైతన్యమే లక్ష్యంగా సాగిన చారిత్రాత్మక యువగళం స్ఫూర్తితో యువనేత లోకేష్ ఈనెల 11వతేదీ నుంచి "శంఖారావం" యాత్రకు శ్రీకారం చుట్టనున్నట్లు తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు పేర్కొన్నారు. ప్రజా సమస్యలపై శంఖారావం పూరిస్తూ... అరాచక పాలనపై సమరభేరి మోగిస్తూ ఎన్నికలకు పార్టీ కేడర్ ను కార్యోన్ముఖులను చేసే దిశగా యాత్ర సాగుతుందని ఎమ్మెల్యే ఏలూరి తెలిపారు.



శ్రీకాకుళం జిల్లా ఇచ్ఛాపురం నుంచి ప్రారంభం కానున్న శంఖారావం యాత్ర ప్రతిరోజూ 3 అసెంబ్లీ నియోజకవర్గాల్లో సాగుతుందన్నారు. 11 రోజులపాటు 31 అసెంబ్లీ నియోజకవర్గాలను కవర్ చేస్తూ ఈ యాత్ర సాగనుంతుందన్నారు. ప్రభుత్వ వైఫల్యాలు,

మిగతా 3లో

# ప్రభుత్వ ఉద్యోగులందరూ సామాజిక స్పృహతో పనిచేయాలి: కలెక్టర్



బాపట్ల,మేజర్‌న్యూస్: ప్రభుత్వ సేవలు ప్రతి ఒక్కరికి అందించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. బాపట్ల జిల్లాలోని 70 గ్రామాలలో గ్రామదర్శిని కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. చీరాల వాడరేవు గ్రామంలో జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో విస్తృతంగా పర్యటించారు. ఆ గ్రామంలో అంగన్ వాడి కేంద్రం, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, వై.ఎస్.ఆర్ గ్రామీణ ఆరోగ్య కేంద్రం, రైతు భరోసా కేంద్రం, జగనన్న కాలని, గ్రామ సచివాల యాలను శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. గ్రామీణ ప్రాంతాలలో విధులు నిర్వహించే అధికారులు, ఇతర సిబ్బంది సామాజిక స్పృహతో పనిచేయాలని కలెక్టర్ అన్నారు. అట్టడుగు వర్గాలకు సైతం ప్రభుత్వ సేవలు అందించే బాధ్యత ప్రభుత్వ ఉద్యోగులందరిపై ఉందన్నారు. విద్యా, వైద్యం, స్థిరనివాసం, తాగునీరు వంటి అవసరాలు ప్రతి ఒక్కరికి చేరువయ్యేలా చూడాలన్నారు. వాడరేవు ప్రభుత్వ ఉన్నత పాఠశాలను కలెక్టర్ తనిఖీ చేశారు. అక్కడ నిర్మిస్తున్న పది అదనపు తరగతి గదులు, నిధులు లేక అర్ధాంతరంగా నిలిచిన భవన నిర్మాణాలను ఆయన పరిశీలించారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. రక్తహీనత నివారణ, నులిపురుగులు లేకుండా జీర్ణాశయం ఆరోగ్యంగా ఉండటానికి తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. చేతులు శుభ్రంగా కడుక్కోవాలని విద్యార్థులకు అవగాహన కల్పించారు. యూనిఫామ్, పుస్తకాలు, నోట్ బుక్స్, షూలు పంపిణీపై విద్యార్థులను వివ రాలు అడిగి తెలుసుకున్నారు. వంటగది లేకపోవడం, ఏజెన్సీ నిర్వాహకులు బయట నుంచి తెచ్చి పెట్టడంపై అసహనం వ్యక్తం చేశారు. మరుగుదొడ్లు శుభ్రతగా లేకపోవడంతో ప్రధానోపాధ్యాయురాలికి మెమో ఇవ్వా లని ఎంఈఓ ను ఆదేశించారు. అంగ న్వాడి కేంద్రంలో ఏడాదిన్నరగా కార్యకర్త లేకపోవడంపై అసహన వ్యక్తం చేశారు.ఎప్పటికప్పుడు చిన్నారుల ఆరోగ్య పరిస్థితిని పరిశీలించాలన్నారు. గ్రామీణ ఆరోగ్య కేంద్రంలో వైద్యులు, ఏఎన్ఎం లు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు.ఫ్యామిలీ డాక్టర్ విధానం పక్కాగా అమలు చేయాలన్నారు. నూతన భవనాన్ని త్వరగా నిర్మించేలా అధికారులు పర్యవేక్షించాలన్నారు. ప్రభుత్వ పథకాలపై రైతులకు అవగాహన కల్పిస్తూ అన్ని సేవలు అందుబాటులో ఉంచాలన్నారు. సచివాల యం ద్వారా అన్ని సేవలు ప్రజలకు చేరాలన్నారు. కుల, నివాస ధ్రువీకరణ పత్రాలు పంపిణీ చేయ కుండా సచివాలయంలో ఉంచడంపై కలెక్టర్ ఆరా తీశారు. సంబంధిత వి ఆర్ ఓ కు ఛార్జ్ మెమో ఇవ్వా లని ఆదేశించారు. ముగ్గురు సచివాలయ సిబ్బంది సెలవులో ఉండడంపై అసహన వ్యక్తం చేశారు. సచివాలయాల సిబ్బందికి సెలవులు రద్దు చేయాల న్నారు. జగనన్న కాలనీలో గృహ నిర్మాణాలు వేగంగా పూర్తి అయ్యేలా లబ్ధిదారులను చైతన్య పరచాలన్నారు. నిర్మాణం చేస్తున్న వారికి బిల్లులు ఆపకుండా తక్షణమే చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో చీరాల ఆర్డిఓ సూర్యనారాయణ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎస్. విజయమ్మ, అధికారులు పాల్గొన్నారు.

## శివాలయంలో కొనసాగుతున్న చద్ది కార్యక్రమం



కర్లపాలెం, మేజర్‌న్యూస్:కర్లపాలెం అగ్రహారంలోని శ్రీ గంగా గౌరీ సమేత బదరి కేదారేశ్వరస్వామి శివాలయం లో మాల ధరించిన స్వాములకు చద్ది కార్యక్రమం చేరుకొంది.ఈ సందర్భంగా అష్టోత్తర శతనామ పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అట్ల హరిబాబురెడ్డి, సరోజిని దంపతుల మనవడు నవనీత్ రెడ్డి పుట్టినరోజు రోజు పురస్కరించుకుని ప్రత్యేక పూజలు చేశారు.పూజ కార్యక్రమంలో హరిబాబురెడ్డి దంపతులు పాల్గొని స్వాములకు చద్ది అందించారు.

## విలేకరి కుమార్తె పెళ్లి వేడుకలలో వేగేశన



కర్లపాలెం,మేజర్‌న్యూస్: కర్లపాలెం షాదీఖానాలో పిట్టల వానిపాలెం ఆంధ్రజ్యోతి రిపోర్టర్ షేక్ నాగూర్ భాష కుమార్తె వివాహ వేడుకల్లో బాపట్ల తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వేగేశన నరేంద్ర వర్మ శుక్రవారం పాల్గొని వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియ జేశారు. ఆశీర్వదించిన వారిలో జెడ్పీటీసీ పిట్ల వేణుగో పాల్ రెడ్డి, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు భూపతి రావు, మాజీ ఎంపీటీసీ షేక్ బాజీ, వసంత్ రెడ్డి, వెంకట రామ రాజు (బొట్టురాజు) ,తాతా లీలవరప్రసాద్, నక్కల వెంకట స్వామి ,బొడ్డుకురి విజయ, షేక్ జిలానీ,షేక్ మస్తాన్, చంద్రశేఖర్ రెడ్డి, తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఏనుగు పాఠం బోధించిన జిల్లా కలెక్టర్



బాపట్ల మేజర్ న్యూస్ బాపట్ల జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా తెలుగు భాష ఉపాధ్యాయుడయ్యారు. వాడరేవులోని ఒక పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల సౌకర్యాలను పరిశీలించారు. తరగతి గదిలో కొద్దిసేపు తెలుగు పాఠం చెప్పారు. మంచి క్రమశిక్షణ అల వర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు.కష్టపడి చద వటమే ఇష్టంగా పెట్టుకుంటే భవిష్యత్తులో మంచి ఫలి తాలు సాధించవచ్చని కలెక్టర్ ఉద్బోదించారు. పాఠశాల లో విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలపై ఆరా తీశారు.

## కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ టికెట్ కోసం వినతి పత్రం అందించిన దేవరాజ్



బాపట్ల,మేజర్‌న్యూస్: విజయవాడలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బాపట్ల నియోజకవర్గం శాసనసభ టికెట్ అభ్యర్థిత్వం కోసం నమోదు అప్లికేషన్ పత్రాలు వార్ రూమ్ ఛైర్మన్ వేగి వెంకటేష్ కి అందజేసిన బాపట్ల కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు ధోనెపూడి దేవరాజ్. దేవరాజ్ అభ్యర్థిత్వాన్ని బలపరుస్తూ రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నూనె పవన్ తేజ, రాష్ట్ర యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బన్నీ, గుంటూరు జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు కట్ట జోహార్ బాబు వెంట ఉన్నారు.

## ఈ కేవైసీ ఈనెల 15 లోపు చేయించుకోవాలి



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో భట్టిప్రోలు మండల వ్యవసాయ సలహా మండలి సమావేశం శుక్రవారం ఎంపీపీ దావూరి వెంకట లలితామల్లేశ్వరరావు అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి జి మీరయ్య మాట్లాడుతూ 2023-24 రబీ సీజన్ కు గాను ఈ పంట నమోదు కార్యక్రమం జరుగుతుందని తెలిపారు.రైతులకు ప్రభుత్వం ద్వారా వచ్చే పథకాలన్ని ఈ పంట నమోదు చేయించుకుంటేనే వర్తిస్తాయని,లేనిచో నష్టపోతారని,కావున ఈ పంట నమోదు కార్యక్రమం తప్పకుండా అందరు రైతులు చేయించుకోవాలని తెలియజేశారు.ఈ పంట నమోదు మరియు ఈ కేవైసీ నమోదుకు ఈనెల15వ తేదీ ముగింపు అవుతుంది,కావున అందరు రైతులు ఫిబ్రవరి 15వ తేదీ లోపు ఈ క్రాప్,ఈ కేవైసీ చేయించుకోవాలని తెలియజేశారు. అపరాల పైర్లు మినుము,పెసర కు పల్లాకు తెగులు సోకుతున్నదని, నివారణకు ఎట్రా మీపిడ్ యకరాకు 50 గ్రాములు చొప్పున రెండు దఫాలుగా పిచికారి చేయాలని రైతులకు సూచించారు.రైతు భరోసా కేంద్రంల లో ఎరువులు అందుబాటులోఉన్నాయని,అవసరమైన రైతులు,ఎరువులు పొందవచ్చని,ఆయనఈ సందర్భంగా తెలియజేశారు.ఈ సమావేశంలో మండల వ్యవసాయ సలహా మండలి సభ్యురాలు, జడ్పిటిసి తిరువీధుల ఉదయ భాస్కరి బాలాజీ,వి ఏ ఏ లు పాల్గొన్నారు.

## బాపట్ల శాసనసభ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తానన్నా డాక్టర్ చార్వాక



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం నారా చంద్ర బాబు నాయుడు కళాక్షేత్రం ప్రాంగణంలో అంటరానితనం నిర్మూలన పోరాట సమితి అధ్యక్షులు డాక్టర్ చార్వాక నిర్వహించిన పత్రిక సమావేశంలో బాపట్ల నియోజకవర్గం నుండి 2024 సార్వత్రిక ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తానని ప్రకటించారు. బాపట్ల అత్యధిక ఓట్లు కలిగిన ఎస్సి,ఎస్టీ, బి సి, మైనార్టీల తరుపున గత మూడు దశబ్దలుగా పనిచేస్తున్న నేను, నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ 1994 న బి ఎస్ పి తరుపున అనేక కార్యక్రమాలు చేపట్టి,బాపట్ల నియోజకవర్గం లోని అన్నివర్గాల ప్రజలకు జరిగే అన్యాయాలకు భాధితుల పక్షాన పోరాటం చేస్తున్నానని చెప్పారు. బాపట్ల ప్రజలు భిన్న పార్టీ లను గెలిపిం చుకున్న అభివృద్ధి సూన్యమేనని అన్నారు. రానున్న ఎన్నికల నేపథ్యంలో తను కూడా స్వతంత్ర అభ్యర్థి గా పోటీ చేయాలనే ఆలోచన కలిగివున్నాని ప్రజలు ఆశీర్వ ధించాలని మీడియా ముఖంగా కోరారు. ఈ కార్యక్రమం లో మాల మహానాడు రాష్ట్ర అధికార ప్రతినిధి శీలం రోజన్ బాబు, మాల మహానాడు బాపట్ల జిల్లా యువజన అధ్యక్షుడు మంచాల ఆనంద్ ఎరుకుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు మోహన్ ధర్మ దళిత గిరిజన పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు కొండారెడ్డి వెంకటేష్, ఏబీఎఫ్ఎంఎస్ కస్టూడియన్ దుడ్డు ప్రసన్న బాబు, తగరపు రవికుమార్, ఏ ఎన్ పి ఎస్ నాయకులు కుమ్మరి సాంగిల్ ధనరాజ్ మహిళా నాయకురాలు దాసరి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా కేంద్రాలు ప్రజలకు రైతులకు సంజీవనులు: ఎంపీటీసీ తాండ్ర



కర్లపాలెం,మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం నల్లమోతు వారిపాలెం గ్రామ రాధాకృష్ణ నగర్ లోని రైతు భరోసా కేంద్రం లో ఏర్పాటు చేసిన జాతీయ ఆహార భద్రత మిషన్ కార్యక్రమంలో ఆసెగ్మెంట్ ఎంపీటీసీ సభ్యులు బాపట్ల జిల్లా మాజీ సైనిక సంక్షేమ సంఘం అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు బాపట్ల ఏ డి ఏ లక్ష్మి , కర్లపాలెం మండల వ్యవసాయాధికారి సుమంత్ లతో కలిసి పాల్గొని గ్రామంలోని రైతులకు కేంద్ర ప్రభుత్వం సబ్సిడీ పై అందజేస్తున్న ఎరువులు ట్రైకో డర్మా , ఎల్లో స్టిక్స్ ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీటీసీ తాండ్ర మాట్లాడుతూ, సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి ఏర్పాటు చేసిన రైతు భరోసా కేంద్రాలు గ్రామాలలోని ప్రజలకు రైతుల పొలాలకు సంజీవనులుగా పని చేస్తున్నాయని కొనియాడారు. రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేయటం వలనే పెద్ద పెద్ద వ్యవసాయ అధికారులు కూడా గ్రామ స్థాయి లో రైతులకు అందుబాటులో ఉంటూ, రైతుల వ్యవసాయ అభివృద్ధి లో కీలకపాత్ర పోషిస్తున్నారు అని తెలియ జేశారు. ఈరోజు జాతీయ ఆహార భద్రత మిషన్ లో భాగంగా తన సెగ్మెంట్ లోని రైతులకు పంట దిగుబడు ల గురించి అదే విధంగా పంటలకు వాడే ఎరువుల గురించి శిక్షణా కార్యక్రమం ద్వారా ప్రజలకు అవగాహన కల్పించి, రైతులను చైతన్యవంతులుగా తీర్చిదిద్దుతున్న వ్యవసాయ అధికా రులకు ధన్యవాదాలు తెలిపారు. వ్యవసాయ అధికారులు సూచించిన సలహాలను సూచనలను పాటించి పంట దిగుబడి పెంచుకొనే విధంగా రైతులు కృషి చేస్తే మంచి ఫలి తాలు వస్తాయి అని రైతులకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమం లో ఆర్ బి కే సిబ్బంది, గ్రామస్తులు మరియు రైతులు పాల్గొన్నారు.

## సమాజ్ వాదీ పార్టీ క్యాలెండర్ ఆవిష్కరించిన గొర్ల శ్రీనివాసరావు



బాపట్ల, మేజర్‌న్యూస్ ఆంధ్రప్రదేశ్ సమాజ్ వాదీ పార్టీ రాష్ట్ర కార్యాలయం ఖాజా టోల్ గేట్ వద్ద బాపట్ల జిల్లా సమాజ్ వాదీ పార్టీ అధ్యక్షులు మేధ శ్రీనివాస రావు ఆధ్వర్యంలో నూతన సం వత్సర క్యాలెండర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సమాజ్ వాదీ పార్టీ జాతీయ నాయకులు బొట్టా మధు. డాక్టర్ ఆలా వెంకటేశ్వర్లు.పిన్నబోయిన శ్రీనివాస్, ప్రముఖ న్యాయవాది లంబు సాంబయ్య యాదవ్, మద్దికాయల వెంకట లక్ష్మణ్ (గ్లోబల్ డయాగ్నోసిస్),టి.పి.యాదవ్, మానవహక్కుల సభ్యులు కమలాకర్, ఆర్ధల బాజీబాబు, సమాజ్ వాదీ పార్టీ నాయకులు కార్య కర్తలు పాల్గొన్నారు.

## పామూరు ఎస్సై ను కలిసిన పందిటి హరీష్



పామూరు, మేజర్‌న్యూస్: పామూరు నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన ఎస్సై సైదుబాబు ను తెలుగుదేశం పార్టీ ఆర్యవైశ్య యువత పందిటి హరీష్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. లింగసముద్రం నుంచి బదిలీ మీద పామూరు వచ్చిన సందర్భంగా శుక్రవారం పోలీస్ స్టేషన్ లో కలిసి శాలవాలతో సన్మానించారు. పార్టీలకతీతంగా క్రమబద్ధంగా పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తడికమళ్ళ సుబ్బారావు, మెంటా నరసింహారావు, పెసల నరసింహారావు, సోమిశెట్టి బ్రదర్స్, మొగుళ్లూరి మధు పాల్గొన్నారు.

# ఆఫీస్ బాయ్.. దర్శి ఇన్‌ఛార్జా?!

**మొదటి పేజీ తరువాయి** చేయకపోవడం, చెప్పుకోదగ్గ నాయకులు టిడిపిలో లేరు. కేవలం కాపు సామాజికవర్గంపై ఆధారపడి జనసేన బరిలోకి దిగితే ఇప్పటివరకు ఓటమికి కేరాఫ్‌గా ఉన్న టిడిపి స్థానం జనసేనకు లభించనుంది.

**క్యాడర్‌ను పట్టించుకోకపోవడమే శాపం**

1999లో నారపుశెట్టి శ్రీరాములు తరువాత ఉప ఎన్నికల్లో నారపుశెట్టి పాపారావు పోటీ చేశారు. 1999లో వేమా సుబ్బారావు టిడిపి తరపున పోటీ చేసి ఓడిపోయారు. 2004లో కదిరి బాబురావు టిడిపి పక్షాన పోటీ చేసి ఓటమి రుచి చూశారు. 2009 ఎన్నికల్లో దర్శిని గెలవాలని టిడిపి ఎన్‌ఆర్‌ఐ మన్నం వెంకటరమణను రంగంలోకి దించినా ఓటమి వెంటాడింది. రాష్ట్ర విభజన అనంతరం జరిగిన 2014 ఎన్నికల్లో ఎమ్మెల్సీగా ఉన్న శిద్దా రాఘవరావు టిడిపి తరపున గెలిచారు. 2019లో కదిరి బాబురావు మరలా పోటీ చేసిన ఓటమినే టిడిపి తరపున చవిచూడాల్సి వచ్చింది. 2019 ఎన్నికల తరువాత కోవిడ్ ప్రభావం ప్రభుత్వం మారడంతో రెండేళ్ల పాటు టిడిపి అధిష్ఠానం దర్శిలోని టిడిపి నాయకులు, కార్యకర్తలను పట్టించుకోలేదని వాస్తవం. అనంతరం ఏడాదికాలం కోఆర్డినేటర్‌గా పమిడి రమేష్‌ను నియమించారు. ఆ సమయంలో రమేష్ దర్శి టిడిపిని గాడిలో పెట్టారు. అంతేకాకుండా పమిడి కోఆర్డినేటర్‌గా ఉన్న సమయంలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో రాష్ట్రంలోనే అనంతపురంలో జెసి ప్రభాకర్‌రెడ్డి, దర్శిలో టిడిపి మాత్రమే గెలిచాయి. పమిడి టిడిపిని వదిలిన తరువాత బిసి జనార్ధన్‌రెడ్డికి దర్శి పర్యవేక్షణ అప్పగించారు.

**అయ్యో.. ఆఫీస్ బాయ్ పర్యవేక్షకుడా..**

దర్శిలో తమకు చెందిన వ్యక్తి ఉండాలని భావించిన పార్టీ పెద్దలు టిడిపి కేంద్ర కార్యాలయానికి చెందిన ఒకరిని దర్శిలో పార్టీ బాధ్యతల పర్యవేక్షణకు నియమించారు. అయితే సదరు వ్యక్తి దర్శి పార్టీని పర్యవేక్షణ ప్రారంభించినప్పటి నుంచి దర్శిలో టిడిపి పరిస్థితి పెనం నుంచి పొయ్యిలో పడినట్లుగా మారింది. పార్టీ కార్యాలయం నుంచి వచ్చిన వ్యక్తి, మరికొందరు తామే పార్టీ ఇన్‌చార్జ్‌లమని ప్రకటించుకున్నారు. పార్టీ వర్గీయుల నుంచి డబ్బు వసూళ్లకు తెరలేపారు. ఇటీవల దర్శిలో జరిగిన నారా లోకేష్ యువగళం పాదయాత్రకు టిడిపి వర్గీయులు ఐదు మండలాల్లోని 97 పంచాయతీల నుంచి స్వచ్ఛందంగా ముందుకు వచ్చి లోకేష్‌కు తమ మద్దతును తెలిపారు. కానీ పార్టీ కార్యాలయం నుంచి వచ్చిన వ్యక్తులు తమకు నచ్చిన వారి పేర్లను పార్టీ అధిష్ఠానానికి పంపి మండల అధ్యక్షులుగా ప్రకటించారు. వారి తరువాత ఎలాంటి కమిటి కాని అనుబంధ సంఘాల కమిటీలు కాని అధికారికంగా భర్తీ చేయకుండా కమిటీలో పేరు ఉండాలంటే బేరసారాలకు తెరలేపారని పార్టీ వర్గీయులు అంటున్నారు.

**మేము స్వచ్ఛందంగా వస్తే డబ్బులెందుకు వసూళ్లు**

నారా లోకేష్ యువగళం పేరిట కేంద్ర పార్టీ కార్యాలయం నుంచి దర్శి ఇన్‌చార్జ్‌లుగా నియమితులైన ఆఫీస్ బాయ్స్ భారీ మొత్తంలో డబ్బులు వసూలు చేశారు. యువగళం అనంతరం పలువురు టిడిపి వర్గీయులు అన్ని పంచాయతీల నుంచి తాము స్వచ్ఛందంగా యువగళానికి వస్తే వసూలు చేసిన డబ్బులు ఏం చేశారని ప్రశ్నిస్తే ఆఫీస్ బాయ్స్ వద్ద సమాధానం లేదు. వసూలు చేసిన డబ్బులు కేంద్ర పార్టీ కార్యాలయానికి పంపామని అందులో 14 లక్షలు ఉన్నాయని తమకు అవసరమైనప్పుడు ఇస్తారని క్యాడర్‌ను బుజ్జగిస్తున్నారు. ఇప్పటికే టిడిపి అధిష్ఠానం తమను పట్టించుకోవడం లేదని క్యాడర్‌ను ఆగ్రహంతో ఉన్న పరిస్థితుల్లో ఈ డబ్బుల వ్యవహారం కూడా అధిష్ఠానంపై నెట్టేందుకు ఆఫీస్ బాయ్స్ ప్రయత్నం చేస్తున్నారు.

**మీటింగ్‌లకు పిలవరు.. వస్తే ఎందుకొచ్చారంటారు**

దర్శి నియోజవకర్గంలోని దర్శి, దొనకొండ, ముండ్లమూరు, తాళ్లూరు, కురిచేడు ఐదు మండలాల్లో టిడిపిలో మండలస్థాయిలో గ్రూపులు, 97 పంచాయతీల్లో ప్రతి పంచాయతీలో టిడిపి క్యాడర్ గ్రూపులుగా విడిపోయింది. ప్రస్తుతం పెత్తనం చేస్తున్న వారు తమకు అనుకూలమైన వారిని మండల పార్టీ అధ్యక్షులుగా నియమించారు. అయితే మండల అధ్యక్షులుగా ఉన్న వారు గ్రూపులుగా ఉన్న వారితో మాట్లాడటం వారిని సమన్వయం చేయకుండా వ్యవహరిస్తున్న కేంద్ర పార్టీ నుంచి నిమమితులైన వారు గ్రూపులను అరికట్టడంలో పూర్తిగా విఫలమయ్యారు. ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షుడిగా ఉన్న నూకసాని బాలాజీ దర్శిలో పార్టీ కార్యక్రమాల్లో పాల్గొంటే కేంద్ర పార్టీ నుంచి నియమితులైన వారు నూకసాని రాకకు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. నూకసానికి ఇక్కడి రాజకీయంతో సంబంధం ఏమిటని క్యాడర్‌లో గందరగోళం సృష్టించే పనిలో కేంద్ర కార్యాలయం నియమించిన వ్యక్తులు ఉన్నారు. ఎవరైన ప్రశ్నిస్తే సస్పెండ్ చేయిస్తామని హెచ్చరికలు చేస్తున్నారు.

**పార్టీ బలోపేతం లేదు.. భవిష్యత్తు గ్యారెంటీ లేదు**

ఎన్నికలకు మరో 70 రోజులు ఉన్న తరుణంలో టిడిపి బలోపేతానికి అధిష్ఠానం చేస్తున్న భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం నియోజకవర్గంలో నామమాత్రంగా సాగుతుంది. ఇప్పటికే టిడిపిని గాడిలో లేకుండా చేయడంతో పాటు ఐటిడిపి, బూత్ కమిటీలను ఎవరిని సంప్రదించకుండా ఎవరో ఒక నాయకుడి చెబితే వారికి ఇవ్వడం పార్టీని నమ్ముకున్న వారికి ప్రాధాన్యత లేకుండా చేస్తున్నారు కేంద్ర కార్యాలయం నుంచి నియమించబడిన వ్యక్తులు. కేవలం సమావేశాల సమయంలో సమావేశానికి రమ్మంటారు కానీ ఎందుకోసం సమావేశం పార్టీ కోసమా లేక పార్టీ నిర్దేశించిన కార్యక్రమం కోసమా అనే స్పష్టత లేకుండా తూతూమంత్రంగా సమావేశం ముగించేయడం పరిపాటిగా మారింది. మూడు దశాబ్దాలుగా టిడిపిని కనిపెట్టుకొని ఉన్న నారాపుశెట్టి పాపారావు, మున్సిపల్ చైర్మెన్ పిచ్చయ్య ఉన్నప్పటికీ వారిని ఏ కార్యక్రమానికి పిలవడం లేదు. స్థానికంగా బలం ఉన్న వీరిని పక్కన పెట్టిన విధంగా తాము ఏది అనుకుంటే అదే జరిగిద్దని తెలుగుదేశం పార్టీని ధ్వంసం చేస్తున్నారని క్యాడర్ వాపోతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో టిడిపిని బలోపేతం చేయకుండా టిడిపిపై నమ్మకంతో జనసేన బరిలో దిగితే ఆత్మహత్యతో సమానంగా పరిస్థితి మారిందని ఇందుకు కారణం ప్రస్తుతం ఉన్న పార్టీ బాధ్యులే అని స్పష్టమౌతుంది. ఈ వ్యవహారంపై టిడిపి స్థానిక నాయకులు అనేక మార్లు టిడిపి అధిష్ఠానం దృష్టికి తీసుకువెళ్లినా ప్రయోజనం లేకుండా పోయింది. ఎన్నికలకు ఒక నెల ముందు అభ్యర్థులను ప్రకటించడం గెలిస్తే నియోజకవర్గంలో ఉంటారు ఓడితే తమ మోహాలు చూడదరని ఏ ధైర్యంతో టిడిపి పక్షాన పనిచేయాలని ఇందుకు కారణం టిడిపి అధిష్ఠానమేఅని టిడిపి వర్గీయులు అంటున్నారు.

## జగన్ ప్రభుత్వం అరాచకంపై లోకేష్ 'శంఖారావం'

**మొదటి పేజీ తరువాయి** దోపిడీ విధానాలను ప్రజల్లో ఎండగట్టడం, అదే సమయంలో వివిధవర్గాలకు భరోసా కల్పిస్తూ అధినేత ప్రకటించిన సూపర్ సిక్స్ కార్యక్రమాలపై ప్రజలను చైతన్యవంతం చేస్తారన్నారు. రానున్న ఎన్నికల్లో అధికార పార్టీ అరాచకాలను ఏవిధంగా ఎదుర్కోవాలనే అంశాలపై లోకేష్ కార్యకర్తలకు దిశానిర్దేశం చేస్తారు. నిరుద్యోగంతో యువత, ధరల పెరుగుదలతో రాష్ట్ర ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. యువనేత లోకేష్ జగన్‌రెడ్డి ప్రభుత్వంలో బాధితులుగా మారిన అన్ని వర్గాల ప్రజలకు పాదయాత్ర ద్వారా నారా లోకేష్ భరోసా ఇచ్చారని గుర్తు చేశారు.యువగళం పాదయాత్రను ఉత్తరాంధ్రలో కొనసాగించాలనుకున్నా టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టో అడ్డంకులు ఎదురయ్యాయనీ వివరించారు.శంఖారావం పార్టీ కార్యకర్తలు నారా లోకేష్ వైపు మరింత చేరువయ్యేలా చేస్తుందన్నారు.

# గుర్రం జాషువాని స్ఫూర్తిగా తీసుకోవాలి



ఒంగోలు, మేజర్‌న్యూస్: గుర్రం జాషువాని స్ఫూర్తిగా తీసుకొని బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి అహర్నిశలు కృషి చేస్తున్నారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి, జిల్లా ఇంఛార్జి మంత్రి మేరుగు నాగార్జున అన్నారు. ప్రకాశం భవనం ప్రాంగణంలో గుర్రం జాషువ సాహిత్య సాంస్కృతిక సేవా సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గుర్రం జాషువ కాంస్య విగ్రహాన్ని శుక్రవారం సాయంత్రం రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి మేరుగు నాగార్జున, రాష్ట్ర పురపాలక మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ శ్రీమతి బూచేపల్లి వెంకాయమ్మ, జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్, గుర్రం జాషువ సాహిత్య సాంస్కృతిక సేవ సమితి అధ్యక్షులు ఉసురుపాటి బ్రహ్మయ్య, కార్యదర్శి ఎండ్లూరి రవి కుమార్‌లతో కలసి ఆవిష్కరించారు. అనంతరం నిర్వహించిన జాషువ సాహిత్య జయభేరి మహాసభలో మంత్రులు శ్రీ మేరుగు నాగార్జున, డా. ఆదిమూలపు సురేష్, జిల్లా పరిషత్ చైర్ పర్సన్ వెంకాయమ్మ, జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ తదితరులు గుర్రం జాషువ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సాహిత్య రంగంలో విశేష కృషి చేసిన శ్రీ శ్రీరామ్ సాగర్, డా. ఎజ్రా శాస్త్రి, డా. నూకతోటి రవి కుమార్, డా. బిద్దిపూడి జయారావ్, శ్రీమతి సింహాద్రి జ్యోతిర్మయి లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి మేరుగు నాగార్జున మాట్లాడుతూ, గుర్రం జాషువ లాంటి మహనీయుని యొక్క విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో భాగస్వాములను చేయడం పట్ల జిల్లా యంత్రాంగానికి, గుర్రం జాషువ సాహిత్య సేవ సమితి వారికి తన కృతజ్ఞతలు తెలియచేస్తూ, కవి సామ్రాట్‌గా చరిత్రలో నిలిచిపోయిన గుర్రం జాషువ రచించిన గబ్బిలం గాని, పిరదౌసి రచనలు చిరస్థాయిగా అందరి మనస్సుల్లో ఇప్పటికీ నిలిచిపోయాయన్నారు. గుర్రం జాషువ వారి ఆలోచనలు, భావాలను ప్రజలందరికీ తెలిసేలా రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలను చేపట్టడం జరుగుచున్నదన్నారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీ ఆదిమూలపు సురేష్ మాట్లాడుతూ, గుర్రం జాషువ లాంటి మహోన్నతమైన వ్యక్తి విగ్రహాన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. పండుగ వాతావరణంలో ఈ రోజు గుర్రం జాషువ విగ్రహాన్ని ఆవిష్కరించుకోవడం ఎంతో ఆనందంగా వుందని, గుర్రం జాషువ గారి ఆలోచనా విధానాలను, భావ జాలాన్ని ప్రతి ఒక్కరూ అర్థం చేసుకోవాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గుర్రం జాషువ గారికి సముచిత స్థానం కల్పిస్తూ అనేక కార్యక్రమాలను నిర్వహించడం జరుగుచున్నదన్నారు. గుంటూరు నగరంలో 2 కోట్ల రూపాయలతో గుర్రం జాషువ స్మృతి వనాన్ని నిర్మించుకొనేలా పనులు ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. నెల్లూరులో కూడా 50 లక్షల రూపాయలతో గుర్రం జాషువ గ్రంధాలయాన్ని ఆధునీకరించేలా చర్యలు తీసుకోవడం జరుగుచున్నదన్నారు. గుర్రం జాషువ గారి స్ఫూర్తి తో రాష్ట్ర ప్రభుత్వం సామాజిక సాధికారత, సామాజిక న్యాయం కోసం కృషి చేస్తున్నట్లు మంత్రి సురేష్ తెలిపారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ శ్రీమతి వెంకాయమ్మ మాట్లాడుతూ, గుర్రం జాషువ ఆధునిక కవుల్లో ప్రథమ స్థానం పొందిన మహావ్యక్తి అని అన్నారు. నేటి కూడా సంఘసంస్కర్తలకు ఆదర్శ పురుషుడు గుర్రం జాషువ అని, వారి విగ్రహ ఆవిష్కరణకు జిల్లా పరిషత్ నిధుల నుండి 5లక్షల రూపాయల నిధులను కేటాయించడం జరిగిందన్నారు.

జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ మాట్లాడుతూ, సామాజిక న్యాయం కోసం, సమానత్వం కోసం తన రచనల ద్వారా అహర్నిశలు కృషి చేసిన మహనీయులు గుర్రం జాషువ యొక్క విగ్రహాన్ని కలెక్టరేట్ ప్రాంగణంలో ఏర్పాటు చేయడం ఎంతో సంతోషంగా వుందన్నారు. గుర్రం జాషువ రచనలను స్ఫూర్తిగా తీసుకొని ప్రతి ఒక్కరూ సమాజ అభ్యున్నతికి పాటుపడాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఎపి స్టేట్ మాదిగ కార్పొరేషన్ చైర్మన్ కె. కనకారావు, లిడ్ క్యాప్ చైర్మన్ కె. రాజశేఖర్, పాటిబండ్ల ఆనంద రావు, గుర్రం జాషువ మనువరాలు శ్రీమతి యామిని, గుర్రం జాషువ సాహిత్య సాంస్కృతిక సేవా సమితి సభ్యులు, గుర్రం జాషువ విగ్రహ ప్రతిష్ట కమిటీ సభ్యులు, ప్రజలు, వివిధ దళిత సంఘాల నాయకులు, ప్రతినిదులు, డివిఎంసి సభ్యులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## భరతమాత ముద్దుబిడ్డలకు సముచిత గౌరవం

**పీవీ, చరణ్‌సింగ్, స్వామినాథన్‌కు భారతరత్న దక్కడం హర్షణీయం**

**తెలుగు ఖ్యాతిని ప్రపంచానికి చాటిన మహోన్నతుడు ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలి**

**తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షుడు ఎమ్మెల్యే ఏలూరి**

పర్చూరు, మేజర్‌న్యూస్: భారతమాత ముద్దుబిడ్డలు మాజీ ప్రధానులు పీవీ నరసింహారావు, చరణ్ సింగ్, వ్యవసాయ రంగ శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్‌కు సముచిత గౌరవం లభించిందని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. శుక్రవారం కేంద్రప్రభుత్వం భారతరత్న పురస్కారాలు ప్రకటించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. దేశ అభివృద్ధికి బాటలు వేసిన ముగ్గురు మహనీయులకు భారతరత్న దక్కడం హర్షణీయం అన్నారు. ఆర్థిక సంస్కరణలతో పీవీ దేశానికి దశదిశ చూపారన్నారు. దేశాన్ని అభివృద్ధి పథంలో పరుగులు పెట్టించిన దార్శనికుడుగా చరిత్రలో నిలిచారన్నారు. సంస్కరణలతో దేశ ఆర్థిక పరిస్థితిని గాడిన పెట్టి దేశాన్ని ప్రపంచ వేదిక పై నిలిపారన్నారు. రైతుల సంక్షేమానికి కృషి చేసిన మహోన్నత వ్యక్తి చరణ్ సింగ్ అన్నారు. భూ సంస్కరణలకు పాటుపడిన రైతు నేతగా గుర్తింపు తెచ్చుకున్నారన్నారు. స్వామినాథన్ సాగులో దిగుబడి పెంచేందుకు విశేష కృషి చేశారని పేర్కొన్నారు. స్వామినాథం చేసిన కృషికి వ్యవసాయ రంగం రూపు రేఖలు మారిపోయాయన్నారు.దేశ అభివృద్ధికి విశేష కృషి చేసిన యోధులకు పురస్కారాలు ప్రకటించడం సంతోషకరమన్నారు.తెలుగు ఖ్యాతిని ప్రపంచానికి చాటిన మహనీయుడు నందమూరి తారక రామారావుకి భారతరత్న పురస్కారాన్ని అందించేలా కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపాలన్నారు.


**మునిసిపల్ పరిపాలనా విభాగము**

**ఒంగోలు నగరపాలక సంస్థ, ఒంగోలు**

**'ఇ' ప్రొక్యూర్‌మెంట్ టెండర్ నోటీస్ నెం.**

**1368/2023-24 నుండి 1379/2023-24 వరకు** **తేది : 09-02-2024**

1. మొత్తం పనుల సంఖ్య : 12
2. మొత్తం పనుల అంచనా విలువ : రూ. 2009.50 లక్షలు
3. 'ఇ' ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేసులో టెండర్ షెడ్యూల్ లభ్యముగు ప్రారంభ తేది : 10-02-2024 సాయంత్రం 4.00 గం. నుండి
4. 'ఇ' ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేసులో టెండర్ షెడ్యూల్ లభ్యముగు చివరి తేది : 13-02-2024 సాయంత్రం 4.00 గం. వరకు
5. 'ఇ' ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్లేసులో ఆన్‌లైన్ ద్వారా బిడ్స్ సమర్పించుటకు ఆఖరు తేది మరియు సమయము : 13-02-2024 సాయంత్రం 4.15 గం.ల వరకు
6. టెక్నికల్ బిడ్ తెరుచుటకు నిర్ణయించిన తేది మరియు సమయము : 13-02-2024 సాయంత్రం 4.30 గం.ల వరకు
7. ప్రైస్ బిడ్ తెరుచుటకు నిర్ణయించిన తేది మరియు సమయము : 13-02-2024 సాయంత్రం 4.45 గం.లకు

ఇతర వివరములకు సంప్రదించవలసిన చిరునామా

www.eprocurement.gov.in

వివరములకు : 98499 06599

సం// కమీషనర్
ఒంగోలు నగరపాలక సంస్థ

## వ్యవసాయ శాఖ కార్యాలయంలో వ్యవసాయ సలహా మండలి సమావేశం



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: సంతనూతలపాడు లోని మండల వ్యవసాయ శాఖ కార్యాలయం నందు మండల వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వ్యవసాయ సలహ మండలి చైర్మన్ బోయళ్ళ .నరసింహారావు అధ్యక్షత జరిగినది. ఈ కార్యక్రమంలో సంతనూతలపాడు మండల వ్యవసాయ అధికారిణి పి. పావని మాట్లాడుతూ ప్రతినెల మొదటి శుక్రవారం గ్రామస్థా యిలో ప్రతి ఆర్ బి కే పరిధి గ్రామాలలో గ్రామ వ్యవసాయ సలహా మండలి చైర్మన్ మరియు సభ్యులతో గ్రామ వ్యవసాయ సలహా మండలి సమావేశం నిర్వహించడం జరుగుతుందని అదేవిధంగా ప్రతి నెల రెండో శుక్రవారం వ్యవసాయ మరియు అనుబంధ శాఖల సమస్యల పరిష్కా రానికి ఈ మండల స్థాయి సలహా మండలి సమావేశం నిర్వహించబడు తుం దన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ బి.విజయ, జడ్పిటిసి దుంపా. రమణమ్మ,సర్పంచి దర్శి . నాగమణి, మండల వైసీపీ కన్వీనర్ దుంపా. చెంచిరెడ్డి ఆధ్వర్యంలో చిరుధాన్యాలతో 100 రకాల వంటలు పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ సలహ మండలి సభ్యులు, వ్యవసాయ విస్తరణాధికారి సుబ్బారెడ్డి, రైతులు గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

## కేటిఆర్ విద్యాసంస్థల కుందూరు ను కలిసిన వైసీపి ఇంచార్జి దద్దాల



కనిగిరి,మేజర్‌న్యూస్: కేటీఆర్ విద్యాసంస్థల అధినేత కుందూరు తిరుపతిరెడ్డిని కనిగిరి వైసీపి ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా వైసీపీ ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ వైసీపీ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని కోరారు .అందరం సమిష్టిగా పని చేసి సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ని తిరిగి ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు .మీలో ఒకడిగా తనను గుర్తించి మీవంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు .ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి సభ్యులు మడతల కస్తూరి రెడ్డి,మాజీ జడ్పిటిసి రామన తిరుపతిరెడ్డి,హనుమంతునిపాడు మండల పార్టీ అధ్యక్షుడు వై శ్రీనివాసరెడ్డి ,కోఆప్షన్ సభ్యులు చింతం శ్రీను ,మాజీ యంపిటిసి వీరంరెడ్డి బ్రహ్మారెడ్డి, వైసిపి నాయకులు బాబు ,బ్రహ్మానందం రెడ్డి ,ఎస్ ప్రకాష్ రెడ్డి ,దాసరి మురళి ,కె పెద్దన్న ,మూలే గోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

## ఐలవరంలో జగనన్న ఆరోగ్య సురక్ష



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: భట్టిప్రోలు మండలం ఐలవరం సచివాలయం ఒకటి ప్రాంతంలో శుక్రవారం పద్మశాలియ కళ్యాణమండపం నందు జగనన్న ఆరోగ్య సురక్ష రెండవ విడత కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంన కు ముఖ్యఅతిథిగా ఎంపీపీ దావూరి వెంకటలలిత మల్లేశ్వరరావు,జడ్పిటిసి తిరువీధుల ఉదయ భాస్కరిబాలాజీ,ఎంపీడీవో జేబీవీ మల్లికార్జునరావు,గ్రామ సర్పంచ్ మాచర్ల కోటేశ్వరరావు,గ్రామకార్య దర్శి పాల్గొన్నారు.కార్యక్రమం సందర్భంగా డిఆర్ మరియు డాక్టర్ డి ఎల్ పద్మజ, డాక్టర్ ఏ శ్రీనివాసరావు, స్పెషలిస్ట్ డాక్టర్స్ ఈ కార్యక్రమంలోపాల్గొన్నారు.

# బాబు జగజీవన్ రామ్ భవనం నిధులు ఎక్కడయ్యా మంత్రివర్యా!

భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: మండల కేంద్రమైన భట్టిప్రోలు గ్రామంలోని బాలశౌరి కాలనీ దళితవాడలో ఎస్సీ మాదిగ ప్రజల ఉపయోగార్ధం తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో బాబు జగజీవన్ రామ్ భవన నిర్మాణం మంజూరయిందని రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా అన్నారు.శుక్రవారం గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన పోరుబాట-8 కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులతో కలిసిసాయిబాబా నిర్వహించారు.ఈ సందర్భంగాబాలశౌరి ఎస్సీ కాలనీలో భవన నిర్మాణ స్థలాన్ని పరిశీలించి,ఆయన మాట్లాడుతూ రూ 30 లక్షలతో బాబు జగజ్జీవన్ రామ్ భవన నిర్మాణానికి ఆనాటి సాంఘిక శాఖ మంత్రి నక్కా ఆనందబాబు నిధులు మంజూరు చేశారన్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సాంఘిక సంక్షేమ శాఖ ప్రభుత్వ ఉత్తర్వులు జీవో నెంబర్ 134 ద్వారా,2019 ఫిబ్రవరి 15 ద్వారా నిధులు విడుదల చేశారని సాయిబాబా, పోరుబాట సందర్భంగా ప్రజలకు తెలిపారు. రూ 400 కోట్లతో విజయవాడలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు పట్ల శ్రద్ధ చూపిన మంత్రి నాగార్జున తన స్వంత నియోజ కవర్గం



లో బాబు జగజ్జీవన్ రామ్ భవనం కోసం ఎప్పుడో మంజూరు చేసిన రూ 30 లక్షల నిధులను మురగబెట్టి బాలశౌరి దళితవాడ ప్రజలకు తీరని ద్రోహం చేశారని విమర్శించారు.రూ 30 లక్షల నిధులు మురగబెట్టిన నాగార్జున,దళితవాడ ప్రజల పట్ల వివక్ష చూపటం కాదాఇది,దీనిపై సమాధానం చెప్పే ధైర్యం ఉందా అంటూ మంత్రి నాగార్జునను సాయిబాబా ప్రశ్నించారు. మంత్రిగా ఆనందబాబు మంజూరు చేసిన నిధులను కనీసం ఖర్చు పెట్టలేని అసమర్థపు స్థితిలో ప్రస్తుత మంత్రి నాగార్జున ఉండటం మంత్రిగా సిగ్గుచేటని, ముఖ్యమంత్రి జగన్ రెడ్డి మొదలు,మంత్రి నాగార్జున వరకు మాట తప్పడం,మడమ తిప్పటం అలవాటుగా మారిందని,చేసిన అభివృద్ధి లేక,నేడు వేమూరు నియోజకవర్గం వదలి సంతనూతలపాడు వెళ్లిన మంత్రి ఇంకా ఈ బాబుజగజీవన్ రామ్ భవనం గురించి ఏం మాట్లాడగలడు,ఏ నిర్మాణం చేయగల డంటూ సాయిబాబా ఎత్తిపొడిచారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ కన్వీనర్ యర్రంశెట్టి కరుణ శ్రీనివాసరావు,వేమూరు నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు బట్టు మల్లికార్జునరావు, నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు సయ్యద్ సిరాజుద్దీన్, మాజీ మండల వైస్ ఎంపీపీలు యడ్ల జయశీలరావు,కనపర్తి సుందరరావు, డొక్కు శ్రీనివాసరావులు, ఇబ్రహీంబేగ్,జంగం శ్యామ్సన్,కటకం కుమారస్వామి,యర్రంశెట్టి శంకర్, ఇంతియాజ్,ఆదిన బసవపున్నయ్య,పూరేటి మాణిక్య రావు, కలాం, బాలాజీ,గొట్టుముక్కల లేనిన్,కౌతరపు శివ నాగేశ్వరరావు, పునుగుపాటి నాగేశ్వరరావు, వేల్పూరి వెంకట్రావు, షంశుద్దీన్,కళాధార్ తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు,కాలనీవాసులు పాల్గొన్నారు.

# జగన్ రెడ్డి ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో కలుపుదాం

పామూరు, మేజర్‌న్యూస్ : రజకులు ఏకతాటిపై నిలబడి అవినీతి అక్రమాలకు కూరుకుపోయిన సీఎం జగన్ ప్రభుత్వాన్ని బంగాళాఖాతంలో కలుపుదామని టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు అన్నారు. ఈనెల 11న ఒంగోలు పాటిబండ్ల గోపాలస్వామి కళ్యాణమండలంలో జరుగు రజకుల సాధికార సమితి ఆధ్వర్యంలో జరుగు రజకుల ఆత్మీయ సభ కపత్రాలను రజక సాధికార సమితి పార్లమెంట్ కన్వీనర్ ఆరెకొండ హరిప్రసాద్ తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అరెకొడ హరిప్రసాద్ మాట్లాడుతూ రజకులు గల మెతితే తాడేపల్లి ప్యాలెస్ లో జగన్ కు దడపుడుతుందన్నారు. రజకులను ఎస్సి జాబితాలో చేర్చాలన్నారు. రజకులకు అందవలసిన పథకాలు దరిచేరడం లేదన్నారు. టిడిపి ఆధ్వర్యంలో జరుగు రజకుల సంక్షేమానికి భవిష్యత్తు కార్యక్రమానికి ఎమ్మెల్సీ టిడిపి రాష్ట్ర



ప్రధాన కార్యదర్శి దువారపు రామారావు హాజరవుతున్నారన్నారు.మండలంలోని రజకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో దేవరాజు గట్టు అనిల్, గుమ్మలంపాటి ప్రసాద్, చీమలదిన్నె రవీంద్ర, టి. చంద్రశేఖర్, పాదిలి హరిబాబు, ఆరెకొండ నారాయణ, పుల్లయ్య, దేవరకొండ బాలయ్య, పత్తు మస్తాన్, హజరత్, మొబినా మౌలాలి తదితరులు పాల్గొన్నారు.

# ఆశ వర్కర్లపై ప్రభుత్వ నిర్బంధం పై నిరసన తెలిపిన ఆశలు

గిద్దలూరు, మేజర్‌న్యూస్ : రాష్ట్రవ్యాప్తంగా ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఈనెల 8వ తేదీన చలో విజయవాడకు ధర్నాకు పిలుపునివ్వగా రాష్ట్రవ్యాప్తంగా ఆశా వర్కర్లను ఎక్కడికక్కడ అరెస్టు చేసి నిర్బంధించడంతో ఆ నిర్బంధానికి వ్యతిరేకంగా గిద్దలూరు తాసిల్దార్ కార్యాలయం నుండి వైయస్సార్ సర్కిల్ వరకు నిరసన ర్యాలీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి టి అవులయ్య మాట్లాడుతూ ప్రభుత్వం ధర్నాకు పర్మిషన్ ఇచ్చి ధర్నాకు పోనివ్వకుండా ఆశా వర్కర్లను ఎక్కడికక్కడే పోలీస్ స్టేషన్లో నిర్భందించి భయభ్రాంతులకు గురి చేసిందని అన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఆశ వర్కర్ల వేతనాలు పెంచాలని ప్రభుత్వమే రికార్డులు ఇవ్వాలని ఆశా వర్కర్ యొక్క పనిభారం తగ్గించాలని గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని చనిపోయిన ఆశ వర్కర్ల కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని రిటైర్డ్



అయిన ఆశాలకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ సమస్యలు పరిష్కరించకుండా ఆశ వర్కర్లపై నిర్బంధం ప్రయోగించి ఉద్యమాలను అనచడం దుర్మార్గమైన చర్య అన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు జి ఇశ్రాంతమ్మ ఎల్ రాజమణి ఎం సరోజ చెన్నమ్మ డి సుశీల తదితరులు పాల్గొన్నారు.

# ముస్లిమ్ మైనారిటీలను మోసం చేసిన జగన్

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: ముస్లిమ్ మైనార్టీ లను జగన్ రెడ్డి ప్రభుత్వం మోసం చేసిందని షేక్ కాలేషా అన్నారు. ప్రతి పల్లెకు టీడీపీ ప్రజయాత్ర లో భాగంగా, ముండ్లమూ రమండలం, ఉల్లగళ్లు బీసీ కాలనీ షేక్ కాలేషా అధ్యకతన జరిగింది, ఈ సందర్భము గా టీడీపీ ప్రకాశం మాజీ లీగల్ సెల్ అధ్యక్షులు పరిటాల సురేష్ మాట్లాడుతూ . వైసీపీ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తరువాత,ముస్లిం మైనారిటిలకు తీవ్రంగా అన్యాయం చేసింది అని, దులహాన్ పథకం, రంజాన్ తోపా, ఇలా ఎన్నో పథకాలను రద్దు చేసింది అని అన్నారు.రైతులను నట్టేట ముంచి రైతులతో, ఆటలాడుతుంది అని అన్నారు. టీడీపీ ప్రభుత్వం లో రైతే రాజు అని, ఈ ప్రభుత్వం లో రైతుకు విలువ లేకుండా చేసారు అన్నారు. టీడీపీ లో రైతులకు యంత్ర పరికరాలు సబ్సిడీ



ఇచ్చేది అని, ఇప్పుడు అదేమీ లేదు అన్నారు. అందుకే టీడీపీ గెలిస్తే అన్ని వర్గాలకు న్యాయంజరుగుతుంది అని గ్రామస్తులు కు తెలిపారు.దర్శి లో టీడీపీ జేనసేన పొత్తులో దర్శి కీ టీడీపీ కీ టికెట్ కేటాయింపు చేయాలి అని కోరారు.ఈ కార్యక్రమం లో, కాలేషా , రఫీ, ఇక్కబల్ , శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## నాటు సారా కి ఉపయోగించే బెల్లం ఊట స్వాధీనం



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: స్థానిక ఎన్ ఫోర్స్‌మెంట్ బ్యూరో పరిధిలోని నిజాం పట్నం మండలం దిండి శివారు అదవల తూర్పు దిక్కున గల మడ అడవుల్లో 500 లీటర్ల బెల్లం ఊటను కనుగొని ధ్వంసం చేసినట్లు ఎస్ఇబి ఇన్‌స్పెక్టర్ యువిఎస్ఆర్ ప్రసాద్ తెలిపారు. శుక్రవారం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అదవలలో దాడులు నిర్వహించినట్లు ఆయన చెప్పారు. ఈ దాడుల్లో ఎస్ఇబి సిఐ ప్రసాద్‌తోపాటు సిబ్బంది శివకృష్ణ, సుందరయ్య, శివప్రసాద్, గోపి కృష్ణలు పాల్గొన్నారు.

## డి. ఈ. ఓ ను కలసిన ఎ. పి. టి. ఎఫ్ నాయకులు



దర్శి,మేజర్‌న్యూస్ : జిల్లా నూతన విద్యా శాఖా ధికారి గా నియమితు లైన సుభద్ర ని ఎ. పి. టి. ఎఫ్ నాయకులు మర్యాద పూర్వకంగా కలసారు. డి. ఈ. ఓ అభినందనలు తెలియ చేశారు. డి. ఈ. ఓ. ను ఎ. పి. టి. ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు చెన్ను పాటి మంజుల, రాష్ట్ర కార్యదర్శి బి. రఘు బాబు, జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి లువాకా జనార్దన్ రెడ్డి, డి. శ్రీనివాసులు, జిల్లా ఉపాధ్యక్షులు పి.హనుమంత రావు, రాష్ట్ర కౌన్సిలర్ కె . రవి తదితరులు కలసి పుష్ప గుచ్చం అందచేసి అభినందనలు తెలిపారు.

## వ్యక్తిగత పరిశుభ్రతే ఆరోగ్యం

నగరం, మేజర్‌న్యూస్ : విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించినప్పుడే ఆరోగ్యంగా, ఆనందంగా ఉంటారని ధూళిపూడి పిహెచ్‌సీ వైద్యాధికారి నజీల పర్విన్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ధూళిపూడి టిబి హైస్కూలులో జాతీయ నులిపురుగుల నివారణ సందర్భంగా విద్యార్థులకు మధ్యాహ్న భోజన విరామంలో ఆమె అల్బెండ్‌జోల్ మాత్రలు మింగిం చారు. మండలంలో 6122 మంది విద్యార్థులకు మాత్రలు వేశామని, మిగిలిన విద్యార్థులకు ఈ నెల 16న మాత్రలు పంపిణీ చేస్తామన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మద్ది సత్యనారాయణ, ధూళిపూడి పిహెచ్‌సి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఎస్.



బాబురావు, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ



రేపల్లె మేజర్ న్యూస్:మండలంలోని బేతపూడి గ్రామంలో సచివాలయాన్ని , ఎంపీపీ స్కూల్ ని అంగన్వాడీ కేంద్రాలను ఆర్డిఓ హేలా షారోన్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు అందిస్తున్న పోషకాహారం పాలు, గుడ్లను తనిఖీ చేశారు. మెనూ ప్రకారం అంగన్వాడీ కేంద్రాల్లో భోజనం ఏర్పాటు చేయాలని ఆర్డిఓ హేలా షారోన్ సూచించారు. అంగన్వాడీ కేంద్ర కార్యకర్తలు ఎప్పటికప్పుడు ప్రభుత్వం సరఫరా చేసే పౌష్టికాహారాన్ని పిల్లలకు, బాలింతలకు, గర్భిణీలకు అందజేయాలన్నారు. అంగన్వాడి కేంద్రాల ద్వారా గర్భిణీలు బాలింతలు పిల్లలు అందుతున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అదేవిధంగా ఐదు సంవత్సరాల లోపు పిల్లలను అంగన్వాడీ కేంద్రాలకు పంపించి అంగన్వాడీ కేంద్రాలను బలోపితం చేయాలని కోరారు. అనంతరం బేతపూడి సచివాలయం సందర్శించారు.నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు లో భాగంగా మంజూరైన ఇంటి పట్టాల రిజిస్ట్రేషన్ ప్రక్రియను త్వరితగతిన పూర్తిచేయాలని ఆర్డీవో ఆదేశించారు. ఇంటి పట్టాలు పొందిన లబ్ధిదారులకు సర్వహక్కులు కలిగేలా రిజిస్ట్రేషన్ పూర్తి చేయాలని సచివాలయ సిబ్బందికి సూచించారు. విధి నిర్వహణలోఅలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## డాక్టర్ ఏలూరి బీజేపీలో చేరికకు రంగం సిద్ధం, ఏపీ చీఫ్ పురంధేశ్వరితో భేటీ



మార్కాపురం,మేజర్న్యూస్: ప్రముఖ పారిశ్రామికవేత్త, ప్రకాశం జిల్లా ముద్దుబిడ్డ ఏలూరి రామచంద్రారెడ్డి త్వరలో బీజేపీ చేరబోతున్నట్టు తెలుస్తోంది. ఆయన ఏపీ బీజేపీ చీఫ్ దగ్గుబాటి పురంధేశ్వరిని శుక్రవారం కలిసారు. ఏపీ రాజకీయాల, బీజేపీ ఆలోచనలకు సంబంధించి ఇద్దరు నేతలు చర్చించుకున్నారు. ఏపీలో బీజేపీని బలపర్చుతున్నందుకు డాక్టర్ ఏలూరికి, పురంధేశ్వరి అభినందనలు తెలిపారు. పార్టీలో ఏలూరికి సముచిత స్థానం కల్పిస్తామని ఆమె చెప్పారు. ప్రధాని నరేంద్రమోదీ దార్శనికత, పురంధేశ్వరి అంకితభావం కారణంగా తాను బీజేపీలో చేరనున్నట్టు ఏలూరి తెలిపారు. వచ్చే రోజుల్లో ప్రధాని నరేంద్రమోదీ హాట్రిక్ విజయాలతో దేశాన్ని మరింత ముందుకు తీసుకెళ్తారని ఏలూరి చెప్పారు. ఇక ఏపీలో బీజేపీని పురేంధేశ్వరి మరింత ఉన్నత స్థానానికి తీసుకెళ్తారన్నారు. ప్రకాశం జిల్లా రాజకీయాలు, పార్టీ ఆలోచనల మేరకు తాను నిబద్ధతగల సైనికుడిలా పనిచేస్తానని ఈ సందర్భంగా డాక్టర్ ఏలూరి చెప్పారు.

## నులిపురుగులు మాత్రలు తప్పనిసరిగా మింగాలి హెచ్ ఎం ఎం శ్రీనివాసులు



జరుగుమల్లి, మేజర్న్యూస్: నులిపురుగులు మాత్రలు ప్రతి విద్యార్థి తప్పనిసరిగా మింగాలని జరుగుమల్లి జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎం శ్రీనివాసులు తెలిపారు శుక్రవారం జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో విద్యార్థులకు ప్రాథమిక వైద్యాధికారి కావ్య ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ సందర్భంగా హెచ్ఎం శ్రీనివాసులు మాట్లాడుతూ మధ్యాహ్నం భోజనం చేసిన తర్వాత ఈ మాత్రలు మింగాలని ఈ సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ పీ వెంకటేశ్వర్లు ఎల్ఎస్ఆర్ శ్రీనివాసులు ఆశ ఆరోగ్య కార్యకర్తలు పాల్గొన్నారు

# మరలా ముఖ్యమంత్రి చంద్రబాబు నే ఎన్నుకోవాలి



నిజాంపట్నం, మేజర్న్యూస్: రేపల్లె శాసనసభ్యులు అనగానే సత్యప్ర సాద్ ఆదేశాల మేరకు మండలంలోని కూచి పూడి గ్రామంలో మండల పార్టీ అధ్యక్షుడు ఓగిభోయిన వెంకట యాదవ్, రేపల్లె నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు కొలసాని రాము ఆధ్వర్యం లో శుక్రవారం బాబు షూరిటీ-భవిష్యత్తు గ్యారంటీ కార్యక్ర మం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రా లు పంపిణీ చేశారు. రాష్ట్రంలో చంద్రబాబును ముఖ్య మంత్రి చేసి రేపల్లె నియోజకవర్గంలోని మరల శాసనసభ్యు లుగా గెలిపించుకుంటేనే మన భవిష్య త్తులో బాగుండతాయని ఓటర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో అనగాని శివప్రసాద్, పంతానిమురళీధర్ రావు, బొమ్మిడి రామకృష్ణ, మరక ముసలయ్య, కేసన్న ఎల్లారయ్యా, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి గున్న సంగీతరావు, ఎంపిటీసీ రామారావు, కూచిపూడి మోహన్ రావు, సొంటి శ్రీనివాసరావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పాల్గొన్నారు.

## కెజిబివి విద్యార్థినులు ఉన్నతస్థాయిలో రాణించాలి: ఎంఈవో



సిఎస్పురం, మేజర్న్యూస్: కస్తూర్బా గాంధీ విద్యాలయంలో చదువుతున్న విద్యార్థినులు మంచిప్రతిభ కనబరచి ఉన్నతస్థాయిలో రాణించాలని మండల విద్యాశాఖ అధికారి జె.ప్రసాదరావు అన్నారు. శుక్రవారం సిఎస్ పురం కెజిబివి విద్యాలయం నందు విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు.ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ పదవతరగతి ,ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థినులు రాబోవు పబ్లిక్ పరీక్షలలో మంచిప్రతిభ కనబరచి మంచిఫలితాలు సాధించాలని అదేవిధంగా ఉపాధ్యాయ సిబ్బంది బోధించిన విద్యను ఉపయోగించుకుని ఎటువంటి భయాందోళనకు ఒత్తిడులకు గురికాకుండా పరీక్షలను చక్కగారాసి ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు కెజిబివికి మంచిపేరు ప్రతిష్టలు తీసుకురావాలని విద్యతోనే సమాజం అభివృద్ధి అని భావించి ప్రతివిద్యార్థిని కష్టపడాలని ఉన్నత విద్యను అభ్యసించాలని అన్నారు.ఈసందర్భంగా విద్యార్థినుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకర్షించాయి. ఈకార్యక్రమంలో యంఇఓ ప్రసాదరావు,కెజిబివి ప్రిన్సిపాల్, సిబ్బంది, ఉపాధ్యాయులు, స్థానికులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## పెదమట్లపూడిలో డాక్టర్ ఈవూరి గణేష్ పర్యటన



నగరం, మేజర్న్యూస్ : మండల పరిధిలోని పెదమట్లపూడి గ్రామ పంచాయితీలో వైఎస్సార్సీపీ రేపల్లె నియోజక వర్గ ఇన్చార్జి డాక్టర్ ఈవూరి గణేష్ శుక్రవారం పర్యటించారు. ఈ సందర్భంగా గణేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి తనపై నమ్మకంతో నియోజక వర్గ ఇన్చార్జిగా నియామకం చేశారని, ప్రజలంతా తనను ఆదరించి గెలిపించాలని అభ్యర్థించారు. గ్రామంలో రహదారులు, వ్యవసాయ భూములకు విద్యుత్ మీటర్లు, గ్రామానికి బస్ సౌకర్యం కల్పించాలని ప్రజలు కోరగా, తన ఐదు సంవత్సరాల కాలపరిమితిలో అందరి సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. తొలుత పెదమట్లపూడిలోని అంకమ్మ తల్లి ఆశీస్సులు పొందుకుని దళితవాడ, ఊడావారిపాలెం, గూడపాటివారిపాలెం గ్రామాల్లోని చర్చిలు, రామాలయాల్లో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లుక్కా వెంకటేశ్వరరావు, గుడ్డికాయలంక సర్పంచ్ ఈవూరి శ్రీనివాసరావు, మాజీ ఎంపీపీ తాతా పద్మావతి, తాతా చంద్రమౌళి, అల్లపర్తి రమణ, యార్లగడ్డ చింతయ్య తదితరులు పాల్గొన్నారు.

## నులిపురుగులను చిన్నారుల్లో నులిపేద్దాం: మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్



కనిగిరి, మేజర్న్యూస్: ఆరోగ్యవంతమైన పిల్లల భవిష్యత్ కోసం నులిపురుగులను నివారిద్ధామని కనిగిరి మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ అన్నారు.జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవ సందర్భంగా శుక్రవారం పట్టణంలోని కాశిరెడ్డి నగర్ లోని ప్రభుత్వ ఎంపియూపీ పాఠశాలలో నులిపురుగులు నివారణకార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొని చిన్నారులకు నులిపురుగులు గుళికలు మింగించడం జరిగింది.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ నులిపురుగులు చిన్నారుల్లో రక్తహీనతకు దారితీస్తుందని తెలిపారు .రక్తహీనత వలన బలహీనమైన మానసిక శారీరక అభివృద్ధికి దోహదం చేస్తుందన్నారు. పిల్లలు వ్యక్తిగత పరిశుభ్రత లేకపోవడం కలుషిత ఆహారం తీసుకోవడం జంక్ ఫుడ్స్ వినియోగం వల్ల పిల్లలు నులిపురుగులు వచ్చే అవకాశం ఉందన్నారు.0 నుండి 9 సంవత్సరాల లోపు పిల్లలకు ఆల్బండజోన్ గుళికలను వేయించాలని కోరారు .ఈ కార్యక్రమంలో సచివాలయం హెల్త్ సెక్రటరీ కే లక్ష్మి ,ఉపాధ్యాయులు ,ఆరోగ్య సిబ్బంది,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా కేంద్ర పరిధిలో ఆర్ డి ఏ శిక్షణా కార్యక్రమం



వేటపాలెం, మేజర్న్యూస్: రైతుభరోసా కేంద్రం పరిధి లో ఎహ్ఆర్డి శిక్షణ కార్యక్రమం రెండవ రోజు నిర్వహించడం జరిగినది ఇందులో సమగ్ర సస్యరక్షణ చర్యలు చీడ పీడ నివారణ వేరుశనగ మరియు మొక్కజొన్న పైరులు లో నిర్వహించడం జరిగింది. అదేవిధంగా పంటల్లో వచ్చే వివిధ కలుపు మొక్కలు నీ తీసుకొచ్చి వాటిని ఎలా నివారించాలో వాటి కి ఏ మందులు వాడాలో స్పష్టంగా తెలియజేయడం జరిగింది. అదేవిధంగా వేరుశనగ విత్తన శుద్ధి ఎలా చేసుకోవాలో డెమో ద్వారా చూపించడం జరిగినది. ఈ కార్యక్రమం సెంట్రల్ ఇంటిగ్రాటెడ్ పేస్ట్ మానేజ్మెంట్ సెంటర్ , విజయవాడ వారు ఏర్పాటు చేసి రైతులకు సాగు ఖర్చు ను తగ్గించుకొని అధిక దిగుబడి పెంచుకునే దిశగా సూచనలు సలహాలు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమము లో ఏ ఏ పురుగులు కి ఏ ఏ పురుగుమందు వాడా, పురుగుమందు వాడక ముందు ఏ ఏ జాగ్రత్తలు తీసుకోవాలో వివరించటం జరిగింది. అలాగే రైతులకు పంట సాగులో సలహాలు సూచనలు ఇవ్వడంజరిగింది. ఈకార్యక్రమంలో, సైంటిస్ట్స్ వీరబాబు, దక్షణమూర్తి ,సురేష్, జిల్లా సలహా కోఆర్డినేటర్ ఓబయ, సైంటిస్ట్ సురేఖ ,ఏ డి ఏ ఇఫ్రాయం ,మండల వ్యవసాయధికారి ఐ. కాశీ విశ్వనాధ్ ,విలేజ్ అగ్రికల్ అసిస్టెంట్లు మరియు రైతులు పాల్గొన్నారు.

## 11వ తేదీ నుండి శ్రీ సిద్ది గణపతి స్వామివారి ఉత్సవాలు



భట్టిప్రోలు,మేజర్న్యూస్: మండలంలోని వెల్లటూరు గ్రామంలో వేంచేసియున్న శ్రీ సిద్ధి బుద్ధి సమేత శ్రీ సిద్ధి గణపతి స్వామి వారి ఉత్సవాలు ఈనెల 11వ తేదీ నుండి ప్రారంభం అవుతాయని దేవాలయ ప్రధాన ధర్మకర్త తాడికొండ శేషగిరిరావు శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 11వ తేదీ నుండి 16వ తేదీ వరకు జరిగే స్వామివారి ఉత్సవాలలో 11వ తేదీ ధ్వజారోహణ కార్యక్రమం జరుగుతుందన్నారు.12వ తేదీ స్వామివారిని పెండ్లి కుమారునిగా చేయుట, దీపారాధన కార్యక్రమం ఉంటుందన్నారు.13వ తేదీ ఉదయం స్వామి వారికి అభిషే కాలు, రాత్రి స్వామివారి కళ్యాణం అనంతరం మూషికవాహనం పై గ్రామోత్సవం.14న కామేశ్వరి అమ్మవారి పూజ-శేష వాహనం జరుగుతుందన్నారు. 15న మధ్యాహ్నం గణపతి హెూమం, రాత్రిగం 8లకు స్వా మి వారి రథోత్సవం జరుగుతుందన్నారు.

## ప్రతి మహిళా లక్షాధికారి కావాలి



కర్లపాలెం, మేజర్న్యూస్: ప్రతి మహిళా లక్షాధికారి కావాలని ఎంపీడీఓ కొక్కిలిగడ్డ నేతాజీ అన్నారు.కర్లపాలెం మండల పరిషత్ సమావేశం ఎం.పి.డి.ఓ నేతాజీ అద్యక్షతన వై.ఎస్.ఆర్ చేయూత నాల్గవ విడత ప్రీ లాంచింగ్ కార్యక్రమం పై వి.ఓ.ఎ లకు వెల్ఫేర్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్ లకు అవగాహన సమావేశం జరిగింది. ఈ సందర్భముగా నేతాజీ మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీ,బిసి ,మైనారిటీ సామజిక వర్గాలలో 45 సం నుండి 60 ఏళ్ళ మద్య వయస్సు ఉన్న వారికి ఆర్థికంగా అండగా నిలబడేందుకు వై,యస్ ఆర్ చేయూత ఉద్దేశ్యమన్నారు. ప్రతి సంవత్సరం రూ.18,750 రూ నాలుగు ఏళ్ల పాటు 75,000 ఆర్థికంగా సహాయం చేయటం జరుగుతుం దన్నారు. మూడు ఎకరాల మాగాణి లేదా 10 ఎకరాల మెట్టభూమికి మించనివారు ఈ పథకానికి అర్హులన్నారు. ఈ కార్యక్ర మంలో ఏ.పి .ఎం ఎన్ .శ్రీనివాసులు రెడ్డి , సీసీలు పూర్ణచంద్రరావు, శివ కోటేశ్వరరావు అకౌంటెంట్ లక్ష్మీ వెల్ఫేర్ అసిస్టెంట్లు వివో ఏ లు. పాల్గొన్నారు

# ఘనంగా 4వ విడత వైయస్సార్ ఆసరా సంబరాలు

**914 గ్రూపులకు రూ.7.23 కోట్ల చెక్కులు పంపిణీ**

**మహిళల ఆర్థిక సాధికారతకు 'ఆసరా'**

**రాష్ట్ర మంత్రి మేరుగ నాగార్జున**

**సంతనూతలపాడు, దర్శి అభ్యర్థులను గెలిపించి సి.ఎం.కు కానుకగా ఇద్దాం**

**జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ**



చీమకుర్తి, మేజర్‌న్యూస్ః రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే మహిళల ఆర్థిక స్వాలంబన ఎంతో అవసరమని, తద్వారా వారు ఆర్థికాభివృద్ధి సాధించేలా అసరా పథకాన్ని ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి తీసుకొచ్చారని రాష్ట్ర సాంఘిక సంక్షేమశాఖ మంత్రి, సంతనూతలపాడు నియోజకవర్గ వైఎస్సార్‌పార్టీ సమన్వయకర్త మేరుగ నాగార్జున పేర్కొన్నారు. శుక్రవారం చీమకుర్తి మండల డి.ఆర్.డి.ఏ.వైఎస్సార్ క్రాంతి పథం ఆధ్వర్యంలో 4వ విడత వైఎస్సార్ ఆసరా సంబరాలు కార్యక్రమం స్థానిక బూచేపల్లి కళ్యాణ మండపం ఆవరణలో ఘనంగా





నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 914 గ్రూపులకు 7 కోట్ల 23 లక్షల 74 వేల 623 రూపాయలు రాష్ట్ర సాంఘిక సంక్షేమ మంత్రి మేరుగ నాగార్జున, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ చేతుల మీదగా చెక్కులు పంపిణీ చేయటం జరిగింది. ఈ సందర్భంగా నిర్వహించిన సభకు ఎ.పి.ఎం.ఎల్.కోటేశ్వరరావు అధ్యక్షత వహించారు. రాష్ట్ర మంత్రి, సంతనూతలపాడు వైఎస్సార్‌పార్టీ సమన్వయకర్త మేరుగ నాగార్జున మాట్లాడుతూ సీఎం వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు మహిళా సంఘాలకు వైఎస్సార్ అమౌంట్‌ను 4 విడతలలో పొదుపు ఖాతాలలో జమచేయటం జరిగిందన్నారు. అందువల్ల అన్ని సంఘాలు "ఏ" గ్రేడ్‌లో రావటం జరిగిందన్నారు. అదే విధముగా సంఘాలలో ఉన్న సభ్యుల జీవనోపాది మెరుగుపడిందన్నారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి మహిళల అభివృద్ధి కోసం స్థానిక సంస్థలల్లో 50 శాతం రిజర్వేషన్లు తీసుకొనిరావటం జరిగిందన్నారు. వైఎస్సార్ ఆసరా కార్యక్రమం ద్వారా సంఘాలు ఆర్థికంగా అభివృద్ధి చెందుతాయన్నారు. సంతనూతలపాడు నియోజకవర్గ వైఎస్సార్ అభ్యర్థి మేరుగ నాగార్జున, దర్శి నియోజకవర్గ వైఎస్సార్ అభ్యర్థి బూచేపల్లి శివప్రసాదు రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించు కొని ముఖ్యమంత్రి వై.యస్. జగన్‌మోహన్‌రెడ్డికి కానుకగా ఇద్దామన్నారు. మహిళా మీటింగ్‌లకు మహిళా కౌన్సిలర్లు రాకపోతే ఎలా అంటూ మహిళా కౌన్సిలర్ల భర్తలకు చురకలంటించారు. అనంతరం ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం మరియు వైఎస్సార్ ఆసరా 4వ విడత సంబరాల కేక్‌ను కట్ చేయటం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సందర్శించారు. బండ్లమూడి గ్రామానికి చెందిన సభ్యురాలికి పిఎంఇజిపి పథకం క్రింద కార్‌ను పంపిణీ చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో చీమకుర్తి ఎంపిపి యద్దనపూడి శ్రీనివాసరావు, జడ్‌పిటిసి వేమా శ్రీనివాసరావు, మండలపార్టీ కన్వీనర్ పమిడి వెంకటేశ్వర్లు, పట్టణ కన్వీనర్ క్రిష్టిపాటి శేఖర్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ రాజ్యలక్ష్మి, సంతనూతలపాడు ఏరియా కోఆర్డినేటర్ విజయమ్మ, ఎ.పి.ఎం.ఎల్.కోటేశ్వరరావు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కె.శ్రావణి, సిసిలు శ్రీను, అజయ్, బ్రహ్మయ్య, అకౌంటెంట్ పద్మ, మండల వైఎస్సార్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు అదిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పుల్లలచెరువులో జయహో బీసీ



పుల్లలచెరువు, మేజర్‌న్యూస్ : పట్టణంలో నిర్వహించిన జయహో బీసీ కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొని ప్రసంగించారు. జగన్ రెడ్డి ప్రభుత్వంలో బీసీ లకు ప్రాధాన్యత ఇవ్వలేదని, ప్రతి ఒక్కరికి అన్యాయమే జరిగిందని తెలిపారు. చంద్రబాబు హయాంలోనే బీసీలకు న్యాయం చేకూరిందని తెలిపారు. బీసీలందరు చంద్రబాబు వెంటే ఉన్నారని, అందరూ ఏకమై చంద్రబాబు ని ముఖ్యమంత్రి చేయాలని ఎరిక్షన్ బాబు గారు కోరారు . కార్యక్రమంలో బీసీ నాయకులు, టిడిపి నాయకులు, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## తూర్పుపల్లి గ్రామంలో బాబు ష్యూరిటీ భవిషత్ గ్యారంటీ

మార్కాపురం, మేజర్‌న్యూస్: కందుల విగ్నేష్ రెడ్డి ఆధ్వర్యంలో మార్కాపురం మండలం లో తూర్పుపల్లి గ్రామం లో 'భవిష్యత్తుకు గ్యారంటీ'కార్యక్రమం నిర్వహించారు. విగ్నేష్ రెడ్డి ఇంటింటికి తిరుగుతూ తెలుగుదేశం పార్టీ సూపర్సిక్స్ పథకాల గురించి వివరించారు. నలభై సంవత్సరాలు విలువలతో కూడిన రాజకీయాలకు పెట్టిందే పేరు చంద్రబాబు నాయుడు అని అక్రమంగా కేసులో ఇరికించి చంద్రబాబునాయుడు ని ఇబ్బంది పెట్టిన ఈ ప్రభుత్వం త్వరలో పతనం అవుతుందని తెలిపిన తెలుగుదేశం నాయకులు తెలిపారు. భవిష్యత్తు కు గ్యారంటీ కార్యక్రమంలో పాల్గొన్న మార్కాపురం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## యాత్ర 2 సినిమాను తిలకించిన వైసిపి నాయకులు



చీమకుర్తి, మేజరన్యూస్: చీమకుర్తి పట్టణంలోని 20వ వార్డు కౌన్సిలర్ గంగిరెడ్డి ఇందిరా-సుందర్ రామిరెడ్డి ఆహ్వానం మేరకు యాత్ర 2 సినిమాను ప్రకాశం జిల్లా జడ్పీ చైర్ పర్సన్ శ్రీమతి బూచేపల్లి వెంకాయమ్మ , రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రివర్యులు మరియు సంతనూతలపాడు నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ మెరుగు నాగార్జున , వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మరియు అభిమానుల మధ్య సినిమాను తిలకించడం జరిగింది.

## జగన్ పరిపాలనలో ఉద్యోగాలు లేవు

**- ఇంటూరి నాగేశ్వరరావు**

కందుకూరు, మేజర్‌న్యూస్: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రజలను అవగాహన పరచి టిడిపి అధికారంలోకి వస్తే జరిగే మేలును ప్రజలకు వివరిస్తున్నట్లు టిడిపి కందుకూరునియోజకవర్గం ఇన్‌చార్జ్ ఇంటూరి నాగేశ్వరరావు అన్నారు. శుక్రవారం పట్టణంలోని 1,28 వార్డులలో బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. నాగేశ్వరరావు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో ఉద్యోగాలు లేవు, పరిశ్రమలు రావు. ఆదాయం సృష్టించడం చేతగాక, అప్పులు తెచ్చి బండి లాగిస్తున్నారు. ఆ భారం అంతా మన పైన, మన బిడ్డల పైన పడుతుందన్న విషయాన్ని గమనించండి. దుర్మార్గుడిని సాగనంపితే గాని మన



రాష్ట్రం బాగుపడదు అన్నారు. కందుకూరులో ఈ నాలుగున్నర సంవత్సరాలలో ఏమైనా అభివృద్ధి కనిపించిందా ? ఏడాదిన్నర క్రితం ముఖ్యమంత్రి ఇచ్చిన హామీలకే దిక్కులేదు. ఆ నిధులు తీసుకురావడంలో స్థానిక ఎమ్మెల్యే పూర్తిగా విఫలమయ్యారు. దాదాపు 75 కోట్లకు జగన్ హామీలు ఇచ్చి, కందుకూరు జనాన్ని మోసం చేశారన్నారు అలాంటప్పుడు వైసిపికి మరోసారి ఎందుకు ఓటు వేయాలో ప్రజలే ఆలోచించాలన్నారు. ఈ కార్యక్రమంలో దామా మల్లేశ్వరరావు, ముచ్చు శ్రీను, చిలకపాటి మధుబాబు, షేక్ రఫీ, కూనం నరేంద్ర, వడ్డెళ్ళ రవిచంద, కల్లూరి వెంకటేశ్వర్లు, షేక్ సలాం, ముచ్చు వేణు తదితరులు పాల్గొన్నారు.

## 24వ వార్డులో భవిష్యత్తు గ్యారెంటీ

మార్కాపురం, మేజర్‌న్యూస్: మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు వారి సతీమణి కందుల వసంతమ్మ , మార్కాపురం పట్టణంలోని 24 వ వార్డులో " భవిష్యత్తు గ్యారెంటీ



"కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వారు ప్రతి ఒక్కరి ఇంటికి వెడలి యోగక్షేమాలను కనుక్కొని రాబోయే తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో అమలు చేయబోయే సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రతి ఒక్కరికి వివరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగు మహిళలు, 24 వ వార్డ్ తెలుగు మహిళలు , పట్టణ తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే గొట్టిపాటి



పంగులూరు, మేజర్ న్యూస్: అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ మండలంలోని జాగర్లమూడి వారిపాలెంలో పర్యటించి పలువురిని పరామర్శించారు. జాగర్లమూడి వారి పాలెం గ్రామంలో జాగర్లమూడి రామాంజనేయులు గుండె శస్త్రచికిత్స చేయించుకోగా వారి నివాసానికి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ వెళ్లి పరామర్శించారు. చెరుకూరి వెంకట్రావు కాలి శస్త్రచికిత్స చేయించుకోగా వారిని పరామర్శించారు. మాజీ సర్పంచ్ జాగర్లమూడి వాయునందన రావు అనారోగ్యంతో బాధ పడుతుండటంతో వారిని రవికుమార్ పరామర్శించి ఆరోగ్య విషయమై వాకబు చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కుక్క పల్లి ఏడుకొండలు, గరిమిడి జగన్మోహన్రావు, రాధాకృష్ణ, పలువురు గ్రామ నాయకులు ఉన్నారు.



# విద్యార్థుల్లో దేశభక్తిని, మత సామరస్యాన్ని పెంపొందించడమే ప్రకాశం బాలోత్సవ కార్యక్రమం: కలెక్టర్

ఒంగోలు, మేజర్‌న్యూస్: పిల్లల్లో ఉన్న సుజనాత్మకతను వెలికి తీయడంతో పాటు వారిలో దేశభక్తిని, మత సామరస్యాన్ని పెంపొందించడమే ప్రకాశం బాలోత్సవ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం ఒంగోలు నగరంలోని పివిఆర్ బాలుర ఉన్నత పాఠశాలలో రెండు రోజులు పాటు ఏర్పాటుచేసిన ప్రకాశం బాలోత్సవ ప్రధమ పిల్లల పండుగ కార్యక్రమాన్ని జిల్లా పరిషత్ చైర్ పర్సన్ శ్రీమతి వెంకాయమ్మ, జిల్లా కలెక్టర్ ఏ ఎస్ దినేష్ కుమార్, నగర మేయర్ శ్రీమతి గంగాడ సుజాత, మాజీ శాసన మండలి సభ్యులు శ్రీ విటపు బాలసుబ్రమణ్యం లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ ఆవిష్కరించగా, ప్రకాశం బాలోత్సవం జెండాను జిల్లా పరిషత్ చైర్ పర్సన్ వెంకాయమ్మ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ శ్రీమతి వెంకాయమ్మ మాట్లాడుతూ, పిల్లల్లో ఉన్న సృజనాత్మకతను వెలికితీయడంతో పాటు దేశభక్తిని, మత సామరస్యాన్ని పెంపొందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమన్నారు. నేటి విద్యా విధానంలో పిల్లలు ఎదుర్కొంటున్న ఒత్తిడిని అధిగమించేందుకు వారిలో మానసిక స్థైర్యంను పెంపొందించేందుకు బాలోత్సవ కార్యక్రమం ఒక సాధనంగా ఉండాలన్నారు. జిల్లా కలెక్టర్ ఏ.ఎస్ దినేష్‌కుమార్ మాట్లాడుతూ,









జిల్లావ్యాప్తంగా వివిధ జిల్లాల్లో చదువుచున్న పిల్లల్లో దాగివున్న నైపుణ్యాన్ని వెలికితీసి ప్రోత్సహించేలా ప్రకాశం బాలోత్సవ కార్యక్రమాన్ని చక్కగా నిర్వహిస్తున్న బాలోత్సవ కమిటీ వారికి, సహకరించిన వారికి అభినందలు తెలుపుతూ, ఈ బాలోత్సవ కార్యక్రమంలో ఎంతో ఉత్సాహంగా సుమారు 4వేల మంది విద్యార్థులు పాల్గొనడం సంతోషదాయకం అన్నారు. ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత మాట్లాడుతూ, సుజనాత్మ కతతో ఏ పని చేసినా ఆ వ్యక్తికి మంచి గుర్తింపు ఉంటుందని, నేడు చదువు ఒకటే కాదని చదువుతో పాటు వివిధ రంగాల్లో నైపుణ్యాన్ని పెంపొందించుకో వాల్సిన అవసరం ఉందన్నారు. మన జిల్లా నుండి కూడా 120మంది రాష్ట్రస్థాయి ఆడుదాం ఆంధ్ర కార్య క్రమానికి వెళ్లడం జరిగిందని ఆమె తెలిపారు. పిల్లల్లో నిగూఢమైన నైపుణ్యాన్ని గుర్తించాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. పిల్లల్లో ఉన్న నైపుణ్యాన్ని, సృజనాత్మకతను ప్రోత్సహించేందుకు ఇలాంటి వేదికలు ఎంతగానో తోడ్పడుతాయన్నారు. మాజీ శాసనమండలి సభ్యులు విఠపు బాలసుబ్రమణ్యం మాట్లాడుతూ, గత ఆరు సంవత్సరాల నుండి అమరావతి బాలోత్సవాలు నిర్వహించుకోవడం జరుగుతున్నదని, ఈరోజు ఒంగోలు నగరంలో ప్రకాశం బాలోత్సవ కార్యక్రమం నిర్వహించు కోవడం అభినందనీయమన్నారు. ప్రతిభ విద్యా సంస్థల అధినేత వెంకటేశ్వరరావు మాట్లాడుతూ,ప్రతి వ్యక్తి తమ జీవితంలో ఆనందంగా ఉండాలంటే తోటి వారికి సహాయ సహకారాలు అందిస్తూ, మంచి ఆలోచనలతో సమాజంలో మంచి కార్యక్రమాలు చేపట్టినప్పుడే మనిషి సంతోషంగా ఉంటారని ఆయన అన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పాటిబండ్ల ఆనందరావు మాట్లాడుతూ, పెద్దల అండతో పిల్లల పండుగగా బాలోత్సవ కార్యక్రమాన్ని జరుపుకుంటున్నట్లు తెలిపారు. విద్యార్థులు స్వేచ్ఛగా తమలో ఉన్న కళాత్మక నైపుణ్యాన్ని వెలికి తీయడానికి ఈ కార్యక్రమం వేదిక కావాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఉప జిల్లా విద్యా శాఖాధికారి అనిత రాణి, పివీఆర్ స్కూలు హెచ్ఎం మువ్వ రాధిక, బాలోత్సవ కమిటీ సభ్యులు, వివిధ పాఠశాలల విద్యా ర్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, ప్రజలు పాల్గొన్నారు.

## ‘కొండవీడు ఫెస్ట్ - 2024’ ను ఆస్వాదించాలి:కలెక్టర్

ఒంగోలు, మేజర్‌న్యూస్: చారిత్రక విశేషాలను వీక్షించడంతోపాటు సాహస కృత్యాలకు అవకాశం కల్పించేలా నిర్వహిస్తున్న ‘కొండవీడు ఫెస్ట్ - 2024’ ను ఆస్వాదించాలని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్ సూచించారు. పల్నాడు జిల్లా కొండవీడు కోటపై ఈ నెల 9 మరియు 10వ తేదీలలో జరిగే కొండవీడు ఫెస్టుకు సంబంధించిన బ్రోచర్ను శుక్రవారం తన క్యాంపు కార్యాలయంలో ఆయన ఆవిష్కరించారు. హెలీ రైడ్, పారామోటారింగ్, హాట్‌ఎయిర్ బెలూన్, రాక్ క్లైంబింగ్, కయాకింగ్ బోటింగ్, హార్స్ రైడింగ్, సైకత శిల్ప ప్రదర్శన, డాన్స్ పోటీలు, చిల్డ్రన్ ప్లే ఎగ్జిబిషన్, ఫ్లవర్, చారిత్రక ఫొటో ఎగ్జిబిషన్ మరియు ఫుడ్ ఫెస్ట్ ఉంటాయని ఆయన తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు వీటిని నిర్వహిస్తారని, వయస్సుతో నిమిత్తం లేకుండా ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరూ పాల్గొనేలా నిర్వాహకులు ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ చెప్పారు. మరిన్ని వివరాలకు 8688628881 మరియు 9885474340 ఫోన్ నెంబర్లను సంప్రదించవచ్చని సూచించారు.

## వైవి.సుబ్బారెడ్డిని కలిసిన ఎంపిపి



సిఎస్.పురం, మేజర్‌న్యూస్: తిరుమల తిరుపతి దేవస్థానం ధర్మకర్తల మండలి మాజీ అధ్యక్షులు, వైసీపి రాష్ట్రసీనియర్ నాయ కులు వైవి.సుబ్బారెడ్డినీ మండల పరిషత్ అధ్యక్షుడు మూడమంచు వెంకటేశ్వర్లు,వైసీపి మైనారిటీసెల్ రాష్ట్రకార్యదర్శి షేక్ బుజ్జి (సర్పంచ్) కలిశారు. గురువారం వైసీపి అధిష్ఠానం ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి రాజ్యసభ అభ్యర్థిగా వైవి సుబ్బారెడ్డిని ప్రకటించినందున ఎంపిపి మూడమంచు వెంకటేశ్వర్లు, షేక్ బుజ్జి మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందన శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో మండలానికి చెందిన పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఆలిండియా షెడ్యూల్ క్యాస్ట్ రైట్స్ ప్రొటెక్షన్ సొసైటీ డైరీని ఆవిష్కరించిన ముత్తుముల

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ ఇంచార్జ్ శ్రీ ముత్తుముల అశోక్ రెడ్డిని నియోజకవర్గ ఎస్సి సామాజిక వర్గ సోదరులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పూలమాల శాలువా వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అశోక్ రెడ్డి గారి చేతుల మీదుగా ఆల్ ఇండియా షెడ్యూల్ క్యాస్ట్ రైట్స్ ప్రొటెక్షన్ సొసైటీ డైరీ ని ఆవిష్కరింప చేశారు. ఎస్సి, ఎస్టీ సభ్యుల అభ్యున్నతి కోసం సంస్థ ఏర్పడి, వారి అభివృద్ధి, సంక్షేమం, రక్షణ, విద్యా, ఆరోగ్యం, సామాజిక చైతన్యం కోసం పోరాటం చేస్తున్న సభ్యులకు



అభినందనలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ యామా సంజయ్, జిల్లా ప్రెసిడెంట్ మొత్కూరి శ్రీనివాసులు, గిద్దలూరు మండల ప్రెసిడెంట్ గుర్రాల చంద్రశేఖర్, రాష్ట్ర ఎస్సి సెల్ ప్రధాన కార్యదర్శి గోనా చిన్నకేశవులు, పార్లమెంట్ ఎస్సి సెల్ కార్యదర్శి కత్తి అనోజీరావు, నియోజకవర్గ ఎస్సి సెల్ అధ్యక్షులు గుర్రం దానియేలు, రాచర్ల మండల ఎస్సి సెల్ అధ్యక్షులు తలపాటి దివాకర్, ఆర్‌టిఐ ఓపి వెంకటేశ్వర్లు, పందీటి రజిని బాబు, కంభం మండల ఎస్సి సెల్ అధ్యక్షులు సిరివెళ్ళ రవికుమార్, బొప్పూరి ప్రసాద్, వెంగయ్య, రామకృష్ణ, వినుకొండ చిన్న, మరియు రాచర్ల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కటికే యోగానంద్, పార్లమెంట్ బీసీ సెల్ అధికార ప్రతినిధి నల్లబోతుల శ్రీనివాసులు, పార్లమెంట్ కార్యదర్శి గోపిరెడ్డి జీవన్ రెడ్డి, షేక్ తాహీర్ బాషా, పఠాన్ సనాఉల్లా ఖాన్, సొంటం కళ్యాణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మడనూరులో సామూహిక నిరంతర కూరగాయల సాగు



కొత్తపట్నం, మేజర్‌న్యూస్ : మడనూరు గ్రామములో రైతు సాధికార సంస్థ ఆంధ్రప్రదేశ్ కమ్యూనిటీ నేచురల్ ఫార్మింగ్ మండల అగ్రికల్చర్ ఆఫీసర్ మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో సామూహిక (ఏ.టి.యం) నిరంతర కూరగాయల సాగు మోడల్ నీ చిన్న వెంకటేశ్వర రెడ్డి, షేక్ రెహమాన్ బాషా, సోపిరాల. మనోహర్, కాశింబి సామూహికంగా మొదలు పెట్టడం జరిగింది. ఏకరం విస్తీర్ణంలో సంవత్సరం పొడువునా ఆదాయం పొందే అందుకు గాను 15నుంచి 30 వివిధ రకాల ఆకు కూరలు, కూరగాయలతో ఏ.టి.యం. మోడల్ ను వేయడం జరిగింది. మోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత తరుణంలో ఆకుకూరలు, కూరగాయలు, ఎంత ధర ఉందో మనకు అందరికీ తెలిసిన విషయమే కూరగాయలు,ఆకు కూరలు పకృతి వ్యవసాయ విధానం లో సాగు చేసినట్లు అయితే సంవత్సరం పొడవునా కూరగాయలు ఆకుకూరలు పొందవచ్చు అంతే కాకుండా పండించే ఆకు కూరలు, కూరగాయలు అన్ని కూడా పూర్తిగా పకృతి వ్యవసాయం ద్వారా పండించడం జరుగుతుంది. అవసరం సరిపడగా మిగిలిన వాటిని బయట అమ్ముకునే అవకాశం ఉంటుందన్నారు. ఇలా సాగు చేసిన కూరగాయలు ఆకుకూరలు మంచి రుచికరంతో పాటు తాజా తాజాగా ఉండటం వల్ల మన ఆరోగ్యాన్ని కూడా కాపాడుకున్న వాళ్ళం అవుతాం అని మండల అగ్రికల్చర్ ఆఫీసర్ తెలియజేశారు. పూర్తిగా పకృతి వ్యవసాయము కౌలుకు తీసుకుని చేస్తున్న వేరుశనగ పంటకి గ్రోత్ ప్రమోటర్ అయిన కోడిగుడ్డు నిమ్మ రసం ద్రావనం, వేప బెల్లం ద్రావణాన్ని ప్రకృతి వ్యవసాయ సిబ్బందితో కలిసి తయారీ చేశారు. ఈ కార్యక్రమానికి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్ నరసింహులు. కొట్టం, శ్రీహరి రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## వైసీపీ బలోపేతానికి కృషి చేస్తా

### దద్దాల నారాయణను కలిసిన గంటా దంపతులు

### వైసిపి ఇన్చార్జిని ఘనంగా సన్మానించిన గంటా రమణయ్య, రమణమ్మ

పామూరు, మేజర్ న్యూస్ : గ్రామ గ్రామాన వైసీపీ బలోపేతానికి తన వంతు ఎల్లవేళలా నిరంతరం కృషి చేస్తానని ప్రముఖ రియల్టర్ వైకాపా నాయకులు గంటా రమణయ్య అన్నారు. కనిగిరి వైసీపీ ఇన్చార్జిగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా శుక్రవారం కనిగిరిలో గంటా రమణయ్య దంపతులతో దద్దాల నారాయణ యాదవ్‌ను కలిశారు. కనిగిరిలో ఆయనకు శాలువాలతో ఘనంగా సన్మానిచారు. దాదిరెడ్డిపల్లి పంచా యతీలోని గంటా రమణయ్య వర్గీయులు ఇన్చార్జితో బేటి అయ్యారు. ఈ సందర్భంగా పంచాయితీ పరిధిలోని వైసీపీ నేతలతో పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గంటా రమణయ్య మాట్లాడుతూ రానున్న



రోజుల్లో జరిగే ఎన్నికలలో కనిగిరి కొండమీద వైసీపీ జెండా ఎగరవేసేందుకు తాను నిరంతరం కృషి చేస్తానన్నారు. దద్దాల నారాయణ యాదవ్ మాట్లాడుతూ సేవ కార్యక్రమాలు ఉదృతంగా చేపట్టడం ద్వారా గంటా రమణయ్య చేస్తున్న కార్యక్రమాల పట్ల వారి కుటుంబ సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో బద్దిపూడి జార్జి, బద్దిపూడి దానం,కుమ్మరి కుంట శాంసన్,కుమ్మరి కుంట వేణు,కుమారి ఆశీర్వాదం,గంధం ఇస్రాయిల్ తదితరులు పాల్గొన్నారు.

## నాయిబ్రాహ్మణుల సంక్షేమమే తెదేపా ధ్యేయం:ముత్తుముల



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డిని గిద్దలూరు నాయీ బ్రాహ్మణ సంఘం నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా అశోక్‌రెడ్డి చేతుల మీదుగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయీ బ్రాహ్మణ సాధికార సమితి కరపత్రాలను ఆవిష్కరింప చేశారు. ఈ కార్యక్రమంలో నాయీ బ్రాహ్మణ సంఘం నాయకులు తొండమల్ల బ్రహ్మయ్య, గిద్దలూరు నాయీబ్రాహ్మణ సాధికార సమితి కన్వీనర్లు పసుపుల శివరాం ప్రసాద్, రావిపాటి నాగరాజు, కొకటం ప్రసాద్, బోగోలు నారాయణ, దేవగుడి రామయ్య, కాకర్ల రామేశ్వర రావు, భీమవరం వెంకటేశ్వర్లు, బోధనపు వెంకటేశ్వర్లు, తొండమళ్ళ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన తహాశీల్దారుగా నారాయణరెడ్డి



నిజాంపట్నం, మేజర్‌న్యూస్: నూతన తాసిల్దార్‌గా ఎల్ ఎన్ నారాయణరెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఎన్నికల బదిలీలో భాగంగాగత నాలుగు రోజుల క్రితం వై నాగరాజు నిజాంపట్నం తాసిల్దారుగా బాధ్యతలు చేపట్టిగ వెంటనే ఆయన మరలా బదిలీ అయి బాపట్ల జిల్లా యదనపూడి మండలానికి వెళ్లారు. అయితే ప్రకాశం జిల్లా కందుకూరు మండలంలో తాసిల్దార్ పనిచేస్తున్న ఎల్ ఎన్ నారాయణరెడ్డి బదిలీపై నిజాంపట్నం తాసిల్దారుగా బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రజలకు ఎటువంటి రెవెన్యూ సమస్యలు ఉంటే నా దృష్టికి తీసుకురా వాలన్నారు. మీకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటా నన్నారు. అంతేకాక ఎన్నికలు సక్రమముగా జరిగే విధంగా వివిధ పార్టీ నాయకులు, మండల ప్రజలు సహకరించాలన్నారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది, వీఆర్వోలు, రెవెన్యూ సిబ్బంది, ఆయనను సాధారణంగా ఆహ్వానించి సత్కరించారు.

## జగనన్న సురక్ష కార్యక్రమం



ఉలవపాడు,మేజర్‌న్యూస్: మండలంలోని ఆత్మకూరు గ్రామ సచివాలయం నందు జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కందుకూరు డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ డాక్టర్.ప్రియంవద శుక్రవారం పర్యవేక్షిం చారు.అలాగే నులిపురుగుల దినోత్సవం నివారణ దినోత్సవం కార్యక్రమంలో భాగంగా అంగన్వాడి పిల్లలకు,గర్భవతులకు,ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలల నందు డాక్టర్.శ్రీనివాసులు ఆల్బెండజోలు మాత్రలు మిగించడం జరిగింది.ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్.రమ్య జ్యోతి,సర్పంచ్ నాళం.గోవిందమ్మ, సూపర్వైజర్లు,సిబ్బంది పాల్గొన్నారు.

## దుప్పట్లు వితరణ చేసిన మంగళసూత్రం సినీమా దర్శకుడు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం హయ్యర్ నగర్ లో కోన చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జరుగుతున్న దుప్పట్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖ సినీ రచయిత, దర్శకుడు కోన వెంకట్. ఆయన వెంట పట్టణ అధ్యక్షులు కాగిత సుధీర్ బాబు, వైసీపీ నాయకులు జోగి రాజా, అడే చందు, సాంబ చెన్నకేశవ నాయుడు, మణికంఠ రెడ్డి, రూత్ బాబు, నర్రవుల వెంకట్రావు , ఆడే రాజు,జెండా కృష్ణ పాల్గొన్నారు.

## కౌన్సిల్ ఆఫ్ పీపుల్ రాష్ట్ర వైస్ ప్రసిడెంట్‌గా సురేష్ నియామకం



నగరం, మేజర్‌న్యూస్: జాతీయ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ పీపుల్ రాష్ట్ర వైస్ ప్రసిడెంట్‌గా స్థానిక బీజేపీ నాయకుడు జుజ్జువరపు సురేష్ నియమితులయ్యారు. ఈ మేరకు జాతీయ ప్రసిడెంట్ జ్ఞాన సుందరి నుంచి ఆయన ఉత్తర్వులు అందుకున్నారు. సురేష్ మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో తనను ఎంపిక చేయటంతో ప్రజలకు సేవ చేసేందుకు మరింత బాధ్యత పెరిగిందన్నారు. ఈయన నియామకం పట్ల ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు, ప్రజా సంఘాల నేతలు పలువురు అభినందించారు.

# శ్రీబాలా త్రిపుర సుందరి దేవి శ్రీ చక్ర పీఠం వద్ద కుంకుమార్చన



త్రిపురాంతకం, మేజర్ న్యూస్. త్రిపురాంతకం మండలంలో మహాశక్తి సంపన్నురాలైనస్వయంభూగా వెలసిన శ్రీ మత్ బాలా త్రిపుర సుందరి దేవి అమ్మవారి ఆలయంలో శుక్రవారం అమావాస్య పూజలు వైభవోపేతంగా భక్తులు నిర్వహించారు. భారతీయ సంప్రదాయ ప్రకారం కోరిన కోర్కెలకు కొంగుబంగారమైన శ్రీమత్ బాలా త్రిపుర సుందరి దేవి అమ్మవారి ఆలయంలో భక్తులు సహజంగా వచ్చి దర్శించుకుని వెళ్తుంటారు. అయితే త్రిపురాంతకంలో స్వయంభూగా వెలిసిన శ్రీమత్ బాలా త్రిపుర సుందరి దేవి అమ్మవారికి ఆమెకు ఉత్తర దిక్కున ఉన్న చిన్న వస్తా అమ్మవారికి అమావాస్య రోజున ఎవరికైనా ఎన్నో ఏళ్ల నుండి వివిధ రకాల బాధల నుండి ఇబ్బందులు పడుతున్న భక్తులు అమ్మవారి ఆలయంలో అమావాస్య రోజున ప్రత్యేకంగా పూజించుకుంటే ఈతి బాధలు తొలగిపోయి కోరినకోరికలు నెరవేరి సుఖ సంతోషాలతో అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిన వారు తిరిగి మరల అమ్మవారి ఆలయానికి వచ్చి శ్రీమత్ బాలా త్రిపుర సుందరి దేవి అమ్మవారికి ప్రత్యేకకుమార్చనలు. శ్రీ చిన్న మస్తా అమ్మ వారికి ప్రత్యేకంగా నిమ్మకాయలతో సుగంధ ద్రవ్యాలైన జాజికాయలు మోదుగపువ్వు జాపత్రి యాలకులు లవంగాలు మిరియాలు వాటితోపాటు ఇష్టమైన తీపిపదార్థాలు అమ్మవారికి నైవేద్యంతోపాటు చెల్లించి ఆవు నెయ్యితో దీపాలు వెలిగించి నియమాలతో వేద పండితులతో అర్చన చేయించుకుంటారు.. ఈ క్రమంలోనే ఆలయంలో ఉన్న బలిపీఠం వద్ద బూడిద గుమ్మడి కాయలను పసుపు కుంకుమలతో పూజించి కర్పూర హారతులతో తిప్పి అమ్మవారి ఆలయంలో పగలగొడతారు పగిలిన ముక్కలకు కుంకుమరాశి బలిహరణ చేస్తారు.

# 32వ జాతీయ నాస్తిక సమ్మేళనానికి తరలి రావాలి

మార్టూరు, మేజర్‌న్యూస్: చారువాక రామకృష్ణ 1939 సంవత్సరంలో జన్మించి తన 67వ ఏట అనారోగ్యంతో మరణించారు. ఆయన సాంస్కృతిక కళ విద్యార్థి దశలోనే హేతువాదాన్ని చారువాకాన్ని అధ్యయనం చేసి తన జీవితంలో ఆచరించారు.తాడికొండ సాంస్కృతిక కళాశాలలో ప్రిన్సిపాల్‌గా పనిచేస్తూ తన నాస్తిక భావాలకు అడ్డుగా ఉన్న యాజమాన్యపు చర్యలకు నిరసన తెలియజేస్తూ ఆ ఉద్యోగానికి రాజీనామా ఇచ్చి విశాలమైన సమాజం అనే విద్యాలయాల్లో తన కృషి కొనసాగించారు.బావి భారత పౌరులలో శాస్త్రీయమైన ఆలోచనను నిలబడటానికి 1973 సంవత్సరంలో ప్రగతి విద్యావనం స్థాపించారు. అదే తర్వాత" శార్వాక ఆశ్రమంగా రూపుదిద్దుకుంది. నాస్తికత్వం ఉంటే అదేదో దేవుని తిట్టడంగా భావించటం సమాజంలో ఉంది.అందుకు విరుద్ధంగా జీవితంలోని ఇతరేతర సాంఘిక అసమానతలను ప్రశ్నించడమే వైఖరి కల్పించడమే లక్ష్యంగా సర్వకాశము పనిచేస్తుంది.అందులో భాగంగా కుల నిర్మూలన. మతో న్మాదం. పురుషాధిక్యత.మూఢనమ్మకాలు అంటే అంశాలపై దశాబ్దాలుగా పౌర సమాజంలో. ముఖ్యం గా యువతలో అవగాహన కలిగిస్తుంది.ఈ ఏడాదితో చార్వాక ఆశ్రమం స్థాపించి అర్థ శతాబ్దం అవుతుంది. చార్వాక రామకృష్ణ తన ఉద్యమాన్ని అర్ధ శతాబ్దం పాటు నడిపారు.ఆంధ్రప్రదేశ్. తెలంగాణలో ఎందరినో ప్రభావితం చేశారు.దీనిలో భాగంగానే శనివారం నుండి ఆదివారం వరకు జరిగే 32 వ జాతీయ నాస్తిక సమ్మేళనానికి తరలి రావాలని పిలుపునిచ్చారు.

## రోడ్డు భద్రత అవగాహన సదస్సు నిర్వహించిన ఆర్టీవో, బ్రేక్ ఇన్స్పెక్టర్లు




త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: అనంతపురం హైవే రహదారిలో వాహనాలు నిత్యం రాకపోకల్లో ప్రమాదం జరుగుతున్నాయి ఈ ప్రమాదాలు నివారించేందుకు వాహనదారులకు అవగాహన కల్పించి ప్రమాదాలు నివారించేందుకు ఆర్టీవో అమర్ నాయక్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ మాధవరావులు శుక్రవారం మండలం లోని హైవే ప్రధాన రహదారిలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ ప్రధాన హైవే రహదారిలో పెద్ద వాహనాలతో పాటు టూ వీలర్ ఫోర్ వీలర్ వాహనాలు వేగంగా వస్తు రోడ్డు ప్రమాదాలు గురవుతుంటాయి. ఈ ప్రమాదాలు జరగకుండా జాగ్రత్త పడే విధంగా వాహన చోదకులకు ఆర్టీవోఅమర్ నాయక్ బ్రేక్ ఇన్స్పెక్టర్ మాధవరావులు ప్రధాన రహదారిలో వాహనదారులను ఒక చోట చేర్చి ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తగు సూచనలు ఇచ్చారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపడం . హెల్మెట్ లేకుండా కార్ డ్రైవర్లు సీటు బెల్టు పెట్టుకోవాలని వాహనదారులకు సూచ నలు ఇచ్చారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ప్రవర్తించి అతి వేగంగా వెళ్లి ప్రమాదాన్ని గురికాకుండా తన సూచనలు ఇచ్చిన పాటించకపోవడం ప్రమాదాలకు గురి కావడంతో పాటు కేసు నమోదు చేసిచట్ట పరమైన చర్యలు కఠినం గాతీ సుకోవడం జరుగుతుందని వాహనదారులను హెచ్చరించారు.

## పీవీ నరసింహారావుకు భారతరత్న పురస్కారం హర్షనీయం



వేమూరు(భట్టిప్రోలు),మేజర్‌న్యూస్: బహు ముఖ ప్రజ్ఞాశాలి,బహుభాషా కోవిదుడు,దేశ ఆర్థిక వ్యవస్థకు పునాది వేసిన,మాజీ ప్రధాని,తెలుగు తేజం పీవీ నరసింహారావు కు భారతరత్న పురస్కారం కేంద్ర ప్రభుత్వం ప్రకటించటం అభినందనీయమని ప్రొఫెసర్ విశ్వనాథం పేర్కొన్నారు. శుక్రవారం వేమూరు లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ భారతదేశ ఆర్థిక వ్యవస్థకు ప్రధానిగా పీవీ నరసింహారావు ఉన్న కాలంలోనే బాటలు వేశారన్నారు. పివి నరసింహారావు తెలుగువాడు కావటం తెలుగు వారందరికి గర్వకారణమన్నారు.నేటి రాజకీయాల్లో ఆస్తులు సంపాదనే ధ్యేయంగా పనిచేస్తున్న దేశ రాజకీయాల్లో,ఒక సంపన్న కుటుంబంలో పుట్టి తన ఆస్తులను పేదలకు పంచిన మహోన్నత వ్యక్తి పీవీ నరసింహారావు అన్నారు. రాష్ట్రంలో భూసంస్కరణ లు ప్రవేశ పెట్టి పేదలకు భూములు పంపిణీ చేసిన మహనీయుడని పేర్కొన్నారు.దేశ బంగారాన్ని తాకట్టు పెట్టే పరిస్థితి నుంచి నేడు బలీయమైన ఆర్థిక శక్తిగా భారతదేశం అవతరించిందంటే పివి ఆర్థిక సంస్కరణలే కారణమని తెలియజేశారు.ఇటువంటి ధార్శనికుడు అయినటువంటి వ్యక్తికి భారతరత్న రావడం తెలుగు వారందరికీ గర్వకారణమ ని డాక్టర్ విశ్వనాథ్ తెలియజేశారు.ఈ సందర్భంగా భారత ప్రభుత్వానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ప్రజలకు పారదర్శకమైన సేవలు అందించాలి



వేమూరు(భట్టిప్రోలు), మేజర్‌న్యూస్: ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలకు పారదర్శకమైన సేవలు అందించే విధంగా పనిచేయాలని జిల్లా ఉపాధి కల్పన అధికారి, వేమూరు మండల ప్రత్యేక అధికారి విష్ణుమూర్తి తెలియజేశారు. గ్రామదర్శిని కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జంపని గ్రామంలో అధికారులు పర్యటించారు.గ్రామ సచివాలయాన్ని,ప్రభుత్వ పాఠశాలను,అంగన్వాడి కేంద్రాన్ని, అర్బన్ హెల్త్ సెంటర్ ను సందర్శించారు,ఈ సందర్భంగా ప్రజలకు అందుతున్న సేవలను గురించి అడిగి తెలుసుకున్నారు. నిర్మాణంలో ఉన్న గ్రామ సచివాలయ నూతన భవనాన్ని పరిశీలించారు.అనంతరం గ్రామ సచివాలయంలో పంచాయతీ, సచివాలయ సిబ్బందితో మాట్లాడి ప్రజలకు అందిస్తున్న సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు సేవలు విస్తృత ఫలితాలు అందించాలనే ఉద్దేశంతోనే సచివాలయ వ్యవస్థ రూపొందించిందని,దాని ద్వారా ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింతగా చేరువ చేయాలన్నారు. కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి వివేకానంద,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## అవ్వ తాతలకు అండగా కోన



బాపట్ల టౌన్,మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా బాపట్ల టౌన్ 24 వ వార్డు సచివాలయం పరిధిలో కోన చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇమ్మడిశెట్టి వారి పాలెం లో పెన్షన్ దారులకు దుప్పట్లు పంపిణి కార్యక్రమంలో పాల్గొన్న బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి. ఈ కార్యక్రమంలో చేజర్ల నారాయణరెడ్డి, ఇమ్మడిశెట్టి శ్రీనివాసరావు, ఆడే క్యాథరిన్ రాజు, చింతల రాజశేఖర్, సీకే నాయుడు పార్టీ నాయకులు కార్యకర్తలు వార్డు వాలంటీర్లు ప్రజలు పాల్గొన్నారు.

## రైలు కింద పడి యువతి మృతి

సింగరాయకొండ, మేజర్‌న్యూస్: రైలు కిందపడి ఓ యువతీ బలవన్మరణానికి పాల్పడిన సంఘటన శుక్రవారం సింగరాయకొండ రైల్వే స్టేషన్ పరిధిలో జరిగింది. రైల్వే పోలీసుల సమాచారం మేరకు జరుగుమల్లి మండలం ఎడ్లూరుపాడు గ్రామానికి చెందిన కుసుమ (27) సింగరాయకొండ రైల్వే స్టేషన్ లోని ఒకటో నెంబర్ ప్లాట్ ఫామ్ పైనుండి ఎదురుగా వస్తున్న రైలు కిందపడి మృతి చెందింది. సమాచార తెలుసుకున్న రైల్వే పోలీసులు సంఘం నా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఒంగోలు రైల్వే ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు.

## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన సీఐ డి వెంకటేశ్వరరావు



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని శుక్రవారం ఎలక్షన్ పోలింగ్ కేంద్రాలను తనిఖీ నిర్వహించిన కనిగిరి సీఐ డీ వెంకటేశ్వరరావు ఈ సందర్భంగా మాట్లాడుతూ రాబోయే ఎన్నికల సమయం సమీపిస్తున్న తరుణంలో గ్రామాల్లో ఎలాంటి అవాం ఛనీయ సంఘటనలు జరగకుండా ఉండాలని నిబంధనలు తొలగించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు ఈ కార్యక్రమంలో హనుమంతునిపాడు ఎస్సై పులి శివ నాగరాజు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా పురందరదాసు ఆరాధన మహోత్సవం

అద్దంకి, మేజర్‌న్యూస్: కన్నడ పద కవితా పితామహుడు శ్రీ పురందరదాసు ఆరాధన మహోత్సవం అద్దంకి పట్టణంలోని మెయిన్ రోడ్డులో గల ఆయన విగ్రహం వద్ద శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తిరుమల తిరుపతి దేవస్థానం దాస సాహిత్య ప్రాజెక్ట్ మరియు శ్రీ దాస భారతీయ జానపద కళాక్షేత్రం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి అధ్యక్షులు చెన్నుపల్లి నాగేశ్వరరావు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ముందుగా పురందరదాసు విగ్రహానికి పూజా కార్యక్రమాల అనంతరం సాహితీ పెద్దలు పూలమాలలు వేశారు. ఈ సందర్భంగా చెన్నుపల్లి నాగేశ్వరరావు మాట్లాడుతూ పురందరదాసు విగ్రహం అద్దంకిలో స్థాపించటం మా సభ్యులందరి పూర్వజన్మ పుణ్యఫలం అని పురంధర దాసుల కీర్తనలు పండితుడు పామురుడికి అర్థమగు రీతిలో రచించడం జరిగిందన్నారు. రిటైర్డ్ ఆర్ జె డి యు దేవపాలన మాట్లాడుతూ పురందరదాసు విగ్రహం భారతదేశంలోనే రెండవ విగ్రహం మన అద్దంకిలో స్థాపించడం జరిగిందని, ఇది అద్దంకి చరిత్రకు మనిపూసలా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ఎంతో మంది



జానపద కళాకారులను తిరుమల తిరుపతి దేవస్థానం దాస సాహిత్య ప్రాజెక్ట్ ద్వారా ఆధ్యాత్మికముగా తీర్చిదిద్దుతున్న చెన్నుపల్లి నాగేశ్వరావు ఎంతో గొప్ప అధ్యాత్మక కళాకారుడు అని అన్నారు. పురందరదాసు కీర్తనలలో ఎంతో అద్భుతమైన పద సాహిత్యము, అద్భుతమైన కీర్తనలను అందించారని వారణాసి రఘురామ శర్మ అన్నారు. ఈ కార్యక్రమంలో అన్నమనేని వెంకటరావు, మాదాల దానయ్య, గాడేపల్లి దివాకర దత్తు, జ్యోతి రమేష్ బాబు, అనంతా రెడ్డి, వెంకటేశ్వర్లు, బాబురావు, రామాంజనేయులు, శ్రీనివాసరావు, రమేష్, మస్తాన్ రావు, భాషా, ఉమా అన్నపూర్ణ, వరలక్ష్మి, సుజాత, తదితరులు పాల్గొన్నారు. అనంతరం దాస సాహిత్య ప్రాజెక్ట్ భజన మండలి సభ్యులచే భజన కార్యక్రమాలు జరిగాయి.

# బహుజనులకు న్యాయం జరగాలంటే బీఎస్పీ రావాలి

చీరాల, మేజర్ న్యూస్: బహుజన సమాజ్ పార్టీ అధికారంలోకి వస్తేనే బహుజనులకు న్యాయం జరుగుతుందని రాష్ట్ర అధ్యక్షుడు బి పరంజ్యోతి పేర్కొన్నారు. బహుజన్ సమాజ్ పార్టీ కార్యాలయాన్ని రాష్ట్ర అధ్యక్షుడు బి పరంజ్యోతి అధ్యక్షతన నియోజకవర్గ అధ్యక్షుడు గొర్రెపాటి రవికుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న వసుంధర కాంప్లెక్సులో శుక్రవారం బి పరంజ్యోతి బహుజన సమాజ్ పార్టీ కార్యాలయాన్ని రిబ్బన్ కట్ చేసి అట్టహాసంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పరం జ్యోతి మాట్లాడుతూ పూలే, అంబేద్కర్ సిద్ధాంతాలకు ఆశయాలను అనుగుణంగా నడుస్తున్న పార్టీ బీఎస్పీ అని గుర్తు చేశారు. నియోజక వర్గంలో అత్యధికంగా బీసీ, ఎస్సీ, ఎస్టీ, ముస్లిం మైనార్టీ వర్గాల వారు ఉన్నారని, వారిని పాలకులుగా రాణివ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికల్లో బహుజను లందరూ బహుజన సమాస్ పార్టీకే



ఓటు వేసి అసెంబ్లీకి పంపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్టేట్ కోశాధికారి కాకి ప్రసాద్, జోనల్ కోఆర్డినేటర్ జగన్‌మోహన్, జిల్లా అధ్యక్షుడు కాగిత కోటేశ్వరరావు, నియోజకవర్గ ఇంచార్జి కాటి మార్క్, జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ బాజీ షరీఫ్, ఇంచార్జి సంగీతరావు, సీనియర్ నాయకుడు దుడ్డు భాస్కర్‌రావు, పుల్లయ్య, వంశీ, ఎడ్లూరి సంగీతరావు, కలాం, వాసు, డేవిడ్, నతానియేలు, పృధ్వి, ఘోరె, చంటి, వెంకటస్వామి, సుధాకర్, శీలం రవి, రూప, సుమ, శివప్రసాద్, బ్రహ్మయ్య, జగదీష్, సామేలు, దాసు తదితరులు పాల్గొన్నారు.

# వైభవంగా ప్రసన్నాంజనేయునికి దశసహస్ర కదలీఫలార్చన

అద్దంకి, మేజర్‌న్యూస్: ప్రసిద్ధి పుణ్యక్షేత్రమైన సింగరకొండ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానంలో శుక్రవారం అమావాస్య సందర్భంగా స్వామివారికి దశసహస్రకదళీఫలార్చన పూజ అత్యంత వైభవోపేతంగా జరిగింది. ప్రాతఃకాల సుప్రభాతం, గోపూజ, బిందె తీర్థం అనంతరం స్వామి వారికి అభిషేక కార్యక్రమం, అలంకరణ జరిగాయి. అనంతరం వేద పండితులు, అర్చకులు, ఉభయ దాతలు వేద స్వస్తి మంగళ వాయిద్యములతో ఆలయ ప్రదక్షిణ, వినాయక సుబ్రహ్మణ్య స్వామివారికి



జీవద్వజ ఉష్ట్ర వాహనానికి నారికేళఫల సమర్పణ చేశారు. తదుపరి గణపతి పూజ, రిత్విక్వరుణ అనంతరం 11 ఆవృత్తములుగా దేవస్థాన వేద పండితులు, అర్చకులు పదివేల అరటి పండ్లతో పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం స్వామివారికి మహానివేదన పంచహారతులు కార్యక్రమం జరిపించారు. ఈ కార్యక్రమానికి ఉభయ దాతలుగా గుంటూరు పట్టణానికి చెందిన శ్రీ న్యూ మార్నింగ్ స్టార్ ట్రావెల్స్ ప్రొప్రైటర్ పొనకాల శ్రీనివాసరావు మరియు కుటుంబ సభ్యులు వ్యవహరించారు. పూజా కార్యక్రమాల అనంతరం వేద పండితులు, అర్చకులు ఉభయ దాతలను, భక్తులను ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయానికి వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ ఈవో సుభద్ర నేతృత్వంలో సిబ్బంది ఏర్పాట్లు పర్యవేక్షించారు.

# కరణం వెంకటేష్‌కు భారీగా మద్దతు

చీరాల రూరల్, మేజర్ న్యూస్: శాసన సభ్యుడు కరణం బలరాం కృష్ణమూర్తి మరియు నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కరణం వెంకటేష్‌భాబు లకు భారీగా మద్దతు లభిస్తుంది. స్థానిక రామకృష్ణాపురంలోని క్యాంపు కార్యాలయంలో 31వ వార్డు కౌన్సిలర్ సల్లూరి సత్యానందం ఆధ్వర్యంలో



శుక్రవారం పలువురు నాయకులు కరణం బలరాంను, కరణం వెంకటేష్‌బాబును మర్యాద పూర్వకంగా కలుసుకుని తమ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా సల్లూరి సత్యానందం మాట్లాడుతూ కరణం వెంకటేష్ బాబు నియోజకవర్గంలోని ప్రజలందరి పట్ల సన్నిహితంగా ఉంటూ వారి సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని వాటి పరిష్కారానికి తన వంతు పూర్తి కృషి చేస్తున్నారని దాని పట్ల ఆకర్షితులమై మద్దతు తెలుపుతున్నామని అన్నారు. కరణం బలరాంను కలుసుకుని, కరణం వెంకటేష్‌బాబుకు మద్దతు తెలిపిన వారిలో సల్లూరి దస్తగిరి, నూనె నతానియేలు, సల్లూరి ఇస్మాయిల్, దాసరి వసంతరావు, సల్లూరి రవికుమార్, సల్లతోటి ఆనంద్, దేవయ్య, సల్లూరి దయానందం తదితరులున్నారు.

# ప్రభుత్వ సిబ్బంది సామాజిక స్పృహతో పనిచేయాలి

చీరాల రూరల్, మేజర్‌న్యూస్: ప్రభుత్వ సిబ్బంది ప్రజలకు సేవలందించే క్రమంలో సామాజిక స్పృహతో పనిచేయాలని కలెక్టర్ రంజిత్ భాష సూచించారు. మండలంలోని వాడరేవు గ్రామంలో కలెక్టర్ రజింత్ భాష క్షేత్ర స్థాయిలో శుక్రవారం విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడీ కేంద్రం, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రాధమిక పాఠశాల, వైయస్సార్ గ్రామీణ ఆరోగ్య కేంద్రం, రైతు భరోసా కేంద్రం, జగనన్నకాలనీ, గ్రామ



సచివాలయాలను కలెక్టర్ రంజిత్ భాష ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం అధికారులకు పలు సూచనలు, సలహాలు అందజేసి, విద్యార్థినీలకు పోషకాహార విలువలు కల్గిన మాత్రలు అందజేశారు. ఈ కార్య క్రమంలో ఆర్డీవో సూర్యనారాయణరెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి ఎస్ విజయమ్మ, జిల్లా మరియు మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# త్వరగా విగ్రహా ఏర్పాట్లు పూర్తి చేయాలి

చీరాల రూరల్, మేజర్ న్యూస్: అంబేద్కర్ కాంస్య విగ్రహా ఏర్పాట్లను త్వరగా పూర్తి చేయాలని శాసన సభ్యుడు కరణం బలరాం కృష్ణమూర్తి అధికారులకు సూచించారు. స్థానిక ముక్కోణం పార్కు వద్ద జరుగుతున్న అంబేద్కర్ కాంస్య విగ్రహావిష్కరణ పను లను శుక్రవారం కరణం బలరాం అధికారులు, నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కరణం బలరాం అధికారులకు, నాయకులకు పలు సూచనలు, సలహాలు అందజేసి ఏర్పాట్లను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గుంటూరు



మాధవరావు, బత్తుల అనిల్, కంపా అరుణ్, కలవకూరి యానాదిరావు, సల్లూరి సత్యానందం, గుంటూరు ప్రభాకర్‌రావు, షేక్ కబీర్, కట్టా రాము, మున్సిపల్ డీఈ పి యేసయ్య తదితర మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# వ్యక్తి గత పరిశుభ్రత తప్పక పాటిద్దాం

చీరాల, మేజర్ న్యూస్: ఆరోగ్యానికి ప్రధాన నియమం మనమందరం వ్యక్తి గత శుభ్రత పాటించడమేనని ఇంచార్జి ప్రధానోపాధ్యాయుడు కె రాజేంద్రప్రసాద్ సూచించారు. జాతీయ నులి పురుగుల దినోత్సవం సందర్భంగా శుక్రవారం స్థానిక పేరాల ఆంధ్రరత్న మున్సిపల్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల చేత



ఆల్బెండజోల్ మాత్రలను మిగించారు. ఈ సందర్భంగా ఇంచార్జి ప్రధానోపాధ్యాయుడు రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ నులి పురుగులు కడుపులో చేరడం వలన రక్తహీనత వంటి సమస్యలు వస్తాయని గుర్తు చేశారు. పిల్లల చేత ప్రతి ఆరు నెలలకొకసారి డీ వార్మింగ్ ప్రక్రియ చేయించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సైన్సు టీచర్ పవని భానుచంద్రమూర్తి, గుంటూరు త్రివిక్రమ్, సందీప్ తదితర ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది పాల్గొన్నారు.

# బిజెపి సభ్యులకు నియామక పత్రంల అందజేత



గిద్దలూరు, మేజర్‌న్యూస్: గిద్దలూరు నియోజకవర్గం రాష్ట్ర కిసాన్ మోర్చా అధ్యక్షుడు చిగురుపాటి కుమార్ స్వామి మరియు జిల్లా అధ్యక్షుడు బొంతల కృష్ణ ఆదేశాలు మేరకు గిద్దలూరు అసెంబ్లీ కన్వీనర్ గా ఎడవల్లి గురు స్వామి గిద్దలూరు రూలర్ కిసాన్ మోర్చా అధ్యక్షుడు బి కోటిరెడ్డి గిద్దలూరు కిసాన్ మోర్చా టౌన్ అధ్యక్షుడు బాదం జయ ప్రకాష్ నియమించడం జరిగినది. రాష్ట్ర కిసాన్ మోర్చా పిడతల రమేష్ రెడ్డి చేతుల మీదగా నియమక పత్రం అందించడం జరిగినది.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రాష్ట్ర కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యుడు పిడతల రమేష్ రెడ్డి గిద్దలూరు అసెంబ్లీ కో కన్వీనర్ గుమ్మా రాముడు యాదవ్, ప్రకాశం జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి దూదేకుల బాదుల్లా ప్రకాశం జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షుడు కంచర్ల ప్రవీణ్ కుమార్ గౌడ్, ప్రకాశం జిల్లా ఓబీసీ మోర్చా కార్యదర్శి నున్న వీర చక్రం. మైనార్టీ మోర్చా నాయకులు షేక్ ముతహర్ సుల్తాన, షేక్ రమీజా, ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది.

# జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కి కృతజ్ఞతలు

## - తాతినేని శ్రీరామ్

చీమకుర్తి, మేజరన్యూస్:మార్చి 31 తో ముగియనున్న జనసేన క్రియాశీలక సభ్యత్వం భీమాను జూన్ 30 వరకు 3.5 కోట్ల సొంత నిధులతో పొడిగించిన జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కి సంతనూతలపాడు నియోజకవర్గ జనసేన క్రియాశీలక సభ్యులు అందరి తరుపున తాతినేని శ్రీరామ్ చీమకుర్తి పట్టణ జనసేన పార్టీ అధ్యక్షుడు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా తాతినేని శ్రీరామ్ ఒక ప్రకటనలో మాట్లాడుతూ ఏ పార్టీకైనా వెన్ను దన్ను కార్యకర్తలు. తమకు నచ్చిన పార్టీ ఏ స్థితిలో ఉన్న తమ జవసత్వాలు మోపి క్షేత్ర స్థాయిలో ప్రజలకు చేరువ చేసేది కార్యకర్తలే. ఇలాంటి కార్యకర్తలను అండదండగా ఉండాల్సింది నాయకుడు. నాయకులలో ఉత్తమ నాయకులు వేరయా అనే విధముగా పవన్ కళ్యాణ్ తమ జనసేన కార్యకర్తలు పట్ల మమకారం



చూపిస్తున్నారు. తల్లి తండ్రి తమ బిడ్డల పట్ల ఎలాంటి ప్రేమ మమకారం చూపిస్తారో పవన్ కళ్యాణ్ తమ జనసైనికులు పట్ల అలాంటి అనురాగాన్ని చూపించడం మనందరి గర్వకారణం అని తాతినేని శ్రీరామ్ అన్నారు. దేశంలో ఏ రాజకీయ పార్టీ లో కూడా ఇలాంటి సౌలభ్యం లేదు. ఇప్పటివరకు 226 మంది ప్రమాదవశాత్తు ప్రాణాలు కోల్పోయిన జనసేన క్రియాశీలక కుటుంబసభ్యులకు 5 లక్షలు చొప్పున ఆర్థిక సాయం చేయటం జరిగింది. ఇలాంటి సంఘటనలు వల్ల అధినేత పవన్ కళ్యాణ్ చూపిస్తున్న ఉదార బుద్ధికి మరోసారి హర్షం వ్యక్తం చేస్తూ సంతనూతలపాడు నియోజకవర్గ జనసేన పార్టీ మరియు చీమకుర్తి జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు తరుపున తాతినేని శ్రీరామ్ గారు ధన్యవాదాలు తెలిపారు.

## గిద్దలూరును జనసేనకు కానుకగా ఇస్తాం

గిద్దలూరు, మేజర్ న్యూస్ : గిద్దలూరు లోని బలిజ సంఘం కార్యాలయం నందు గిద్దలూరు రాచర్ల కొమరోలు మండలాలకు చెందిన కాపు నేతల సమావేశం జరిగింది.ఈ సమావేశంలో కాపు నేతలు, గిద్దలూరు నియోజకవర్గానికి జనసేన టికెట్ ను కేటాయించాలని తీర్మానించారు. పలువురు నాయకులు, కుల పెద్దలు ప్రసంగిస్తూ, కేవలం రెండు సామాజిక వర్గాల వారు మాత్రమే కాపు వోట్లను



దండుకొని, రాజ్యాధికారాన్ని సాగిస్తున్నారని, వారి వల్ల కాపు జాతికి ఒనగూరిన ప్రయోజనం ఏమి లేదని ఆవేదన వ్యక్తం చేశారు.2009 ఎన్నికల్లో, జిల్లాలోనే అత్యధిక కాపు ఓటర్లను కలిగిన గిద్దలూరు నియోజకవర్గం, పిఆర్పి అభ్యర్థిని గెలిపించి, చిరంజీవికి కానుకగా, ఇవ్వడం జరిగిందని గుర్తు చేశారు. ఆ తరువాత, ప్రస్తుతం పవన్ కళ్యాణ్ నేతృత్వంలో జనసేన పార్టీ, కాపుల్లో రాజ్యాధికార నమ్మకానికి బీజాలు వేసిందని, కాబట్టి 2024 ఎన్నికల్లో గిద్దలూరు నియోజక వర్గాన్ని, జనసేన పార్టీకి కేటాయిస్తే, మరో మారు కాపుల సత్తా చూపించి, జనసేన సీటును, పవన్ కళ్యాణ్ గారికి గిఫ్ట్ గా ఇస్తామని ముక్తకంఠంతో పేర్కొన్నారు.

## 13న వెలిగండ్ల మండల సర్వసభ్య సమావేశం

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: ఈనెల 13వ తేదీ మండల సర్వసభ్య సమావేశం జరుగుతుందని నూతన ఎంపీడీవో సిహెచ్ రామచంద్రరావు తెలిపారు ఈ సమావేశానికి ఎంపీపీ రామన మహాలక్ష్మి అధ్యక్షతన జరుగుతుందని కనుక మండలంలోని ఎంపీటీసీలు సర్పంచులు కోఆప్షన్ సభ్యులు సంబంధిత అధికారులు తప్పనిసరిగా పాల్గొని సమావేశం విజయవంతం చేయాలని ఆయన అన్నారు.

## ఆశలకు కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలి

కనిగిరి, మేజర్‌న్యూస్ : ఆశ కార్యకర్తలకు కనీస వేతనం రూ 26వేలు ఇవ్వాలని సిఐటియు జిల్లా కార్యదర్శి పీసీ కేశవరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సమస్యల పరిష్కారం కోసం చలో విజయవాడ కార్యక్రమానికి వెళ్తున్న ఆచాలను పోలీసులు నిర్బంధించడానికి వ్యతిరేకిస్తూ శుక్రవారం సాయంత్రం కనిగిరి పట్టణంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. నిరసన కార్యక్రమాన్ని




ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఆశాలకు పనిభారం తగ్గించడంతోపాటు రిటైర్డ్ బెనిఫిట్స్ రూ 5 లక్షలు అందజేయాలని కోరారు. జీవితంలో సగాన్ని పెన్షన్ గా ఇవ్వాలని, నర్సుల నియామకంలో వెయిటేజీ ఇవ్వాలని కోరారు. మరణించిన వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగాన్ని ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆశాల సమస్యలు పరిష్కరించే వరకు పోరాటం ఆగదన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు నరేంద్ర, యు పిచ్చయ్య, జి శీను, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు పద్మ, సుకన్య, రమాదేవి ,అచ్చమ్మ ,సుజాత, హర్ష ,రెబ్బమ్మ ,దినాభి ,ఉష తదితరులు పాల్గొన్నారు.

## ఆశావర్కర్ల అరెస్టులను ఖండించండి

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: డిమాండ్ల సాధన కోసం ఆశ వర్కర్లు చలో విజయవాడకు పిలుపునిచ్చిన నేపథ్యంలో పోలీసులు నిర్బంధించి, ఎక్కడకక్కడ అరెస్టు చేయటం దుర్మార్గమని వారన్నారు. వెలిగండ్ల మండల కేంద్రంలో కూడా అరెస్టు చేసి మహిళలుఅని అనుకోకుండా నిర్బంధించారని రాత్రుల పూట లీడర్లు ఇళ్ల వద్ద కానిస్టేబుల్ అక్కడే తెల్లవారేదాకా కాపలా కాశి పడుకున్నారని ఇలాంటి దుర్మార్గమైన చర్య ఎన్నడూ లేదని ప్రభుత్వము భయభ్రాంతులకు గురిచేస్తుందని తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని, చర్చల్లో పాల్గొని ఆమోదించిన అంశాలను జీవో కాపీలు విడుదల చేయాలని, అక్రమ అరెస్టులు చేసిన రాష్ట్ర నాయకులు, ఆశ వర్కర్ల కేసులు ఎత్తివేయాలని వారు డిమాండ్ చేశారు. అనంతరం మండల ఆశా వర్కర్స్ యూనియన్ నాయకురాలు మల్లెల రాణి మాట్లాడుతూ డిమాండ్ల సాధన కోసం ఆశ వర్కర్లు చలో విజయవాడకి



ఎల్లనీయకుండారాష్ట్రంలో కొత్తగా వచ్చిన పోలీసు వ్యవస్థ వారి సొంత ప్రయోజనాల కోసము ప్రభుత్వం దృష్టిలో మంచి పేరు తెచ్చుకోవాలని ఇలాంటి కార్యక్రమాలు చేపట్టి నిర్బంధించటం తగిన పని కాదని ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని మా సమస్యలను వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు.దానికి నిరసనగా శుక్రవారం మండల కేంద్రంలో మరియు నాగిరెడ్డిపల్లి ఆరోగ్య కేంద్రంలోరాస్తారోకో చేసి అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగినది. ఈ కార్యక్రమంలో కె ఎస్తేరమ్మ ,లక్ష్మి, కాకర్ల ధనలక్ష్మి, బీబీ ఫాతిమా, దేవ కుమారి, బాలంకమ్మ, అచ్చమ్మ ,ఈశ్వరమ్మ, అంజమ్మ, రత్తమ్మతదితరులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్ ఆసరా చెక్కుల పంపిణీ

వేటపాలెం, మేజరన్యూస్: వేటపాలెం మండల తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో ఘనంగా వై ఎస్ ఆర్ ఆసరా కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి అసంఖ్యంగా మహిళలు హాజరవడం విశేషం. సభాధ్యక్షులు ఏ పి ఎం బూదాటి శ్రీనివాస రావు ప్రసంగిస్తూ చీరాల నియోజక వర్గ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి ముఖ్యంగా మహిళలకు అందుతున్న సంక్షేమ పథకాల ఫలితమే ఈ మహిళాధరణ అని అన్నారు. యువనేత వై సి పి ఇంచార్జ్ వెంకటేష్ బాబు హెల్త్ పరంగా ఇబ్బంది ఉన్న మీ కోసం వచ్చారని తెలుపుతూ, ఎం ఎల్ ఏ బలరాం గారు కూడా ఒంగోలు నుండి ఈ మీటింగ్ కు హాజరువడం కోసం వచ్చారని వారికీ మనందరి తరపున ప్రత్యేక ధన్యవాదములు తెలుపుదామని అన్నారు. ముందుగా వెంకటేష్ బాబు మాట్లాడుతూ ముందుగా నియోజకవర్గ ప్రజలకు నేను రుణపడి ఉంటానని ఎందుకంటే దురదృష్టవశాత్తు నాకు జరిగిన యాక్షిడెంట్ వల్ల ఆసుపత్రిలో ఉన్నప్పుడు హిందువులు దేవాలయాలకు, క్రైస్తవులు చర్చిలకు, ముస్లీములు మశీదులకు వెళ్లి నా ఆరోగ్యం బాగు పడాలని ప్రార్థనలు చేశారాని వారికి నా ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. ఇప్పుడు జరుగుతున్న నాల్గవ విడత వై ఎస్ ఆర్ ఆసరా ఒక ప్రత్యేకత సంతరించుకున్నదని అందుకు కారణం ఎక్కువ శాతం మన నియోజకవర్గం లో మహిళలకు లబ్ది పొందడమేనని అన్నారు.తదుపరి ఎం ఎల్ ఏ బలరాం మూర్తి చేతుల మీదుగా చెక్కు అందజేస్తూ సుమారు గా మండలంలో 1335 డ్వాక్రా మహిళలకు ఆసరా అందుతుందని చెక్కు అందించడం జరిగింది. ఈ సందర్భంగా మహిళలు అత్యుత్సాహంతో కరణం బలరాం మూర్తికి మరియు తనయుడు వెంకటేష్ బాబు కు గజమాల వేసి



ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమం లో చిన్నారి వేసిన భారత నాట్యం అందరిని ఆకర్షించింది.ఎం ఎల్ ఏ బలరాం పాపను ముద్దుగా పిలిసి ప్రత్యేక బహుమతిని అందజేస్తూ చిన్నారికి మున్ముందు మంచి భవిష్యత్తు కలగాలని అభిలాషించారు.ఈ కార్యక్రమం లో మండల అభివృద్ధి అధికారి రూతమ్మ, శర్మ, జయరాజు, ఇంకా పార్టీ నాయకులు కార్యకర్తలు, మండల పరిధిలోని మహిళలు పాల్గిన్నారు.

## జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం
### -ప్రారంభించిన సిఐ ,నగర పంచాయతీ కమిషనర్

పొదిలి,మేజర్‌న్యూస్ : జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో బాగంగా శుక్రవారం సర్కిల్ ఇన్స్‌పెక్టర్ మల్లిఖార్జునరావు భవిత కేంద్రంలో, కమిషనర్ చంద్రశేఖరరెడ్డి కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో పిల్లలకు మాత్రలను మ్రింగించి కార్యక్రమాన్ని



ప్రారంభించారు. ఉప్పలపాడు పిహెచ్‌సీ వైద్యులు డాక్టర్ సుగుణకుమార్, శరత్ చంద్ర మాట్లాడుతూ ఆరోగ్యంగా ఉండేందుకు పాటించాల్సిన పద్దతుల గురించి వివరించారు. మాత్రలు మ్రింగటం ద్వారా కలిగే ప్రయోజనాలను గురించి తెలిపారు. 15,129 మంది పిల్లలకు ఆరోగ్యశాఖ సిబ్బంది ద్వారా మాత్రలను మ్రింగించటం జరిగిందని వారు తెలిపారు. సుమారు 95శాతం పూర్తయినట్లు చెప్పారు. కార్యక్రమంలో కేజిబివి ప్రిన్సిపల్ అనూరాధ, శానిటరీ ఇన్స్‌పెక్టర్ మారుతీరావు, ఏఎన్ఎం విజయ, మహిళా పోలీస్ నాగలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీలకు రిపోర్టర్ కుమారి సాయం

చీరాల, మేజర్ న్యూస్: క్యూ-5 మీడియా ప్రతినిధి మేరీ కుమారి ఏరియా హాస్పటల్ లోని గర్భిణీలకు తన వంతు సాయం అందజే శారు. హాస్పటల్ సూపరిటెండెంట్ సుభాషిణి ఆధ్వర్యంలో శుక్రవారం విలేకర్ మేరీ కుమారి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హాస్పటల్ సూపరిటెండెంట్ సుభాషిణి మాట్లాడుతూ ప్రభుత్వ హాస్పటల్ కు వచ్చే వారందరూ పేద వారు కాబట్టి



అటువంటి వారికి పోషకాహార విలువలు కల్గిన పండ్లు అందజేయడం అభినందనీయమని మేరీ కుమారిని ప్రశంసించారు. ఈ కార్య క్రమంలో కాంగ్రెస్ పార్టీ యువజన అధ్యక్షుడు పేర్లి బుజ్జి రాజు, మహేష్‌బాబు, శిరీష తో పాటు హాస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వాకర్స్ అసోసియేషన్ సభ్యుల ఔన్నత్యం

చీరాల, మేజర్ న్యూస్: సేవా కార్యక్రమాలలో వాకర్స్ అసోసియేషన్ సభ్యులు ఔన్నత్యం ఆదర్శనీయమని పలువురు ప్రముఖులు కొనియాడుతున్నారు. ఎన్ఆర్ అండ్ పీఎం హైస్కూల్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ముత్యాలపేట మహాలక్ష్మి అమ్మవారి చెట్టు వద్ద అసోసియేషన్ సభ్యులు వంగర పూర్ణ చంద్రరావు మరియు దండా నారాయణరావుల ఆర్థిక సాయంతో పేదలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు



పోలుదాసు రామకృష్ణ మాట్లాడుతూ మా అసోసియేషన్ సభ్యులు ఆర్థిక సాయంతో వంద మంది పేదలకు అన్నదానం చేయడం ఆనందదాయకమని దాతలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో చారుగుళ్ళ గురుప్రసాద్, గొడవర్తి సుధాకర్‌రావు, కేవీ సుబ్బారావు, రవి, నారాయణమూర్తి, శ్రీకృష్ణ ప్రసాద్, చెంగలరాయుడు, శ్రీనివాసరావు, రాధాకృష్ణ తదితర వాకర్స్ అసోసియేషన్ నిర్వాహకులు పాల్గొన్నారు.

## నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలు

అద్దంకి, మేజర్‌న్యూస్ : నులిపురుగుల నివారణ కొరకు ఆల్బెండజోల్ మాత్రలు దోహదపడతాయని మోదేపల్లి పీ హెచ్ సి వైద్యాధికారిణి డాక్టర్ నవ్య రెడ్డి అన్నారు. జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం



సందర్భంగా మండలంలోని శంఖవరప్పాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేశారు. విద్యార్థులలోని రక్తహీనత నివారణలో భాగంగా ప్రతి ఏడాది ఫిబ్రవరి, ఆగస్టు నెలలో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందన్నారు. 19 సంవత్సరాల లోపు వయసు ఉన్న పిల్లలందరికీ ఈ మాత్రలను తప్పనిసరిగా మింగించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి సుధాకర్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సాయి నాగభూషణమ్మ, ఆరోగ్య విస్తరణాధికారి అద్దంకి నాగేశ్వరరావు, హెల్త్ సూపర్వైజర్ ఎస్ కే సత్తార్, ఏఎన్ఎంలు, ఆషా వర్కర్స్ పాల్గొన్నారు. మోదేపల్లి పిహెచ్సి పరిధిలో మొత్తం 4829 మంది విద్యార్థులు ఉండగా అందులో 4611 మంది విద్యార్థులచే ఆల్బెండజోల్ మాత్రలు మింగించి 95 శాతం పూర్తి చేయటం జరిగిందన్నారు. మిగిలిన విద్యార్థులకు 16వ తేదీన పంపిణీ చేయనున్నట్టు తెలిపారు.

## ఇళ్ళరిజిస్ట్రేషన్ వేగవంతం చేయాలి

సిఎస్ పురం, మేజర్‌న్యూస్: సచివాలయం సిబ్బంది సమన్వయంతో ఇళ్లరిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగవంతంగా పూర్తిచేయాలని మండల తహశీల్దార్ షేక్ నాగుల్ మీరా అన్నారు. శుక్రవారం మండలంలోని పెదగోగులపల్లె సచివాలయం సిబ్బందితో సమా



వేశం నిర్వహించారు.ఈసందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యానికి అనుగుణంగా సిబ్బంది ఇళ్ళరిజిస్ట్రేషన్ పూర్తిచేయాలని అదేవిధంగా ప్రభుత్వ పథకాలను సకాలంలో ప్రజలకు అందజేసి మంచిపేరు తీసుకురావాలని గ్రామాలలో పారిశుద్ధ్య నివారణ పనులు ప్రజాసమస్యలు తెలుసుకుని పరిష్కారానికి కృషిచేయాలని సూచించారు.అనంతరం మండలంలోని గుంతచెన్నంపల్లి పాఠశాలను తనిఖీచేసి తల్లిదండ్రులు,గ్రామస్థులతో సమావేశం నిర్వహిం చారు. ఈకార్యక్రమంలో తహశీల్దార్ నాగుల్ మీరా , ఆయా గ్రామస్థులు, రెవెన్యూ సిబ్బంది, ఉపాధ్యాయులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## కరణం బలరాంచే సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

వేటపాలెం, మేజర్‌న్యూస్: వేటపాలెం మండలం దేశాయి పేట గ్రామపంచాయతీ పరిధిలోని దంతంపేట నందు 8 లక్షల వ్యయంతో నూతనంగా ప్రారంభిస్తున్న సి సి రోడ్డును చీరాల నియోజక



వర్గం ఎం ఎల్ ఏ కరణం బలరామ కృష్ణమూర్తి మరియు చీరాల వై సి పి ఇంచార్జ్ వెంకటేష్ బాబు కలసి సంయుక్తం గా శుక్రవారం శంఖు స్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో మండల వై సి పి పార్టీ అధ్యక్షులు బొడ్డు సుబ్బారావు, జె సి ఎస్ మండల ఇంచార్జ్ శ్రీధర్ మాజీ ఎం పి పి జనార్దన్, హనుమంతు, లక్షారావు, బీరక పరమేశ్వర్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మెప్మా సహకారంతో 'పట్టణ ప్రగతి యూనిట్' ప్రారంభం

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః చీమకుర్తి పట్టణంలో పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) సహకారంతో ఏర్పాటు చేసిన "ప్రగతి యూనిట్"ను రాష్ట్ర మంత్రి, సంతనూతలపాడు వైఎస్సార్‌పార్టీ సమన్వయకర్త మేరుగ నాగార్జున, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మేరుగ నాగార్జున, జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాల సభ్యులందరికి సుస్థిర జీవనోపాధి కల్పించాలనే లక్ష్యంతో మున్సిపాలిటీలల్లో జగనన్న మహిళా మార్టులు, జగనన్న ఈ–మార్ట్, ఆహా క్యాంటిన్లు, అర్బన్ మార్కెట్లు, చేయూత జీవనోపాది యూనిట్లు వంటివి ఏర్పాటు చేసి మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. జగనన్న ప్రభుత్వం చేయూత, ఆసరా, సున్నావడ్డీ, జగనన్న తోడు వంటి పథకాలతో ప్రతి సభ్యురాలిని స్వయం ఉపాది వైపు ప్రోత్సాహించేలా శిక్షణ ఇచ్చి వారిలోని నైపుణ్యాలను మెరుగుపరస్తున్నట్లు తెలియజేశారు. ఒక్కో ప్రగతి యూనిట్‌కు రూ.2.50 లక్షల చొప్పున రుణం మంజూరు చేసేలా మెప్మా కార్యాచరణ చేపట్టింది.



## రాజనీతిజ్ఞుడు పీవీ నరసింహారావు : ఎమ్మెల్యే గొట్టిపాటి

### పీవీకి భారతరత్న ఇవ్వడం తెలుగువారికి గర్వకారణం

పంగులూరు, మేజర్ న్యూస్: మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావు కు భారతరత్న ఇవ్వడం తెలుగువారందరికీ గర్వకారణమని అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు శుక్రవారం జె పంగులూరు మండలం జాగర్లమూడివారి పాలెం గ్రామంలో ఓ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ పీవీ నరసింహారావు కు భారతరత్న రావడం పట్ల సంతోషం వ్యక్తంచేశారు,ఉమ్మడి రాష్ట్రంలో మంత్రిగా, ముఖ్యమంత్రిగా, కేంద్రంలో హెూం, విదేశాంగ, రక్షణ శాఖల మంత్రిగా రాణించి ఆ పదవులకే వన్నె తెచ్చిన మహనీయుడిని ఎమ్మెల్యే కొనియాడారు. తన రాజనీతిజ్ఞతతో అంతర్జాతీయంగా ప్రశంసలందుకున్నారని క్లిష్ట సమయంలో బాధ్యతలు చేపట్టి ప్రధానిగా



5సంవత్సరాలపాటు రాణించి ఎవరూ ఊహించని రీతిలో నిరాటంకంగా పరిపాలన కొనసాగించారు. సంస్కరణలకు ఆద్యుడిగా పీవీని పేర్కొంటారు. సామాజిక సమస్యలకు భూమిపై పెత్తనం మూల కారణమని భావించిన పీవీ తాను ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు భూసంస్కరణ లకు శ్రీకారం చుట్టారన్నారు,అనుకోకుండా ప్రధాని పదవి వరిస్తే, ఆ అవకాశాన్ని దేశ దశ, దిశా మార్చేందుకు చిత్తశుద్ధితో ప్రయత్నించారని గుర్తుచేశారు. తన రాజకీయ జీవితాన్ని పణంగా పెట్టి మరీ ఆర్థిక సంస్కరణలను అమలు చేశారని,నాడు ప్రధానిగా పీవీ చేపట్టిన ఆర్థిక సంస్కరణలే నేటి బలమైన భారతదేశ ఆర్థిక వ్యవస్థకు కారణమయ్యాయి న్నారు. పీవీకి భారతరత్న రావడంతో తెలుగువారందరూ సంతోషకరమైన రోజన్నారు.ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ ధన్యవాదాలు తెలిపారు.

## గ్రామ వాలంటీర్లు ప్రజలకు అందుబాటులో ఉండాలి

జరుగుమల్లి, మేజర్‌న్యూస్ :50 ఇళ్లకు ఒక గ్రామ వాలంటీ వ్యవస్థను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని చిగురు పాడు గ్రామపం చాయతీ కార్యదర్శి పేర్కొన్నారు శుక్రవారం మండల పరిధిలోని చిలుకూరుపాడు గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ వాలంటీలతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు ఈ సమావేశానికి మండల నోడల్ అధికారి ఈ సమావేశం పాల్గొనడం జరిగింది అన్నారు కావున గ్రామ వాలంటలు ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు ఏ విధంగా చేరావేశారు వాటిలో పెండింగ్ ఏమైనా ఉన్నాయా వాటిని ఏ విధంగా సరిదిద్దుకోవాలి అనే అంశాలపై ఈ సమావేశంలో వివరించడం జరిగిందన్నారు.



## సచివాలయం, పోలింగ్ బూతు పరిశీలించిన తహసిల్దార్

పొదిలి, మేజర్‌న్యూస్ : మండలంలోని మాదాలవారిపాలెంలోని సచివాలయాన్ని, పోలింగ్ బూతును తహసిల్దార్ మహమ్మద్ జియా శుక్రవారం పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. కంప్యూటర్‌లో వివరాలను పరిశీలించారు. పోలింగ్ కేంద్రంలో వసతులు ఎలా ఉన్నాయో పరిశీలించి సంబందిత అధికారులకు, సిబ్బందికి పలు సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో ఆయన వెంట విఆర్‌ఓలు కిలారి సుబ్బారావు, వెంకటరెడ్డి,పంచాయతీ కార్యదర్శి శివకుమారి తదితరులు పాల్గొన్నారు.



## దొంగపట్టాసృష్టించి వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని డిఎస్పీకి ఫిర్యాదు

కందుకూరు, మేజర్‌న్యూస్: కందుకూరు మున్సిపాలిటీ పరిధిలోని 29వ వార్డు దూబగుంట లంబాడి డొంకలోని సుమారు 20 సెంట్లు లంబాడి దిగువ మజిలీ స్థలాన్ని ఆక్రమించుకొని , వాటికి దొంగ పట్టా సృష్టించిన దూబగుంట గ్రామానికి చెందిన భీమన శంకరయ్య పై చర్య తీసుకోవాలని డిఎస్పీ ఏ శ్రీనివాసరావు కు దూబగుంట దళిత నాయ కులు పల్నాటి చెన్నయ్య, బండి భగత్ సింగ్, తుమ్మ వేణు ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ స్థలంలో జామాయిల్ ఉంటే వాటిని కొట్టుకొనీ అమ్ముకుంటున్న శంకరయ్యను ప్రశ్నించినందుకు తమపై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన శంకరయ్య స్థానిక నాయకుల సహకారంతో, తమపై తప్పుడు ఫిర్యాదు చేశారని తాసిల్దార్ కార్యాలయంఅవి దొంగ పట్టాలు మా రికార్డులు లో లేవు చెప్పారని డిఎస్పీకి తెలిపారు. దొంగ పట్టా సృష్టించి అనుభవిస్తున్న భీమన శంకరయ్య పై చర్యలు తీసుకోవాలని కోరారు. కొందరు పోలీసులు అధికారుల సహకారంతో రాత్రికి రాత్రి జామాయిల్ కర్ర దొంగతనంగా తీసుకొని వెళ్లారని గతంలో ఆ స్థలానికి సంబంధించి ఇంటి స్థలం లేని దళిత కుటుంబాలకు కేటాయించాలని తాసిల్దార్ కార్యాలయంలో అర్జీలు కూడా ఇచ్చామన్నారు. ప్రభుత్వ స్థలము ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోవాలన్నారు.



## విద్యుత్ చౌర్యానికి పాల్పడితే చర్యలు తప్పవు

దర్శి, మేజర్ న్యూస్: విద్యుత్ చౌర్యానికి పాల్పడితే అట్టి వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్. ఈ ఆల్ఫాన్స్ హెచ్చరించారు. దర్శి పట్టణం లో విస్తృతం గా తనిఖీ లు శుక్రవారం నిర్వహించారు.విద్యుత్ అధికారులు 42బృందాలుగా ఏర్పడి 3802గృహ, వాణిజ్య సముదాయల సర్వీస్ లును తనిఖీ నిర్వహించారు. అందులో 64 సర్వీస్ లు కు అదనపు లోడ్ వాడుతుందటం వలన 1.58లక్షలు, విద్యుత్ చౌర్య నికి పాల్పడిన 45మంది కి 7.72లక్షలు జరిమానా విధించినట్లు ఎస్. ఈ తెలిపారు. ఎవరైనా విద్యుత్ చౌర్యానికి పాల్పడితే 8331029980 నెంబర్ కి ఫోన్ చేయాలని కోరారు.. సమాచారం ఇచ్చిన వారి వివరాలును గోప్యం గా ఉంచుతామని అన్నారు.ఈ దాడులు లో విజిలెన్స్ ఈ. ఈ. టి. శ్రీనివాసులు, దర్శి, పొదిలి, చీమకుర్తి ఎ. డి. ఈ. లు పిచ్చయ్య, కె. శ్రీనివాసులు,డి. వి. కృష్ణరెడ్డి,దర్శి టౌన్ ఎ. ఈ వేణుగోపాల్, 11మండలకి చెందిన ఎ. ఈ లు, సిబ్బంది పాల్గొన్నారు.



## చలానాలు విధించిన ఎస్సై మాధవరావు

కొనకనమిట్ల,మేజర్‌న్యూస్ : సరి అయిన పత్రాలు లేని పలు వాహనాలకు ఎస్సై మాధవరావు చలానాలు విధించారు. వాహన తనిఖీల్లో బాగంగా ఆయన పలు వాహనాలను తనిఖీలు చేశారు. ప్రతి ఒక్కరూ నియమ నిభంధనలు పాటించాలని చెప్పారు. నిబందలను అతిక్రమిస్తే తప్పని సరిగా చర్యలు తీసుకోవటం జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## నాలుగో విడత ఆసరా చెక్కుల పంపిణీ

సంతమాగులూరు, మేజర్ న్యూస్ : డ్వాక్రా మహిళలకు నాలుగో విడత వైయస్సార్ ఆసరా చెక్కులను అద్దంకి వైసిపి ఇన్చార్జ్ పా నెం హనీమి రెడ్డి శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సముదాయంలో పంపిణీ చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ ఇచ్చిన మాట ప్రకారం నాలుగు విడతలలో డ్వాక్రా మహిళలకు సంబంధించి డ్వాక్రా రుణమాఫీ చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి చెందుతుందని అన్నారు దేశంలో ఎక్కడా లేని విధంగా అభివృద్ధి పథకాలను చేపట్టిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి చెందుతుందని ఆయన అన్నారు రానున్న ఎన్నికలలో వైసీపీ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో మండల వైసీపీ కన్వీనర్ చింత రామారావు ఏపిఎం మస్తాన్రావు పెద్ద ఎత్తున డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.



## చిన్న చిన్న విషయాలు కు గొడవలు పడొద్దు

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: గ్రామ లలో చిన్న చిన్న విషయాల లో గొడవలు పడవద్దని, ఎన్నికల సమయం లో గొడవలు మంచిది కాదని ఎస్. ఐ కృష్ణయ్య అన్నారు. మండలం లోని పోలింగ్ కేంద్రాల ను శుక్రవారం ఆయన పరిశీలించారు.మండలం లోని పులిపాడు, పసుపుగల్లు,బసవ పురం, కెల్లంపల్లి, చింతలపూడి పోలింగ్ కేంద్రాలను తన సిబ్బంది కలసి పరిశీలించారు.

## జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం

పొదిలి,మేజర్‌న్యూస్ : జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో బాగంగా శుక్రవారం సర్కిల్ ఇన్స్‌పెక్టర్ మల్లిఖార్జునరావు భవిత కేంద్రంలో, కమిషనర్ చంద్రశేఖరరెడ్డి కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో పిల్లలకు





మాత్రలను మ్రింగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఉప్పలపాడు పిహెచ్‌సీ వైద్యులు డాక్టర్ సుగుణకుమార్, శరత్ చంద్ర మాట్లాడుతూ ఆరోగ్యంగా ఉండేందుకు పాటించాల్సిన పద్దతుల గురించి వివరించారు. మాత్రలు మ్రింగటం ద్వారా కలిగే ప్రయోజనాలను గురించి తెలిపారు. 15,129 మంది పిల్లలకు ఆరోగ్యశాఖ సిబ్బంది ద్వారా మాత్రలను మ్రింగించటం జరిగిందని వారు తెలిపారు. సుమారు 95శాతం పూర్తయినట్లు చెప్పారు. కార్యక్రమంలో కేజిబివి ప్రిన్సిపల్ అనూరాధ, శానిటరీ ఇన్స్‌పెక్టర్ మారుతీరావు, ఏఎన్ఎం విజయ, మహిళా పోలీస్ నాగలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

## పశుపోషకులకు టీకాలు తప్పనిసరిగా వేయించాలి

జరుగుమల్లి , మేజర్ న్యూస్: పశు పోషకులకు నట్ట నివారణ మందులు టీకాలు తప్పనిసరిగా వేయించాలని జరుగుమల్లి ఇన్చార్జ్ పశువైద్యాధికారి బ్రహ్మ య్య పేర్కొన్నారు శుక్రవారం జరుగుమల్లి పశువైద్యశాల ఆవరణలో పోషక సహాయ కులకు రివ్యూ సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీజనల్ వ్యాధులపై రైతులకు పలు సలహాలు సూచనలు తప్పనిసరిగా అందించాలన్నారు ప్రధానంగా సబ్సిడీ రాయితీని రైతులకు అవగాహన కల్పించే బాధ్యత మనందరిపై ఉందన్నారు పశువులకు గర్భకోశ వ్యాధులు నట్ట నివారణ తో పాటు వైద్య శిబిరాలు కూడా త్వరలో ఏర్పాటు చేస్తున్నట్లు వైద్యాధికారి బ్రహ్మయ్య ఈ సందర్భంగా తెలిపారు



## వక్ఫ్ బోర్డు భూములను పరిశీలించిన తహశీల్దార్

ఉలవపాడు, మేజర్ న్యూస్ : కందుకూరు సబ్ కలెక్టర్ విద్యాధరి ఆదేశాల మేరకు ఉలవపాడు పంచాయతీ లోని కె.రాజుపాలెం సర్వే నెంబర్ 304 లో



39.62 ఎకరాల భూమిని తహశీల్దార్ కె.రవిబాబు శుక్రవారం పరిశీలించారు.ఉలవపాడులోని పోలింగ్ స్టేషన్ 238 నుండి 250 వరకు,ఆత్మకూరు గ్రామ పోలింగ్ స్టేషన్ 219,220లో సౌకర్యాలను ఆయన తనిఖీ చేశారు. పోలింగ్ స్టేషన్ 220 అంగన్ వాడీ బిల్డింగ్ నందు గతంలో విద్యుత్ సౌకర్యం లేనందున 24 గంటల లోపు విద్యుత్ సౌకర్యం కల్పించాలని విద్యుత్ శాఖాధికారికి తహశీల్దార్ ఆదేశించారు.ఆయన వెంట సర్వేయర్ శ్రీనివాసులు, వీఆర్వో పీరయ్య,రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# బుగ్గన బడ్జెట్ అంతా అంకెల గారడీనే

## మాజీ ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి



కనిగిరి, మేజర్‌న్యూస్: బుగ్గన బడ్జెట్ అంచనాలు కొండంత.. ఖర్చులు పిసరంత అని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి విమర్శించారు.వైసీపి ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్ పై ఆయన కార్యాలయం నుండి ప్రెస్ నోట్ విడుదల చేసారు. రూ.13వేలకోట్ల రెవెన్యూ లోటును.. రూ.44వేలకోట్లకు, రూ.35వేల కోట్ల ద్రవ్యలోటును రూ.60 వేల కోట్లకు పెంచిన ఘనత బుగ్గనదేనని పేర్కొన్నారు .పన్నుల బాదుడు తప్ప బడ్జెట్ లో కొత్త అంశాలు ఏమీ లేవన్నారు.ప్రస్తుతం ఏపీ అప్పులు రూ.11.58 లక్షల కోట్లు అని తెలిపారు.మద్యం బాండ్ల ద్వారా రూ. 16,000 కోట్లు,కార్పొరేషన్ హామీలు రూ.1,10,603 కోట్లు,కార్పొరేషన్ తనఖాలు రూ.94,928 కోట్లు,డిస్కమ్ బకాయిలు రూ.27,284 కోట్లు, కాంట్రాక్టర్లకు పెండింగ్ బిల్లులు 95,400కోట్లు ఉన్నట్లు పేర్కొన్నారు. 2019లో టీడీపీ తీసుకున్న దానికంటే 4 రెట్ల అప్పు పెరిగిందని అప్పులాంధ్రప్రదేశ్‌గా ఏపీని జగన్ అండ్ కో మార్చిందన్నారు.వైసీపీ హయాంలో తీసుకొచ్చిన ప్రతీ స్కీము ఓ స్కామ్‌గా మారిందని ఆరోపించారు .వైసీపీ హయాంలో ధరల పెంపు.. పన్నుల భారం తప్పా అభివృద్ధి లేదన్నారు .విద్యార్థులకు ఇచ్చే ట్యాబుల్లో, స్కూల్స్‌కు రంగులు వేసే పనులలో వేల కోట్ల అవినీతి జరిగిందన్నారు. జగన్ అన్న విద్యా దీవెనలో 7లక్షల మంది విద్యార్థులకు కోత విధించారని తెలిపారు. నాసిరకం మద్యంతో 30 వేల మందిని జగన్ సర్కార్ పొట్టన పెట్టుకుందని చెప్పారు. తల్లి బిడ్డా ఎక్స్‌ప్రెస్ రద్దు చేసిన ఘనత సైకో సర్కార్ దని పేర్కొన్నారు. 35లక్షల పొదుపు గ్రూపులకు బడ్జెట్‌లో మొండిచేయి చూపిందన్నారు. రైతు భరోసా ద్వారా లబ్ధిదారుల సంఖ్య తగ్గించడం జరిగిందన్నారు. ఫిషింగ్ హార్బర్ల నిర్మాణం పేరుతో బడా కాంట్రాక్టర్లకు దోచి పెడుతున్నదని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో అన్ని వర్గాల ప్రజలు వైసీపి కి తగిన గుణపాఠం చెప్పేందుకు సిద్ధంగా ఉన్నారని చెప్పారు.

# విద్యార్థులు చదువుతోపాటు ఆరోగ్యంపైనా శ్రద్ధ పెట్టాలి:కలెక్టర్







ఒంగోలు, మేజర్‌న్యూస్: విద్యార్థులు చదువుతో పాటు ఆరోగ్యంపైనా శ్రద్ధ పెట్టాలని జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్ సూచించారు. వ్యక్తిగత, పరిసరాల శుభ్రత ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని ఆయన తెలిపారు. 'జాతీయ నులి పురుగుల నిర్మూలన దినం' సందర్భంగా శుక్రవారం స్థానిక జవహర్ నవోదయ విద్యాలయంలోని పిల్లలకు అల్బెండాజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ చేతిగోళ్లను చిన్నగా, శుభ్రంగా ఉంచుకోవడం, ఎప్పుడూ శుభ్రమైన నీటిని త్రాగడం, కూరగాయలు, పళ్లను శుభ్రమైన నీటితో కడగడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం చిన్నప్పటినుంచే అలవాటు చేసుకోవాలని సూచించారు. ఆహార పదార్థాలు తినకముందు మరియు తిన్న తరువాత, అలాగే మరుగుదొడ్డి వాడిన తరువాత చేతులను సబ్బుతో శుభ్రం చేసుకోవడం ప్రతి ఒక్కరూ అలవాటు చేసుకోవాలని కలెక్టర్ చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కూడా ఆరోగ్య భద్రతకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగానే 19 ఏళ్ల లోపు వారిలో నులిపురుగుల నిర్మూలనకు ఉచితంగా అల్బెండాజోల్ మాత్రలను పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో 19 ఏళ్లలోపు వారు 5,96,751 మంది ఉన్నట్లు ఆయన తెలిపారు. అంగన్వాడీలు, పాఠశాలలు, కాలేజీలలోని పిల్లలతోపాటు ఇతరులకు వీటిని పూర్తి స్థాయిలో అందించేలా చర్యలు చేపట్టామన్నారు. ఈరోజు ఈ మాత్రలు పొందలేని వారి కోసం ఈ నెల 16వ తేదీన ప్రత్యేక మాప్ అప్ కార్యక్రమం చేపట్టి 19 ఏళ్లలోపు వారందరికీ వీటిని పంపిణీ చేస్తామన్నారు. నులిపురుగులు లేకుండా 6 నెలలకు ఒకసారి అందరూ అల్బెండాజోల్ వేసుకోవాలని ఆయన చెప్పారు. మేయర్ గంగాడ సుజాత మాట్లాడుతూ ఈనాటి బాలలే రేపటి పౌరులని, కాబట్టి బాలల ఆరోగ్యానికి ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తున్నట్లు చెప్పారు. శుభ్రమైన జీవనశైలిని ప్రతి ఒక్కరూ అలవరుచుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. బయటి ఆహారాన్ని సాధ్యమైనంత వరకు తినరాదని సూచించారు. అనంతరం కలెక్టర్, మేయర్ స్వయంగా విద్యార్థుల నోటిలో ఈమాత్రలు వేశారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి డిఎంహెచ్ఓ సురేష్‌కుమార్, డి.ఐ.ఓ పద్మజ, డి.ఈ.ఓ. సుభద్ర, నోడల్ ఆఫీసర్ భగీరధీదేవి, డిపిఎం వాణిశ్రీ,ప్రిన్సిపాల్ రామిరెడ్డి, సి.డి.పి.ఓ. రాజకుమారి, స్థానిక కార్పొరేటర్ శాండిల్య, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పేదల ఆరోగ్యానికి .. ప్రభుత్వం పెద్దపీట: మంత్రి సురేష్





కొండపి, మేజర్‌న్యూస్: పేదల ఆరోగ్యాని రక్షించడానికి .. రాష్ట్ర ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని రాష్ట్ర పురపాలక మంత్రి ఆదిమూలపు సురేష్ అన్నారు. శుక్రవారం స్థానిక సామజికా సుపత్రి ఆవరణలో నూతనముగా నిర్మించిన భవనాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు వివరించారు. దానిలో భాగంగా పేదల ఆరోగ్యంగా ఉండేలా చూసేందుకు, ప్రభుత్వ ఆసుపత్రులు అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. కార్యక్రమంలో భాగంగా కొండపిలో రూ.1.33కోట్లతో ఆధునాతన ఆసుపత్రి భవనాలు అందుబాటులోకి తేవడం జరిగిందన్నారు. కొండపి గ్రామీణ ప్రాంత ప్రజలకు కార్పొరేట్ వైద్యం ఇకపై ప్రభుత్వ ఆసుపత్రి ద్వారా అందుబాటులోకి రానుందని చెప్పారు. ప్రభుత్వం కల్పించిన ఈ వైద్య సదుపాయాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో డిసిహెచ్ఎస్.లక్ష్మి నర్సింహా మూర్తి, మెడికల్ ఆఫీసర్ వరలక్ష్మి, తహసీల్దార్ బి.కిరణ్‌కుమార్, ఎంపీడీఓ నాగమణి, జడ్పీటీసీ సభ్యురాలు మారెడ్డి అరుణకుమారి, వైస్ ఎంపిపిలు కోట రాజు, వి.వి.ప్రసాద్, సర్పంచులు బి.సత్యనారాయణ, వన్నూర్ రాష్ట్ర వైసీపీ సహాయకార్యదర్శి డాకా పిచ్చిరెడ్డి, నాయకులు అరికట్ల కోటి లింగయ్య, బొక్కిశం సుబ్బారావు, జి.మురళి, వైద్య సిబ్బంది పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మలగాతో పవన్ కల్యాణ్ కరచాలం



ఒంగోలు, మేజర్‌న్యూస్ : జనసేన పార్టీ ఒంగోలు నగర అధ్యక్షులు, 38వ డివిజన్ కార్పొరేటర్ మలగా రమేష్‌ను ఆ పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ఆప్యాయంగా పలకరించారు. మంగళగిరి పార్టీ కార్యాలయంలో జరిగిన సంతనూతలపాడు నియోజకవర్గానికి సంబంధించి పార్టీ ఇన్సురెన్స్ చెక్కులు పంపిణీ కార్యక్రమంలో భాగంగా వేదికపై వెళ్లిన ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, పార్టీ సీనియర్ నాయకులు బాబులు మలగా రమేష్‌ను పవన్ కల్యాణ్‌కు పరిచయం చేశారు. ఒంగోలు నగరంలో ఒకే ఒక్కడుగా కార్పొరేటర్‌గా గెలిచి జనసేన జెండా సత్తాను చూపారని అధినేతకు వివరించారు.

దీంతో మలగా రమేష్‌ను దగ్గరకు తీసుకొని షేక్ హ్యాండ్ ఇస్తూ ఆప్యాయంగా పలకరించారు. పార్టీ కోసం కష్టపడే వారికి భవిష్యత్తులో సముచిత స్థానం ఉంటుందని అధినేత పవన్ కల్యాణ్ భరోసాను ఇచ్చారు. మీలాంటి వారు పార్టీకి ఎంతో అవసరం, రానున్న ఎన్నికల్లో పార్టీ కోసం మరింత కష్టపడాలని సూచించారు.

# ముత్తుముల సమక్షంలో టీడీపీలో చేరిన 15 చెంచు కుటుంబాలు

గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలోని తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ ఇంచార్జ్ ముత్తుముల అశోక్ రెడ్డి సమక్షంలో అర్ధవీడు మండలం, గన్నేపల్లె పంచాయతీలోని చెంచు కాలనీకి చెందిన 15చెంచు కుటుంబాలు తెలుగుదేశంపార్టీలో చేరారు. ఈ సందర్భంగా అశోక్‌రెడ్డి టీడీపీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీలో చేరిన చెంచు కుటుంబాలకు చెందిన కుడుముల వెంకటేశ్వర్లు, మండ్ల బైరెడ్డి, చిన్న గురువయ్య, భయ్యన్న, గురువయ్య, పెద్దన్న, చిన్న గురువయ్య, వెంకటేశ్వర్లు, గుండయ్య, వెంకటేశ్వర్లు, గుండయ్య, గురువయ్య, మండల పార్టీ అధ్యక్షులు బండ్లమూడి ఆంజనేయులు యాదవ్, తదితరులు పాల్గొన్నారు.



# క్విస్‌లో వైభవంగా ముగిసిన టెక్నో, కల్చరల్ వేడుకలు







ఒంగోలు, మేజర్‌న్యూస్ : మూడు రోజుల అంతరాష్ట్రస్థాయి క్విస్ ఇంజనీరింగ్ కళాశాల టెక్నో-కల్చరల్ ఫెస్టివల్ క్విస్ ఫెస్ట్-2024 ముగింపు కార్యక్రమం శుక్రవారం జరిగింది. కళాశాల ఈ ఫెస్టును స్పోర్ట్స్, గేమ్స్, ఆర్ట్స్ అండ్ కల్చర్, టెక్నికల్, ఆంధ్రప్రదేశ్ సాంఘిక, ఆర్థిక భౌగోళిక స్వరూపం అని నాలుగు విభాగాలుగా విభజించి నిర్వహించింది. వివిధ జిల్లాలకు చెందిన ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు ఈ నాలుగు విభాగాలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వ హించిన వేడుకల ముగింపు కార్యక్రమంకు ముఖ్యఅథిధులుగా ప్రొ.కె. హేమ చంద్రరెడ్డి, చైర్మన్ పాల్గొన్నారు. సభలో గౌరవ అతిథులుగా ఆంధ్రకేసరి యూని వర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొ. ఎం. అంజిరెడ్డి, కాలేజీ ఫౌండర్, చైర్మన్ డా. ఎన్. సూర్య కల్యాణ చక్రవర్తి, వైస్ చైర్మన్ డా.ఎన్. గాయత్రీ, రిటైర్డ్ డైరెక్టర్ ఇస్రో - డా. బి.వి. సుబ్బారావు, క్విస్ కళాశాల ప్రిన్సిపాల్ డా.వై.వి హను మంతరావు, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డా. డి.దక్షిణామూర్తి, ఫెస్ట్ కన్వీనర్ డా.ఎల్. భారతి పాల్గొన్నారు. వివిధ విభాగాలలో ప్రతిభ కనపరిచిన విద్యార్థుల కు మూడున్నర లక్షల విలువ చేసే బహుమతులను ముఖ్య అతిథుల చేతుల మీదుగా క్విస్ ఇంజనీరింగ్ కళాశాల యాజమాన్యం అందించారు. ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్య మండలి చైర్మన్ ప్రొ. కె. హేమచంద్రరెడ్డి మాట్లాడుతూ విద్యార్థి జీవితాన్ని యాంత్రికంగా కాకుండా ఆనందంగా గడపాలని ఆశించారు. ఆంధ్రకేసరి యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొ. ఎం.అంజిరెడ్డి మాట్లాడుతూ కొన్ని ప్రాజెక్టులు సమాజ అభివృద్ధికి దోహద పడతాయని తెలియజేశారు. క్విస్ కళాశాల ప్రిన్సిపాల్ డా. వై.వి.హనుమంతరావు మాట్లాడుతూ త్వరలోనే ఈ కళాశాల డీమ్డ్ యూనివర్సిటీ స్థాయిని అందుకోవాలని కృషి చేస్తుందని తెలిపారు. ఫెస్ట్ కన్వీనర్ డా. ఎల్. భారతి మాట్లాడుతూ ఈ ఫెస్ట్‌కి రాష్ట్రంలో 68 కళాశాల నుండి విద్యార్థులు వివిధ విభాగాలలో పాల్గొన్నట్టు తెలిపారు. క్విస్ గ్రూప్ విద్యా సంస్థల కార్యనిర్వాహక చైర్మన్ డా. ఎన్. సూర్య కల్యాణ చక్రవర్తి, వైస్ చైర్మన్ డా. ఎన్. గాయత్రీ మూడు రోజుల కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించటం పట్ల ఆనందం వ్యక్త పరుస్తూ, దీనికి కృషి చేసిన క్విస్ కళాశాల సిబ్బందికి స్టూడెంట్ వాలంటీర్స్‌కు అభినందనాలు తెలిపారు.

భవిష్యత్తులో ఈ వేడుకను మరింత విస్తృత స్థాయిలో నిర్వహించటానికి క్విస్ కళాశాలలు ప్రయత్నిస్తాయని తెలియజేశారు.

## బీజేపీ ఎన్నికల కార్యాలయం ప్రారంభం

గిద్దలూరు, మేజర్‌న్యూస్: గిద్దలూరు బీజేపీ అసెంబ్లీ ఎన్నికల కార్యాలయం రాష్ట్ర జోనల్ ఇంఛార్జి సన్న రెడ్డి దయాకర్ రెడ్డి, జిల్లా బీజేపీ




అధ్యక్షులు పివి శివా రెడ్డి పిలుపు మేరకు ఎన్నికల కార్యాలయం ద్వారా ఎన్నికల నిర్వహణ కార్యాచరణ ఉంటుంది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ మోర్చ కార్యవర్గ సభ్యులు పిడతల రమేష్ రెడ్డి, జిల్లా బీజేపీ ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, జిల్లా అధికార ప్రతినిధి డాక్టర్ జేవి నారాయణ, అసెంబ్లీ కో కన్వీనర్ గుమ్మా రాముడు, గిద్దలూరు పట్టణ బీజేపీ అధ్యక్షులు అపిసెట్టి ఉదయ్ శంకర్, జిల్లా కార్యవర్గ సభ్యులు ముప్పూరి శ్రీనివాసులు, జిల్లా ఓబిసి ప్రధాన కార్యదర్శి బాధుల్లా, ఓబిసి ఉపాధ్యక్షులు కే.ప్రవీణ్ గౌడ్, జిల్లా ఓబిసి కార్యవర్గ సభ్యులు వీర చక్రం, నియోజక వర్గ ఎస్సీ మోర్చ ఇంఛార్జి బండారు జయ ప్రసాద్ పాల్గొన్నారు.

## రహదారి భద్రతా నియమాలు పాటించాలి

కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలో యువకులు రహదారి భద్రతా నియమాలు పాటించాలని సీఐ దాసరి వెంకటేశ్వరరావు తెలిపారు. స్థానిక పోలీస్టేషన్‌లో పట్టణంలో వేగంగా బైకులు నడుపుతూ ప్రజలను ఇబ్బంది పెడుతున్న 15 మంది యువకులకు శుక్రవారం కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ సంధర్భంగా సీఐ వెంకటేశ్వ రరావు మాట్లా



డుతూ బైక్ లు నడిపే క్రమంలో సైలెన్సర్ శబ్దాలు ఎక్కువగా చేసినా అతి వేగంగా నడిపినా సహించేది లేదన్నారు. పట్టణంలో రద్దీ పెరిగిందని బైక్ లు నడిపేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. చట్ట విరుద్ధంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై టి.త్యాగరాజు ఉన్నారు.

## వెలుగొండ ప్రాజెక్టును చిత్తశుద్ధితో పూర్తి చేయాలి

**- మాజీ ఎమ్మెల్యే పాలపర్తి డేవిడ్ రాజు**



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: పట్టణంలోని యర్రగొండపాలెం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోశుక్రవారం నాడు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎమ్మెల్యే పాలపర్తి డేవిడ్ రాజు ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా స్థానిక పెట్రోల్ బంకు నుండి నటరాజ్ సెంటర్ వరకు ర్యాలీగా వచ్చి నటరాజు సెంటర్ నందుగల దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం జరిగిన కార్యక్రమంలో డేవిడ్ రాజు మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నో సంవత్సరాలు ఈ రాష్ట్రాన్ని పరిపాలించిందని కొన్ని అనివార్య కారణాల వలన రాష్ట్ర విభజన సమయంలో కాంగ్రెస్ పార్టీ ఈ రాష్ట్రంలో కొంతమేర తగ్గిపోవడం జరిగిందని ఆయన అన్నారు. అయితే గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను ఈ రాష్ట్రం అభివృద్ధిలో



భాగస్వామిగా ఉండి రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడం జరిగిందని అందులో భాగంగానే రాష్ట్రానికి వెన్నెముక అయినటువంటి పోలవరం ప్రాజెక్టు. పూల సుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు విశాఖ ఉక్కు కర్మాగారాలను సైతం స్థాపించడం జరిగిందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకుడు సుజేష్ రాజు మాట్లాడుతూ మన తెలుగు బిడ్డ పీవీ నరసింహారావు, భారత మాజీ ప్రధానమంత్రికి భారతరత్న బిరుదును ప్రకటించడం ఎంతో ఆనందించదగ్గ విషయమని అదే విధంగా గతంలో మా తండ్రిగారు చేసినటువంటి అభివృద్ధి బాటలోనే నేను పయనిస్తానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు హాజరయ్యారు.

# కార్మిక కర్షక పేదల పక్షపాతి ఏనుగుల పుల్లయ్య



మార్కాపురం, మేజర్ న్యూస్. సిపిఎం పార్టీ నిర్మాత పేదల అశాజ్యోతి కార్మిక కర్షక పక్షపాతి అయిన ఏనుగుల పుల్లయ్య 15 వర్ధంతి సభ మార్కాపురం పట్టణంలోని స్థానిక కోర్ట్ సెంటర్లోనీ పోస్టాఫీసు వద్ద గల ఆయన విగ్రహం వద్ద జరిగింది. ఈ సందర్భంగా రిటైర్డ్ పోస్ట్ మాస్టర్ షేక్ సుభాని మాట్లాడుతూ పోస్టల్ ఉద్యోగానికి తగిన న్యాయం చేస్తూ, పోస్టల్ యూనియన్ ద్వారా ఉద్యోగుల సంక్షేమం కోసం తన వంతు కృషి చేశారన్నారు . ఏపియూడబ్ల్యుజే రాష్ట్ర నాయకులు నూకని వెంకటరమణ మాట్లాడుతూ తాను ముసలివారైనా కళాశాల విద్యార్థుల సమస్యలపై తమతో కలిసి ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘాన్ని ఏర్పాటు చేసి అనేక కార్యక్రమాల్లో ముందుండి నడిపించారు. తనకు వచ్చే పెన్షన్ కొంత భాగం తన వెంట నడిచిన విద్యార్థుల చదువులకు తోడ్పాటు అందించేందుకు వెచ్చించారు. మిగిలిన భాగాన్ని పార్టీ కార్యక్రమాల కోసం యూనియన్ల నిర్వహణ కోసం వెచ్చించేవారన్నారు.

సిపిఎం ప్రాంతీయ కార్యదర్శి దగ్గుపాటి సోమయ్య మాట్లాడుతూ నివాస స్థలం లేని పేద ప్రజలందరితో కలిసి మార్కాపురం పట్టణంలో భగత్ సింగ్ కాలనీ, సుందరయ్య కాలనీ, రాజ్యలక్ష్మి నగర్, ఒంటెద్దు బండ్ల కాలనీలను ఏర్పాటు చేసి దాదాపు 3,000 మందికి ఇండ్ల స్థలాలు ఇప్పించారు. ఇలా విద్యార్థులలో, ఉద్యోగులను, పేదప్రజలలో మంచి స్థానం సాధించారు. సిపిఎం పార్టీని మార్కాపురం రెవిన్యూ డివిజన్లోని 12 మండలాల్లో , కందుకూరు రెవిన్యూ డివిజన్ లోని తర్లుపాడు మండలంలో కూడా పార్టీని, సంఘాలను పటిష్టపరిచారు. అనేకమంది నాయకులను కార్యకర్తలను తయారు చేశారు.మాజీ డివైఎఫ్ఐ నాయకులు గాయం వెంకటనారాయణ రెడ్డి మాట్లాడుతూ రైతులను, కూలీలను ప్రజలను సమీకరించి మార్కాపురం ప్రాంత ప్రజల ఆశాకిరణమైన వెలుగొండ ప్రాజెక్ట్ కోసం అనేక ఉద్యమాలు చేశారన్నారు. సిపిఎం మార్కాపురం మండల కార్యదర్శి గుమ్మ బాలనాగయ్య మాట్లాడుతూ రిక్షా యూనియన్, ముఠా వర్కర్స్ యూనియన్, పలకల ఫ్యాక్టరీ వర్కర్స్ యూనియన్, పోస్టల్, ఎల్ఐసి, ఆర్డబ్ల్యూఎస్, ఆర్ అండ్ బి, వీఆర్వో, మున్సిపల్, ఉపాధ్యాయ, అంగన్వాడి, ఆర్టీసీ ఎస్.డబ్ల్యూ.ఎఫ్ వంటి ఉద్యోగుల యూనియన్ లను ఏర్పాటు చేసి వారి సమస్యలపై నేనున్నానంటూ ఉద్యమించి పరిష్కరించేవారన్నారు.ఆమ్ ఆద్మీ పార్టీ నాయకుడు, మాజీ ఎస్ఎఫ్ఐ నాయకులు వేసపోగు సుదర్శన్ మాట్లాడుతూ పేద ప్రజలకు రేషన్ కార్డులు, ఇళ్ల స్థలాల పంపిణీ కోసం పేదలను కూడగట్టి అనేక ఉద్యమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో లిపోస్టల్ నాయకులు చెన్నకేశవులు,సిపిఎం నాయకులు డికేఎం రఫీ, ఏనుగుల సురేష్ కుమార్, పీ రూబెన్, జవ్వాజి రాజు, కాశయ్య, విక్టర్, కట్టా సుబ్బారావు, తగరపు నాసరయ్య, జన విజ్ఞాన వేదిక నాయకులు ఏనుగుల రవి కుమార్, ఏనుగుల సాయి, యస్ ఎఫ్ ఐ నాయకులు ఏనుగుల శివ, కొండయ్య, ప్రజాశక్తి దినపత్రిక విలేకర్లు వెన్న శ్రీనివాసరెడ్డి, అల్లు వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మద్దిశెట్టి వర్గీయులు ఆంతర్యం ఏంటో...?

**- బూచేపల్లి కార్యక్రమాలకి దూరంగా మద్దిశెట్టి వర్గీయులు**

**- ఇరు వర్గీయుల మధ్య సాయోధ్య కుదిరేనా...?**

**- హాట్ టాపిక్‌గా మారిన వర్గ పోరు**

దర్శి, మేజర్‌న్యూస్: దర్శి ఎమెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ వర్గీయుల నాడి నేటికీ కూడా అంతు చిక్కటం లేదు. గత నెలలో మాజీ ఎమెల్యే బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డికి నియోజకవర్గం ఇంచార్జి బాధ్యత లను అపార్టీ హై కామండ్ అప్పచెప్పింది. దర్శిలో జాతీయ స్థాయిలో ఎడ్ల బల ప్రదర్శను శివ ప్రసాద్ రెడ్డి ఏర్పాటు చేశారు. అప్పుడే హై కామాండ్ శివప్రసాద్ రెడ్డికి ఇంచార్జ్ బాధ్యత లును అప్పగించారు. శివ ప్రసాద్ రెడ్డి రాజంపల్లిలో గల ఆంజనేయ స్వామి దేవాలయం లో పూజలు నిర్వహించి ఎన్నికల శంకరావం పూరించారు. రాజంపల్లి నుండి పులిపాడు వరకు ర్యాలీ నిర్వహించారు. నియోజకవర్గంలోని ఐదు మండలంలోడ్వాక్రా మహిళకు సంబదించిన ఆసరా కార్యక్రమం నిర్వహించారు. శివ ప్రసాద్ రెడ్డి నిర్వహించే కార్యక్రమాలలో మద్దిశెట్టి వర్గంలో కొందరు పాల్గొంటాం లేదు. అయితే వైకాపా రాష్ట్రా పార్టీ ఆదేశాలు మేరకు నిర్వహించే కార్యక్రమం లో స్వాతంత్రంగా నిర్వహించటం గమనర్హం. మన గ్రామానికి మనశివన్న కార్యక్రమంతో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నారు. అయితే ఆ కార్యక్రమంలో ఎమెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ వర్గీయులు పాల్గొనక పోవడంపై నాలుగురు కూడిన చోట ఇదే చర్చ జరుగుతుంది. మద్దిశెట్టి వర్గీయలు ఆంతర్యం ఏంటోనని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

## రజకులను విస్మరించిన వైసీపీని ఇంటికి సాగనంపుదాం

**- బీసీల భరోసా బాట కరపత్రాన్ని ఆవిష్కరించిన వేమూరి రామయ్య**

పీ.సీ.పల్లి, మేజర్‌న్యూస్: రజకులను విస్మరించిన వైసీపీ ప్రభుత్వాన్ని రానున్న ఎన్నికల్లో ఇంటికి సాగనంపుదామని టిడిపి మండల అధ్యక్షులు



వేమూరి రామయ్య అన్నారు. ఈ నెల 11న ఒంగోలు జరుగు రజక సాధికార సమితి బీసీల భరోసా బాట కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుంటూరు రోడ్డులోని గోపాలకృష్ణయ్య కళ్యాణ మండపంలో జరుగు బిసి రజకుల సాధికారిక సమితి ఆధ్వర్యంలో జరుగు బీసీల భరోసా బాట సమావేశానికి మండలంలోని రజకులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో బిసి సెల్ ఒంగోలు పార్లమెంటు కార్యదర్శి కోమటికుంట్ల వీరయ్య, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## చీమకుర్తిలో పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన సిఐ

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః చీమకుర్తి పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ బాలికల పాఠశాలలోని పోలింగ్ కేంద్రాలను చీమకుర్తి సి.ఐ.,ఓ.దుర్గా



ప్రసాదు పరిశీలించారు. పోలింగ్ కేంద్రాల పరిధిలో అన్ని సదుపాయాలు కల్పించేందకు తీసుకోవాల్సిన చర్యలను అదికారులకు తెలియజేశారు పోలింగ్ కేంద్రాల వద్ద విద్యుత్తు సదుపాయం, ర్యాంపు, ప్లాన్లు, పర్నిచర్, తలుపులు, కిటికీలు తదితర మౌలిక సదుపాయలపై సి.ఐ.ఆరాతీశారు. సి.ఐ.దుర్గా ప్రసాదుతో పాటు రెవిన్యూ అధికారులు, బి.ఎల్.ఓ.లు పాల్గొన్నారు.

## పాటిమీదపాలెంలో ఫార్మర్ ఫీల్డు స్కూల్‌లో రైతులకు శిక్షణ

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః చీమకుర్తి మండలంలోని పాటిమీదపాలెం గ్రామంలో శుక్రవారం ఫార్మర్ ఫీల్డు స్కూల్ నిర్వహణ కొరకు ఎంపిక చేసిన రైతు చీదెర్ల కోటయ్య పొలంలో 9వ వారం శిక్షణా కార్యక్రమం నిర్వహించటం జరిగింది. ఒంగోలు, డి.ఆర్.సి.వ్యవసాయాదికారి వి.వెంకట శేషమ్మ మరియు చీమకుర్తి మండల వ్యవసాయాధికారి డి.వి.భాస్కర్ ఆధ్వర్యంలో రైతులకు శిక్షణ ఇవ్వటం జరిగింది..ఈ కార్యక్ర మంలో కంట్రోల్ ప్లాటు నందు మరియు రైతు ప్రాక్టీస్ చేసిన ప్లాటు నందు 5్ర5 మీటర్ల కొలతలో



పంటకోత ప్రయోగం నిర్వహించి, వచ్చిన దిగుబడిని రైతులకు వారి సమక్షంలోనే చూపించి, రైతు పద్దతిలో సాగుచే సిన వరి పంట సాగుఖర్చు, వ్యయాలు గురించి రైతులకు వివరించటం జరిగింది. కొన్ని మేలైన యాజమాన్య పద్ధతుల ద్వారా వరి సాగుఖర్చు తగ్గించుకొని, అదిక దిగుబడితో పాటు, నికర ఆదాయం పెంచుకోవచ్చు అనే విషయాన్ని గురించి వారం వారం శిక్షణా కార్యక్రమం గురించి రైతులకు తెలియజేయటం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎఫ్ఎఫ్ఎస్ రైతులు మరియు ఇతర రైతులు, వి.ఏ.ఏ.శృతి తదితరులు పాల్గొన్నారు.

## నేడు నర్సింగోలు సబ్ స్టేషన్ పరిధిలో విద్యుత్ అంతరాయం

జరుగుమల్లి మేజర్ న్యూస్ : నర్సింగ్ పరిధిలో ఉన్న గ్రామాలలో ఈనెల 10వ తేదీన ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నాం ఒంటిగంట వరకు విద్యుత్ నిలిపివేయడం జరుగుతుందని మండల విద్యుత్ శాఖ అధికారి జి హరిదాస్ పేర్కొన్నారు సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న నర్సింగాలు అక్కచెరుపాలెం ఆర్ సి పురం పైడిపాడు రెడ్డిపాలెం కమ్మవారిపాలెం గ్రామాలలో మరమ్మతులు కారణంగా విద్యుత్ నిలిపివేస్తున్నట్టు కావున ఆయా గ్రామాల రైతులు సహకరించాలని ఏఈ తెలిపారు



# భారత రత్నాల పురస్కారాలతో కాదు వారి ఆశయాలను నెరవేర్చాలి

**- సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు**

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఆదర్శనీయుల ఆశయాలు కొనసాగించడం ద్వారానే వారికి తగిన గౌరవం లభిస్తుందని, కేవలం ఉత్తమ పురస్కారాల పేరుతో బిరుదులు ఇవ్వటం ద్వారా ఒరిగేది ఏమీ లేదని సంయుక్త కిసాన్ మోర్చా ప్రకాశం జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. శుక్రవారం కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన భారత రత్న పురస్కారాలు మాజీ ప్రధాని చౌదరి చరణ్ సింగ్, వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ స్వామినాథన్, మాజీ ప్రధాని పీవీ నరసింహారావు లకు ఇవ్వటం ఆహ్వానించదగ్గ విషయం అన్నారు. అయితే అదే స్థాయిలో వారు చివరి శ్వాస వరకు వేటి కోసం ఎదురు చూశారో,వాటిని ప్రభుత్వాలు అమలు చేయడం ద్వారానే వారికి ప్రజలలో తగిన గుర్తింపు గౌరవం దక్కుతుందన్నారు. దేశీయ రైతాంగం



పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు ఇవ్వటం ద్వారా దేశంలో వ్యవసాయ రంగాన్ని, రైతాంగాన్ని అభివృద్ధి బాటలో నడిపించవచ్చని మాజీ ప్రధాని చౌదరి చరణ్ సింగ్ పంటల గిట్టుబాటు ధరలకు విత్తనం వేశారన్నారు. అలాగే పివి నరసింహారావు కూడా ప్రధానిగా నూతన ఆర్థిక విధానాలకు శ్రీకారం చుట్టాలన్నారు. ఆదర్శ పురుషులకు బిరుదులు తో కాకుండా వారు ఏ ఆశయాల కోసం అయితే జీవించారో వాటిని అమలుపరచడం ద్వారానే వారికి నిజమైన గుర్తింపు, గౌరవం ఇచ్చినట్లు అవుతుందనిఆయన పేర్కొన్నారు. దేశ వ్యాప్తంగా రైతులు ప్రధానంగా డిమాండ్ చేస్తున్న స్వామినాథన్ సిఫార్సులకు అనుగుణంగా పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించడంలో చట్టం తీసుకురావాలని రంగారావు డిమాండ్ చేశారు.

# జనసేనపార్టీ పాదయాత్రను జయప్రదం చేయండి

**- పార్టీ మండల అధ్యక్షులు నున్న బాలసుబ్రమణ్యం**

మద్దిపాడు, మేజర్‌న్యూస్: జనసేన పార్టీ సంతనూతలపాడు నియోజకవర్గం సీనియర్ నాయకులు, నియోజకవర్గ సమన్వయ కర్త కందుకూరి వెంకటేశ్వర్లు (బాబు) మండల పార్టీ అధ్యక్షులు నున్న బాలసుబ్రమణ్యం ఆధ్వర్యంలో ఆదివారం జనసేన పార్టీ పాదయాత్ర నిర్వహించనున్నట్లు మండల కమిటీ తెలియజేశారు. ఆదివారం మండల పరిధిలోని లింగంగుంట గ్రామంలోని శ్రీ ఆంజనేయస్వామి గుడి వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించుకొని ప్రారంభించునట్లు జనసేన పార్టీ మండల అధ్యక్షులు నున్న బాలసుబ్రమణ్యం తెలియజేశారు. ఈ పాదయాత్ర లింగంగుంట గ్రామం నుంచి మారేళ్ళగుంటపాలెం, నర్సాయపాలెం, అంజయ్య నగర్, పెద్ద కొత్తపల్లి, సీతారాంపురం (కోస్టాలు ), మద్దిపాడు, వెల్లంపల్లి, కొలచనకోట, మల్లవరం గుండ్లకమ్మ ప్రాజెక్టు వద్ద వేచి ఉన్న శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం వరకు నిర్వహించినట్లు ఆయన తెలిపారు. మొదటిగా లింగంగుంట గ్రామం నుండి ఈ నెల 11వ తేది ఆదివారం ఉదయం 08 గంటల నుండి ప్రారంభమవుతుందని, ఈ పాదయాత్ర నందు గుండ్లకమ్మ



పరివాహక ప్రాంతంలోనే రైతుల సమస్యలు, ప్రజా సమస్యలు, స్వీకరించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెదపూడి విజయ్ కుమార్, క్రియాశీలక శిక్షణ విభాగ చైర్మన్ ఈదర హరిబాబు, రాష్ట్ర కార్యదర్శి ఆమంచి స్వాములు, జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్, రాష్ట్ర అధికార ప్రతినిధి రాయపాటి అరుణ, సంతనూతలపాడు నియోజకవర్గ టీడీపీ ఇంచార్జీ బిఎన్ విజయ్ కుమార్, దర్శి నియోజకవర్గ ఇంచార్జ్ బొటుకు రమేష్, ఒంగోలు 38వ డివిజన్ జనసేన కార్పొరేటర్ మలగా రమేష్ పాల్గొన్న ఉన్నారని, మద్దిపాడు మండల మరియూ సంతనూతలపాడు నియోజకవర్గ నాయకులు, జనసైనికులు, కార్యకర్తలు, వీరమహిళలు అందరూ పాల్గొని పాదయాత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. మద్దిపాడు మండల జనసేన పార్టీ ఉపాధ్యక్షులు దమ్ము సురేష్, ఆరేం వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి తిరుమల శెట్టి చిరంజీవి, సంయుక్త కార్యదర్శి ఏడుకొండల సత్యనారాయణ, మండల సలహాదారు కమిటీ సభ్యులు నారాయణ, వంశీ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# సానికొమ్ము వెంకటేశ్వర్లు మృతదేహానికి నివాళులర్పించిన తెలుగు తమ్ముళ్లు

హనుమంతుని పాడు , మేజర్ న్యూస్ : మండల పరిధిలోని సీతారాంపురం గ్రామానికి చెందిన టీడీపీ గ్రామ పార్టీ అధ్యక్షులు సా నికొమ్ముువెంకటేశ్వర రెడ్డి గారి చిన్నాయన సానికొమ్ము వెంకటేశ్వర్లు70 సంవత్సరాలు గత కొద్ది రోజులుగాఅనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందారు ఆయన



మృతదేహానికి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి మరియు మండల తెలుగుదేశం నాయకులు గాయం రామిరెడ్డి కందుల వెంకటసుబ్బారెడ్డి సానికొమ్ము బ్రహ్మారెడ్డి చీకటి వెంకటసుబ్బయ్య మాలపాటి తిరుపతిరెడ్డి మరియు సీతారాంపురం గ్రామ తెలుగుదేశం నాయకులు మల్లె బోయిన వెంకటేశ్వర్లు కందుల యోగి రెడ్డి రాయ వెంకటరెడ్డి తాతిరెడ్డి తిరుపతిరెడ్డి మరియు తదితర కుటుంబ సభ్యులు పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరంవారి కుటుంబ సభ్యులను పరమరసించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు తెలుగుదేశం పార్టీ వెంకటేశ్వర్లు కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటుందని తెలియజేశారు

# వెల్లంపల్లిలో గుర్తు తెలియని మృతదేహం లభ్యం

మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని వెల్లంపల్లి ఫ్లై ఓవర్ కింద గుర్తుతెలియని మృతదేహాన్ని స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఘటన స్థలాన్ని ఎస్సై శ్రీకాంత్ పరిశీలించారు. మృతుడు వయసు 45 ఏళ్ల లోపు ఉంటుందని ఆచూకీ తెలిసినవారు మద్దిపాడు పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలని ఎస్ఐ తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు చెప్పారు.



# జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం

**- పిల్లల ఆరోగ్యంగా ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యం**

**- డాక్టర్ ఆనందమోహన్**

మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, కళాశాలలు, విద్యార్థులకు శుక్రవారం జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం ప్రారంభించారు.



ఈ కార్యక్రమంలో మద్దిపాడు గ్రామంలో కడియాల యానాదయ్య గవర్నమెంట్ హై స్కూల్ నందు జరిగింది. ఈ కార్యక్రమంలో మద్దిపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ ఆనందమోహన్ డాక్టర్ శ్రవణ్ కుమార్ ఈ కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆనందం మోహన్ మాట్లాడుతూ పిల్లలకు ఆరోగ్యం కోసం ఆల్బెండజోలు తప్పనిసరిగా తినిపించాలని మధ్యాహ్నం భోజనం తర్వాత ఆల్బెండజోలు మాత్ర నమిలి మిగిలించాలన్నారు. ఒక సంవత్సరం నుండి రెండు సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న పిల్లలకు అర్ధమాత్ర రెండు సంవత్సరముల నుండి 19 సంవత్సరాల మధ్య పిల్లలకు 400 గ్రాముల మాత్ర నమిలి మింగించాలన్నారు. డాక్టర్ శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వం పేద పిల్లల కోసం అందించే ఆల్బెండజోలు తప్పక వాడాలన్నారు. పిల్లలను పట్టి పీడించే అనారోగ్య సమస్యలు నులి పురుగులు ప్రధానమైనవి వీటివల్ల పిల్లలకు రక్తహీనత పోషక లోపం పలు సమస్యలు వస్తాయని పేర్కొన్నారు. వాటి నుండి పిల్లలను రక్షించాలంటే ఆల్బెండజోలు తప్పనిసరిగా వాడాలని సూచించారు ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది సూపర్వైజర్ బాలకోటయ్య, కే.సీతమ్మ, మద్దిపాడు సచివాలయం హెల్త్ సెక్రటరీ సుభాషిణి, ఉపాధ్యాయులు, పిల్లలు పాల్గొన్నారు.

# పట్టణంలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన సి ఐ

మార్కాపురం, మేజర్ న్యూస్. పట్టణంలోని పలు పోలింగ్ కేంద్రాలను మార్కాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆవుల వెంకటేశ్వర్లు శుక్రవారం పట్టణ ఎస్సై మరియు సిబ్బందితో కలిసి పరిశీలించారు.





# మన ఊరు - మన తెలుగుదేశంలో జయంత్ బాబు

మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని పెదకొత్తపల్లి గ్రామంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మండవ జయంత్ బాబు వారి ఆధ్వర్యంలో శుక్రవారం మన ఊరు - మన తెలుగుదేశం కార్యక్రమం జరిగింది. ఈ కార్యాక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులతో, కార్యకర్తలతో, అభిమానులతో జయంత్ బాబు మాట్లాడటం జరిగింది. రాబోవు ఎన్నికల్లో ఏవిధంగా ముందుకు పోవాలని, తెలుగుదేశం పార్టీని సంతనూతలపాడు నియోజకవర్గంలో అఖండ మెజార్టీతో గెలిపించటంపై ఏ విధంగా ముందుకు పోవాలో చర్చించారు. ఈనెల 11వ తేదిన సాయంత్రం 7 గంటలకి పెద్దకొత్తపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ నూతన కార్యాలయం ప్రారంభోత్సవం, తెలుగుదేశం పార్టీ స్థాపకుడు, మాజీ ముఖ్యమంత్రి దివంగత నందమూరి తారక రామారావు విగ్రహావిష్కరణ కార్యక్రమం జరుగును. ఈ కార్యక్రమానికి ముఖ్యఅథిధులుగా ఆలపాటి రాజా, దామచర్ల జనార్ధన్, ఏలూరి సాంబశివరావు, గొట్టిపాటి రవికుమార్, డోలా బాల వీరాంజనేయస్వామి, నూకసాని బాలాజీ, నియోజక వర్గ ఇంచార్జి విజయకుమార్, దామచర్ల సత్యలు హాజరవుతారని ఈ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని తెలుగుదేశం పార్టీ మండల నాయకులు, గ్రామాల నాయకులు, పెద్దకొత్తపల్లి గ్రామ పరిధిలోని ప్రజలను కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు నల్లూరి రామచంద్రయ్య, నల్లూరి సంజీవ, పోతినేని రామయ్య, నాతని సుధీర్, చందలూరి గోవిందు, కళ్ళగుంట శ్రీను, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# ఇంచార్జి దద్దాలను కలిసిన కనకారావు మాదిగ

కనిగిరి, మేజర్‌న్యూస్: నియోజకవర్గం వైసిపి ఇంచార్జ్ డాక్టర్ దద్దాల నారాయణ యాదవ్‌ను మాదిగ కార్పొరేషన్ చైర్మన్ కొమ్మూరి కనకారావు



మాదిగ శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. మాదిగ కార్పొరేషన్ చైర్మన్ కొమ్మురు కనకారావును వైసీపీ ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ శాలువాతో సత్కరించారు. కనిగిరి నియోజకవర్గంలో వైసిపి బలోపేతానికి తన వంతు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటీసి మడతల కస్తూరిరెడ్డి, మాజీ జడ్పిటీసి రామన తిరుపతిరెడ్డి, నాయకులు దాసరి మురళి, ఎస్.ప్రకాష్ రెడ్డి, బాబు తదితరులు ఉన్నారు.

### 11న ఐ. టి, నాన్ ఐ. టి ఉద్యోగులుతో

## బూచేపల్లి ఆత్మీయ సమావేశం



దర్శి, మేజర్‌న్యూస్: ఈ నెల 11న ఐ. టి., నాన్ ఐ. టి ఉద్యో గులుతో ఆత్మీయ సమావేశంను దర్శి మాజీ ఎమెల్యే, వైకాపా ఇంచార్జ్ బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి ఏర్పాటు చేసినట్లు తెలిపారు. హైదరాబాద్ లోని కూకట్ పల్లి హౌసింగ్ బోర్డు లోని కి. పి. హెచ్. బి ఫంక్షన్ హల్ లో జరుగుతుంది తెలి పారు. ఉదయం 10గంటలకు సమావేశం జరుగుతుందన్నారు. హైదరాబాద్ లో ఉన్నా వారు సమావేశం నకు హాజరు కావాలని కోరారు.

## కాలువ భైరవ దేవస్థానం ఆలయంలో విశేష పూజలు



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని కే బిట్రగుంట గ్రామంలో హైవే సమీపంలో ఉన్న కాలభైరవ దేవస్థానం స్వామి ఆలయంలో అమావాస్య సందర్భంగా విశేష పూజలు నిర్వహించినట్టు ఆలయ అర్చకులు జి శ్రీనివాసరావు నిర్వహించారు ఉదయం 11 గంటల నుంచి అన్నదాన కార్యక్రమం కనుమూరి వెంకట నరసరాజు అతని భార్య రాధిక సాయంత్రం ఐదు గంటల వరకు నిర్వహించినట్టు ఆలయ కార్యనిర్మాణ అధికారి బి ఆంజనేయులు తెలిపారు.

## అక్రమంగా నిల్వ ఉంచిన మద్యం బాటిళ్లు స్వాధీనం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: అక్రమంగా నిల్వ ఉంచిన మద్యం బాటిల్స్ ను దాడులు చేసి పట్టుకున్నట్లు ఎస్ ఐ జనార్దన్ తెలిపారు.కర్లపాలెం మండలం పెదపులుగువారిపాలెం గ్రామానికి చెందిన సముద్రాల రెడ్డి తన ఇంటి వద్దనే విక్రయించేందుకు అక్రమంగా నిలువ ఉంచిన 41 మద్యం క్వార్టర్ బాటిల్స్ ను తమ సిబ్బందితో దాడి చేసి పట్టుకున్నారు. ఈ మేరకు సముద్రాల రెడ్డిని అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ జనార్దన్ తెలిపారు .

## నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ



కర్లపాలెం, మేజర్‌న్యూస్: అబ్దుల్ కలాం ఫౌండేషన్ కర్లపాలెం ద్వారా ప్రతి శుక్రవారం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఫౌండేషన్ ప్రెసిడెంట్ ,గ్రామ ఉప సర్పంచ్ పఠాన్ అహ్మద్ బాష తెలిపారు.కర్లపాలెం అబ్దుల్ కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాత కర్లపాలెంలోని 5 వృద్ధులకు దుప్పట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా పఠాన్ అహ్మద్ బాష మాట్లాడుతూ పేదలకు ప్రతి శుక్రవారం బియ్యం ,నిత్యావసర సరుకులు ,దుప్పట్లు ,అనారోగ్యంగా ఉన్న వారికి ఆర్థిక చేయూత అందించడం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ వలి ,ఉప్పలపాటి వెంకటేశ్వరరాజు,షేక్ హబీబ్ ,షేక్ జిలాని ,షేక్ బహదూర్ బాష ,గూడవల్లి బాష తదితరులు పాల్గొన్నారు.

# వైకాపా పాలనలో బిసిలకు రక్షణ లేదు: ఎమ్మెల్యే స్వామి, సత్య

పొన్నలూరు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని పొన్నలూరులో శుక్రవారం సాయంత్రం జయహొ బీసీ కార్యక్రమాన్ని మండల బీసీ సెల్ అధ్యక్షులు కుర్రా మల్యాద్రి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కొండపి నియోజకవర్గ శాసనసభ్యులు డా.డోల శ్రీబాల వీరాంజనేయ స్వామి, టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వామి మాట్లాడుతూ వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి బీసీలకు రక్షణ కరువైందని, వారికి రక్షణ కల్పించే దిశగా యువగళం పాదయాత్ర ద్వారా నారా లోకేష్ హామీ ఇచ్చారని గుర్తుచేశారు. అన్ని వర్గాల బీసీ ప్రజలకు భరోసా ఇచ్చేందుకు టీడీపీ జయహొ బీసీ కార్యక్రమం నిర్వహిస్తోందన్నారు.



స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్ కల్పించిన ఘనత టీడీపీదేనని, ఉన్న రిజరేషన్లను తగ్గించి జగన్‌రెడ్డి బీసీలకు అన్యాయం చేశారన్నారు. ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో మంచినీటి కోసం,కాంట్రాక్టర్ లు బిల్లులు కోసం ధర్నా చేశారనే విషయాన్ని మరిచిపోవద్దన్నారు. టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య మాట్లాడుతూ పొన్నలూరు గ్రామంలో తెదేపా హయాంలో మొదలుపెట్టిన గురుకుల పాఠశాలను గొర్రెల పెంపకం కేంద్రంగా మార్చిన వైసీపీ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. జగన్మోహన్ రెడ్డి ఉద్యోగ,ఉపాధి కల్పనలో విఫలమయ్యారని అతను చెప్పే మాటలన్నీ అబద్ధాలేనని వాటిని నమ్మవలసిన అవసరం లేదన్నారు. రాబోయే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం తథ్యమన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు అడకా స్వాములు, ఒంగోలు పార్లమెంట్ జిల్లా అధ్యక్షులు నందికనుమ బ్రహ్మయ్య, మాజీ ఎంపీపీ కొండ్రగుంట శ్రీనివాసరావు, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు మండవ ప్రసాద్, మండల బీసీ సెల్ అధ్యక్షులు కుర్రా మాల్యాద్రి, మండలంలోని బీసీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# దొంగల ప్రభుత్వాన్ని తరిమికొట్టాలి: దామచర్ల సత్య



పొన్నలూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రజలను వంచించిన వైసీపీ ప్రభుత్వాన్ని రాష్ట్రం నుంచి తరిమికొట్టాలని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య అన్నారు. మన గ్రామానికి మన సత్య కార్యక్రమంలో భాగంగా మూడవ రోజు అయిన శుక్రవారం మండలంలోని జడ్. మేకపాడు, కోటపాడు, చెన్నిపాడు, చెరుకూరు, పైరెడ్డి పాలెం, నాగిరెడ్డి పాలెం, పొన్నలూరు గ్రామ పంచాయతీల్లో నిర్వహించిన ఆత్మీయ సదస్సులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్య మాట్లాడుతూ గ్రామాల్లో వైసీపీ ప్రభుత్వం మీద తీవ్రమైన వ్యతిరేకత ఉందన్నారు. వైసీపీ పాలనలో అన్ని వర్గాల ప్రజలను వేధించడమే లక్ష్యంగా వైసీపీ నాయకులు పనిచేస్తున్నారని ఆరోపించారు. టీడీపీ ప్రభుత్వ హయాంలో అన్ని గ్రామాల్లో అభివృద్ధితోపాటు సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళడంమే కాకుండా ప్రజల మనస్సులో సుస్థిరమయిన స్థానం తెలుగుదేశం పార్టీ సొంతం చేసుకుందని తెలిపారు. ఎన్నికలు ఎప్పుడు జరిగిన ప్రజలు తెలుగుదేశం పార్టీ అధికారం కట్టబెట్టడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. 2024 ఎన్నికల్లో ఎమ్మెల్యే స్వామిని అధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిశీలకులు అడకా స్వాములు, మండల పార్టీ అధ్యక్షులు అనుమోలు సాంబశివరావు, మాజీ ఎంపీపీ కొండ్రగుంట శ్రీనివాసరావు, మాజీ అధ్యక్షులు మండవ ప్రసాద్, సీనియర్ నాయకులు కర్ణా కోటిరెడ్డి, పిల్లి వెంకటనారాయణ రెడ్డితోపాటు పలు గ్రామాల నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బగళాముఖీ అమ్మవారిని దర్శించుకున్న కమలాపురం ఎమ్మెల్యే రవీంద్ర రెడ్డి

పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: చందోలు గ్రామంలో వేంచేసి వున్నశ్రీ బగళాముఖీ అమ్మవారి దేవస్థానానికి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి మేనమామ, కమలాపురం శాసనసభ్యులు అయిన పోచం రెడ్డి రవీంద్ర రెడ్డి కుటుంబ సమేతంగా ఆలయానికి విచ్చేసి అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి అమ్మవారి సన్నిధిలో వేద పండితుల ఆశీర్వచనాన్ని స్వీకరించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ అపురూపమైన టువంటి అత్యంత శక్తివంతమైన ఈ అమ్మవారి ఆలయాన్ని దర్శించడం నాకెంతో సంతోషంగా ఉన్నదని చాలా అదృష్టంగా భావిస్తున్నానని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని అమ్మవారినికోరుకున్నానని తెలియపరిచారు.



ఈ సందర్భంగా ఆ దంపతులకు దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులు మోదుగుల ప్రభాకర్ రెడ్డి, ఆలయ కార్య నిర్వహణ అధికారి జి నరసింహమూర్తి, నూతన వస్త్రాలతో సత్కరించారు. వారి వెంట పెందుర్తి శివరామ ప్రసాదు, సాయి కార్తీక్, సాయి స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# 4వ రోజు వల్లూరమ్మ ఆలయంలో విశేష పూజలు

టంగుటూరు, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి వై.యస్.జగన్ మోహన్ రెడ్డి దేవదాయ ధర్మదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ సూచనలు, సలహాలు దేవదాయ ధర్మదాయ శాఖ కమీషనర్ ఆదేశాల మేరకు సనాతన హిందూ ధర్మ పరిరక్షణార్థం, హిందూ ధర్మాన్ని మరింతగా వ్యాప్తి గావించటం కోసం ప్రకాశం జిల్లా, టంగుటూరు మండల వల్లూరు గ్రామంలో వేంచేసియున్న శ్రీ వల్లూరమ్మ అమ్మవారి దేవస్థానము ధర్మప్రచార వారోత్సవములు నాల్గవ రోజు శుక్రవారం వల్లూరు గ్రామంలో శ్రీవల్లూరమ్మ అమ్మవారి దేవస్థానం నందు, శ్రీ సోమేశ్వర స్వామి దేవస్థానం నందు కార్యక్రమం ఉదయం వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య శాస్త్రోక్తంగా అత్యంత వైభవంగా అష్టోత్తర పూజ, గో పూజ జరిగినది. తదుపరి తీర్థ ప్రసాదములు వితరణ జరిగినది. వల్లూరు గ్రామంలో మేళతాళాలతో, విశేష పుష్పాలంకరణతో ధర్మప్రచార రథోత్సవము అత్యంత వైభవముగా జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రామప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. పై పూజా కార్యక్రమాల్లో కాలే శ్రీనివాసులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారని ఆలయ కార్యనిర్వహణాధికారి బి.రమేష్ తెలియజేశారు.

## నులిపురుగుల నివారణ దినోత్సవం

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవంలో భాగంగా శుక్రవారం డిప్యూటీ మెడికల్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ పద్మావతి పెద్ద దోర్నాల ఆంధ్రప్రదేశ్ ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్, రవీంద్ర హై స్కూల్ నందు జాతీయ నులిపురుగుల నివారణ దినోత్స వం కార్యక్రమం పర్యవేక్షించటం జరిగింది. నులిపురుగుల వలన కలిగే దుష్పరిమానాల గురించి వాటి బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మొత్తము 9681 మంది విద్యార్థులకు గాను 9342 మందికి ఆల్బెండొజోల్ మాత్రలు మింగి ంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో చిం తల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు సాయి ప్రశాంతి, ప్రభుత్వ వైద్యులు యాగ్నిక్, కొర్ర ప్రోలు వైద్యాధికారి శంకర్ రెడ్డి, చింతల సిహెచ్ఓ పీ.మంత్రా నాయక్, పీహెచ్సీఎన్ సూర్య కుమారి, సూపర్వైజర్లు సత్యనారా యణరెడ్డి, కే.పద్మావతి, ఎమ్మెల్ హెచ్‌లు ఏఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్లు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# వైసీపీ నుంచి టీడీపీకి భారీ వలసలు

సింగరాయకొండ, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని శానంపూడి అరుంధతి కాలనీ నుంచి భాస్కర్, కొనుగోటి పవన్, పొనుగోటి నవీన్, బుర్రి సురేష్, కొనుగోటి లక్ష్మీనారాయణ, మన్నెం కుటుంబం నుంచి మనం భాస్కర రావు, మన్నం సుశీల, మన్నం లక్ష్మీనారాయణ, మన్నం కరుణ, మన్నం అరుణ, మన్నెం సుమలత, మన్నెం కుమార్, మన్నెం సంతోష్, మన్నెం శ్రీనివాసరావు, మన్నెం రవి కుమార్, వీరికి చెందిన 30 కుటుంబాలు అదేవిధంగా మిట్టమీద పాలెం నుంచి రావినూతల ప్రసాద్, తగరం మోషే, రావినూతల చిన్న కొండయ్య, ఆగరం తిరుపాల్, గురజాల తిరుపాల్, కట్టు రాములు, గురుజాల జైపాల్, సాపాటి సతీష్, రావినూతల పిచ్చయ్య, రావినూతల స్వప్న, గోవిందమ్మ, రమణయ్య, తగరం చిన్నమ్మాయి, తగరం మల్లేశ్వరి, మాధవి, తగరం లక్ష్మయ్య, రావినూతల చెంచయ్య, వీరి చెందిన 15 కుటుంబాలు అదేవిధంగా సోమరాజుపల్లి టిపి నగర్



నుంచి జగన్నాథ శివ, పాలపర్తి ప్రసాద్, పొనుగోటి వినోద్ కుమార్, బల్లికురవ హరిబాబు, బొడ్డు చంద్ర, వీరికి చెందిన 10 కుటుంబాలు చేరడం జరిగింది. ఈ మధ్య వరుసగా సింగరాయకొండ మండలంలోని పాకల, ఊళ్లపాలెం గ్రామాల నుంచి భారీగా చేరికలు జరుగుతున్నాయి. మన ఎమ్మెల్యే డాక్టర్ స్వామి అభివృద్ధిని సంక్షేమాన్ని విస్తృతంగా అందించారు. ప్రజలకు అదేవిధంగా స్థానికంగా ఉంటూ ప్రజలందరికీ అందుబాటులో ఉంటారు. అందుకని చెప్పి తెలుగుదేశం పార్టీని గెలిపించాలి అభివృద్ధి సంక్షేమం కొరకు అని కోరుకుంటూ ఎమ్మెల్యే డాక్టర్ స్వామి, దామచర్ల సత్యనాయకత్వాన్ని బలపరుస్తూ తెలుగుదేశం పార్టీలో చేరినట్టు వారు తెలిపారు. ఈ సందర్భంగా మన ఎమ్మెల్యే స్వామి మాట్లాడుతూ మీరు నాపై ఉంచిన నమ్మకాన్ని విశ్వాసాన్ని ఒమ్ము చేయకుండా నియోజకవర్గాన్ని పూర్తిస్థాయిలో ప్రగతి పథంలో నడిపించేందుకు శక్తివంచన లేకుండా కృషి చేస్తానని చెప్పి మన ఎమ్మెల్యే డాక్టర్ స్వామి తెలియజేశారు.

**తూర్పు నాయుడుపాలెం గ్రామంలో....**

సోమరాజుపల్లి టిపి నగర్‌కు చెందిన జగన్నాథ శివ, పాలపర్తి ప్రసాద్, పులిగోటు వినోద్ కుమార్, బల్లికురవ హరిబాబు, బొడ్డు చంద్ర, వీరికి చెందిన 10 కుటుంబాలు వైఎస్ఆర్సిపి పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరిని శాసనసభ్యులు డాక్టర్ స్వామి తన నివాసంలో కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సోమరాజు పల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు శీలం చంటి, కొండయ్య, శేఖర్, బాలకోటేశ్వరరావు, వసంత పాల్గొన్నారు.

# శ్రీగిరిలో భక్తి శ్రద్ధలతో శ్రవణా నక్షత్ర పూజలు

– 16న శ్రీగిరిలో రథ సప్తమి వేడుకలు



ఒంగోలు, మేజర్‌న్యూస్ : మరో దివ్య తిరుమలగా పేరొందిన ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్దేశ్వరీ పీఠ పాలిత శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో శుక్రవారం సాయంత్రం శ్రవణా నక్షత్ర పూజలతోపాటు శ్రీవారి ఆస్థానం కార్యక్రమాన్ని భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఉత్సవమూర్తులను విశేషంగా అలంకరించారు. ఆలయ అర్చకులు వేద పండితులు శ్రీవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. నాద నీరాజనం చతుర్వేద పారాయణ, విష్ణు సహస్ర నామ పారాయణ, ఆధ్యాత్మిక సంకీర్తల ఆలాపన జరిగాయి. శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, ఆర్జిత సేవల ధర్మకర్త ఆలూరు జ్వాలా రామారావు, కార్య నిర్వహణ ధర్మకర్త సివి రామకృష్ణారావు, ధర్మకర్తలు ఆలూరు వేంకటేశ్వర రావు, ఆలూరు లక్ష్మీ కుమారి పర్యవేక్షించారు. ఆలయ నిర్వాహకులు భక్తులకు శ్రీవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు.

**16న శ్రీగిరిలో ఆదిత్య హోమం....**

ఈ నెల 16వ తేదీ శుక్ర వారం ఉదయం 9 గంటలకు రథ సప్తమి పర్వ దినాన్ని పురస్కరించుకుని శ్రీవారికి సూర్య ప్రభ వాహన సేవతో పాటు ఆదిత్య హోమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఆదిత్య హోమంలో పాల్గొనదలచిన భక్తులు శ్రీగిరి దేవస్థానం కార్యాలయంలో సంప్రదించి తమ పేర్లను నమోదు చేసుకోవాలని కోరారు.

## విద్యార్థులకు మెటీరియల్ పంపిణీ



ఒంగోలు, మేజర్‌న్యూస్ : పదవ తరగతి విద్యార్థులు కష్టపడి చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణులు కావాలని సెయింట్ థెరెసా హైస్కూల్ విశ్రాంత హిందీ మాస్టర్, ముస్లిం రచయితల సంఘం అధ్యక్షులు షేక్ మహబూబ్ జాన్ అన్నారు. హైస్కూల్లో చదివే పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలు రాసేందుకు అవసరమైన మెటీరియల్ ని అందజేశారు. 10వ తరగతి పరీక్షల్లో 500 మార్కులు దాటిన ప్రతి ఒక్క విద్యార్థికి వెయినూటపహార్లు నగదు పారితోషకాన్ని అందజేస్తానని ప్రకటించారు. స్కూల్ హెడ్మాస్టర్ దొంతు ఆనందరావు మాట్లాడుతూ పదవ తరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధించి స్కూల్‌కి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రకాశంజిల్లా రచయితల సంఘం అధ్యక్షులు పొన్నూరు వెంకట శ్రీనివాసులు, ముస్లిం రచయితల సంఘం కార్యదర్శి షేక్ హుమాయూన్ బాషా తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన ఎస్సై బ్రహ్మనాయుడు

నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: నియోజకవర్గ పరిధిలోని నాగులప్పల పాడు మండలంలో గల పోలింగ్ కేంద్రాలను నాగులప్పలపాడు ఎస్సై బ్రహ్మనాయుడు శుక్రవారం నాడు బూతులు వారీగా పరిశీలించారు. గ్రామస్తులతో కలిసి స్థానిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు. రానున్న ఎన్నికలు సజావుగా జరిగేలా ముందస్తు చర్యలు చేపట్టారు.



# రిమాండ్‌లో నిందితులకు నకిలీ ఆస్తి ధృవీకరణ పత్రాలు తయారు చేసే ముఠా అరెస్టు : జిల్లా ఎస్పీ

ఒంగోలు, మేజర్‌న్యూస్: పలు కేసుల్లో రిమాండ్‌లో ఉన్న నిందితులకు నకిలీ ఆస్తి ధ్రువీకరణ పత్రాలు ద్వారా జామీను ఇచ్చే ముఠాను అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ మలిక గర్గ్ తెలిపారు. ముందుగా శుక్రవారం పత్రిక ప్రకటన ద్వారా నిందితుల వివరాలను తెలియజేశారు. జిల్లాలోని పొదిలి పోలీస్ స్టేషన్, కనిగిరి పోలీస్ స్టేషన్‌ల పరిధిలో పలు కేసుల్లో నిందితులకు జామీన్ ఇప్పించేందుకు న్యాయవాది యం. కృష్ణారావు, మరికొందరు పొదిలి, కనిగిరి కోర్టుల్లో జామీనుదారులకు సంబంధించి నకిలీ ఆస్తి ధ్రువీకరణ పత్రాలు కోర్ట్‌లో సమర్పించిట్లు సంబంధిత కోర్టు సూపరింటెండెంట్స్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కనిగిరి పియస్‌లో 1, పొదిలి పియస్‌లో 5 కేసులు నమోదు చేశారు. జిల్లా ఎస్పీ మలిక గర్గ్ ఆదేశాల మేరకు కేసు నమోదు చేసి, సమగ్ర దర్యాప్తు చేపట్టి ముద్దాయిలు గుంటూరుకు చెందిన షేక్ గౌస్ భాష (43)



30.01.24 అరెస్ట్, కటారి రవి కుమార్ (37 సం.), దుగ్గిపోగు జాషువా (64) ఆకుతోట పవన్ కుమార్ (47) 7.02.24న అరెస్ట్ చేసి వారి వద్ద నుండి, వివిధ అధికారుల నకిలీ స్టాంపులు, ఇంటి పన్ను పేపర్స్ ఆస్తి ధ్రువీకరణ పత్రాలను సీజ్ చేశారు. మరికొంత మందిని అరెస్ట్ చేయవల్సి ఉంది.

ఈ కేసులకు సంబంధించిన పలు నకిలీ స్టాంపులు, ఇంటి పన్నుపేపర్స్, ఆస్తి ధ్రువీకరణ పత్రాలను సీజ్ చెయ్యడం జరిగిందని, ఈ తరహా నేరాలకు సంబంధించిన పత్రాలు వెరిఫికేషన్ జరుగుతున్నదని, ఇంకా లోతుగా, సమగ్రంగా దర్యాప్తు చేసి, మిగిలిన నిందితులను అరెస్టు చేసి చట్ట ప్రకారం శిక్ష పడేలా కృషి చేస్తున్నామని జిల్లా ఎస్పీ తెలిపారు.

## రోడ్డు భద్రతపై విద్యార్థులకు అవగాహన



కనిగిరి ,మేజర్ న్యూస్ :రోడ్డు భద్రతపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ అన్నారు .రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా శుక్రవారం ఆర్టీసి ఆధ్వర్యంలో కనిగిరి మున్సిపాలిటీ పరిధిలోని సెయింట్ జోసఫ్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహనా కార్యక్రమం చేపట్టారు.రోడ్డు భద్రతపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విద్యార్థులు రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేశారు.ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా హాజరైన మున్సిపాలిటీ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ మాట్లాడుతూ దేశంలో ప్రతి నిమిషానికి ఒక రోడ్డు ప్రమాదం జరుగుతుండగా, ప్రతి మూడు నిమిషాలకు అదే రోడ్డు ప్రమాదంలో ఒకరు మృత్యువాత పడుతున్నారని తెలిపారు.ఎక్కువ శాతం అధిక వేగంతో రోడ్డుపై వాహనాలను నడపడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగి ప్రాణ నష్టం జరుగుతుందని వాపోయారు.రోడ్డుపై వాహనాలు నడిపే ప్రతి ఒక్క వ్యక్తి రూల్స్ ను పాటించి ఇతరులకు ఇబ్బంది కలగకుండా జాగ్రత్తగా వాహనాలను నడపాలని సూచించారు.కనిగిరి ఆర్‌టిసి డిపో మేనేజర్ బి.శ్రీమన్నారాయణ మాట్లాడుతూ ప్రస్తుత కాలంలో యువత ఎక్కువ శాతం రోడ్డు ప్రమాదాల కారణంగా మరణిస్తున్నారని తెలిపారు.ఇందుకు కారణం వారు ట్రాఫిక్ నిబంధనలు పాటించకుండా వాహనాలను నడపడం ద్వారానే జరుగుతున్నాయన్నారు. రోడ్డు భద్రత నియమాలు పాటిస్తే ప్రమాదాలు జరిగే అవకాశం ఉండదని అన్నారు.అనంతరం వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు.పాఠశాలలో మొక్కలను నాటారు.ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ దేవరాజ్,పాఠశాల ప్రిన్సిపాల్ పెరియా నయగ మేరీ,సిస్టర్ ఎలిజిబెత్ రాణి, సిస్టర్ రాఖీని,డిపో అసిస్టెంట్ మేనేజర్లు,ప్రజా రవాణా శాఖ ఉద్యోగులు,గుడ్ హెల్ప్ ఫౌండేషన్ ప్రతినిధులు,ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ఈనెల 20లోపు టిసిసి పరీక్ష ఫీజు చెల్లించాలి

**పరీక్షల విభాగ సహాయ కమిషనర్ కే.శివకుమార్**

ఒంగోలు, మేజర్‌న్యూస్ : టెక్నికల్ సర్టిఫికేట్ కోర్స్ పరీక్షలకు ఫిబ్రవరి 20వ తేదీ లోపు పరీక్ష ఫీజు చెల్లించాలని జిల్లా విద్యాశాఖ అధికారి తరపున పరీక్షల విభాగ సహయ కమిషనర్ కే. శివకుమార్ తెలిపారు. ఏడవ తరగతి ఉత్తీర్ణత పొందిన వారు లోయర్ గ్రేడ్ టైలరింగ్ డ్రాయింగ్ హ్యాండ్లూమ్ పరీక్షకు అర్హులు ఎవరైతే లోయర్ గ్రేడ్ డ్రాయింగ్ టైలరింగ్, హ్యాండ్లూమ్ ఉత్తీర్ణత సాధించారో వారు హయ్యర్ గ్రేడ్ పరీక్షలకు అర్హులు. ఎలాంటి అపరాధ రుసుము లేకుండా ఫిబ్రవరి 20వ తేదీ లోపు చెల్లించాలని, 50 రుసుముతో 29వ తేదీ వరకు, 75 రూపాయలు అపరాధ రుసుముతో మార్చి ఆరో తేదీ వరకు చెల్లించవచ్చు అన్నారు. లోయర్ డ్రాయింగ్‌కు 100, హయ్యర్‌కు 150 రూపాయలు, టైలరింగ్ లోయర్‌కు 150, హైయర్‌కు 200, రూపాయలు, హ్యాండ్లూమ్ లోయర్‌కు 150, హయ్యర్‌కు 200 రూపాయలు చెల్లించాలన్నారు.

పరీక్ష ఫీజు ఆన్లైన్లో మాత్రమే చెల్లించాలి అన్నారు. చెల్లించిన ఫీజు దరఖాస్తుల వివరాలను జిల్లా విద్యాశాఖ కార్యాలయానికి మార్చి ఏడో తేదీ లోపు చేర్చాలని కమిషనర్ కే శివకుమార్ తెలిపారు.

## 15వ డివిజన్లో దిగ్విజయంగా కొనసాగుతున్న జనచైతన్య యాత్ర



ఒంగోలు, మేజర్‌న్యూస్: డివిజన్ అధ్యక్షులు మర్రిపూడి ఉదయ్, ఉపాధ్యక్షులు ఉంగరాల సాయిల ఆధ్వర్యంలో ప్రజా సమస్యలను తెలుసుకోవడంలో భాగంగా జనచైతన్య యాత్ర 82వ రోజు ఒంగోలులోని 15వ డివిజన్ రామ్ నగర్‌లో పర్యటించారు. ప్రజలతో మమేకమై వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ 15వ డివిజన్‌లో వివిధ ప్రాంతాల్లో పర్యటించి పలు సమస్యలను గుర్తించారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి కళ్యాణ్ ముత్యాల, ఒంగోలు నగర జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి పల్ల ప్రమీల, ఒంగోలు నగర జనసేన పార్టీ కార్యదర్శి ఆకుపాటి ఉష, ఒంగోలు నగర జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శులు షేక్ సుభాని, ఉంగరాల వాసు, 28వ డివిజన్ అధ్యక్షులు కోట సుధీర్, 25వ డివిజన్ ఉపాధ్యక్షులు నరేష్ చెన్ను, జనసేన నాయకులు అవినాష్ నాయుడు, చైతు, వీర మహిళలు పల్ల అపర్ణ, అనూష, మర్రిపూడి మాధవి, తదితరులు పాల్గొన్నారు.

## సామాన్యుడికి అందుబాటులో ముత్తూట్ సేవలు

**లోన్ రుణాలకే కాకుండా చిన్న తరహా వ్యాపార, ద్విచక్ర, గృహ, ఆస్తి తనకా రుణాలు**

ఒంగోలు, మేజర్‌న్యూస్: బంగారు రుణాలకే పరిమితం అయిన ముత్తూట్ ఫిన్‌కార్ప్ లిమిటెడ్ ఇప్పుడు సామాన్యుడికి అందుబాటులో ఉండేలా సరికొత్త రుణాలతో మీ ముందుకు వచ్చింది. గోల్డ్ రుణాలతో పాటు చిన్న తరహా వ్యాపార రుణాలు, ద్విచక్ర వాహన రుణాలు, గృహ రుణాలు, ఆస్తి తనకా రుణాలు కూడా అందిస్తుంది. ఇవే కాకుండా అన్నీ రకాల భీమా, మనీ ట్రాన్స్‌ఫర్ సేవలు అందుబాటులోకి తీసుకొచ్చారు. ఇందులో భాగంగా గత దీపావళి సందర్భంగా నిర్వహించిన పండుగ బడా ధమాకాలో లక్కీ డ్రాలో విజేతగా నిలిచిన ఒంగోలు బ్రాంచ్ చెందిన శ్యాంపల్లి వరలక్ష్మి కస్టమర్‌కి వాషింగ్ మిషన్‌ను బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఏరియా మేనేజర్ రత్నకుమార్, బ్రాంచ్ మేనేజర్ కత్తి అబ్రహం, సిబ్బంది ఉన్నారు. ముత్తూట్ సేవలను సామాన్య ప్రజలకు చేరువ చేయడమే లక్ష్యంగా సరికొత్త ఆలోచనలతో రుణాలను అందుబాటులోకి తీసుకొస్తున్నట్లు తెలియజేశారు.

## వక్ఫ్ బోర్డు భూమిని పరిశీలించిన తహశీల్దార్



కందుకూరు, మేజర్‌న్యూస్: సబ్ కలెక్టర్ విద్యాధరి ఆదేశాల మేరకు ఉలవపాడు పంచాయతీలోని కె.రాజుపాలెం సర్వే నెంబర్ 304 లో 39.62 ఎకరాల వక్ఫ్ బోర్డు భూమిని తహశీల్దార్ కె.రవిబాబు శుక్రవారం పరిశీలించారు. ఉలవపాడు లోని పోలింగ్ స్టేషన్ 238 నుండి 250 వరకు,ఆత్మకూరు గ్రామ పోలింగ్ స్టేషన్ 219,220 లో సౌకర్యాలను ఆయన తనిఖీ చేశారు.పోలింగ్ స్టేషన్ 220 అంగన్ వాడీ బిల్డింగ్ నందు గతంలో విద్యుత్ సౌకర్యం లేనందున 24 గంటలలోపు విద్యుత్ సౌకర్యం కల్పించాలని విద్యుత్ శాఖాధికారికి తహశీల్దార్ ఆదేశించారు.ఆయన వెంట సర్వేయర్ శ్రీనివాసులు, వీఆర్‌ఓ వీరయ్య,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.